

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

2-10-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 243, పేజీలు : 12 వెల : 6.50



లండన్ నుంచి భారత్‌కు ఛత్రపతి 'పులి పంజా' 5లో

ఇంద్రకీలాద్రిపై 15 నుండి దసరా మహోత్సవాలు 6లో


# లాభాల బాటలోకి రైతులు



## వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటు ధరలు

## బహుళ ప్రయోజన కేంద్రాలుగా ఆర్‌బికెలు

## అందుబాటులోకి ఆక్వా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్లు, ఇ-మార్కెటింగ్ ప్లాట్‌ఫామ్‌లు: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయంలో పెట్టే పెట్టుబడి లాభాలను అందిస్తోందనే నమ్మకాన్ని రైతులకు కలిగిస్తున్నామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రైతు తన వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటు ధరను కలిస్తున్నామన్నారు. అవసరమైతే ప్రభుత్వమే పంటలను కొనుగోలు చేస్తోందన్నారు. మార్కెటింగ్ వ్యవస్థలో ప్రభుత్వం తీసుకు వచ్చిన మార్పులు సత్ఫలితాలను అందిస్తున్నాయన్నారు. వ్యవసాయం మన రా ష్ట్ర పురోగతి కీలకమని సీఎం జగన్ పునరుద్ఘాటించారు. అంతటి ప్రాధాన్యత ఉన్న వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రయోజనం కల్పిస్తోందన్నారు. వ్యవసాయరంగాభివృద్ధికి సంబంధించి ఆయన సంబంధిత శాఖాధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. రైతుభరోసా కేంద్రాల నుంచి వ్యవసాయ రంగంలో అభ్యున్నతి ఆరంభం కావాలన్నారు. రైతులు అత్యంత ప్రయాస పడి సాధించే అధిక వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఉండాలన్నారు. రైతులకు సరైన ధర వచ్చే విధంగా అధికారులు నిరంతరం అ ప్రమత్తంగా ఉండాలన్నారు. ఏయే పంటలకు ఎంఎస్‌పీ లభించడం లేదో సమాచారం యాప్ ద్వారా వస్తోందని వెంటనే చర్యలు తీసుకుంటామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. రైతులకు అందుతున్న కనీస మద్దతు ధరలు, కొనుగోళ్ళపై ప్రతి రోజు సమీక్ష చేయాలన్నారు. సీఎం యాప్ ద్వారా అందుతున్న డేటాపై డిస్కస్ చేయాలన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. మనం రైతు భరోసా కేంద్రాల అభివృద్ధికి రూ.9093 కోట్లు ఖర్చు చేస్తున్నందున ఆ పరిధిలో నిర్మిస్తున్న గిడ్డం గులు, శీతలగిడ్డంగులు ఏర్పాటు కావాలన్నారు. అందుబాటులో ఉంచుతున్న వ్యవసాయ యంత్రపరికరాలు, ప్రోక్యూర్‌మెంటు సెంటర్లు, బల్క్‌మిల్క్ కూలింగ్ యూనిట్లు, ఆక్వా బజారు, ఫ్రీసాసింగ్ ప్లాంట్లు, ప్రాసెసింగ్ ప్లాంట్లు, ఈ- మార్కెటింగ్ ప్లాట్‌ఫాంలతో బహుళ ప్రయోజనకరంగా రూపొందాలన్నారు. రైతు భరోసా కేంద్రాలను బహుళ ప్రయోజనకర కేంద్రాలుగా రూపొందించే దిశలో కార్యచరణ ప్రణాళిక రూపకల్పన జరగాలనా న్నరు. పై అన్ని రకాల పనులన్ని కూడా ఏక కాలంలో మందుకు సాగాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పనుల పురోగతి ప్రస్ఫుష్టంగా కన్పించాలన్నారు. గ్రామాల్లో ఫ్రీ పాసెసింగ్ యూనిట్లు ముఖ్యమన్నారు. గిడ్డంగులుతో సహా ఈ యూనిట్లు యుద్ధప్రతిపాధికన ఏర్పాటు కావాలన్నారు. ఇదే సందర్భంలో పేమెంటు గేట్‌వే సెక్యూరిటీ అత్యంత

≫2

# మేం పాండవులం, గెలుపు మాదే

## ఎన్నికల కురుక్షేత్రంలో జగన్‌ను ఎదుర్కోవడానికి ఎంతో శక్తి కావాలి

## డబ్బు, పదవులపై ఆశలేదు, 20 యేళ్లు రాజకీయాల్లో ఉంటా

## నాలుగో విడత వారాహియాత్రలో జనసేన అధినేత పవన్

**విజయవాడ,అక్టోబరు 1,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అధికారంలోకి టీడీపీ.జెఎస్పీ ప్రభుత్వం వచ్చి తీరుతుందని, జగన్ ప్రభుత్వానికి ఇక కాలం చెల్లిందని జనసేనపార్టీ అధినేత పవన్ కల్యాణ్ జోస్యం చెప్పారు. జగన్ అరాచకాలు హద్దులు మీరి సాగుతున్నాయని, తాము అధికారంలోకి రాగానే వాటికి తగిన రీతిలో బదులిస్తామన్నారు. కురుక్షేత్రంలో తాము పాండవులమన్నారు. జగన్ వర్గం కౌరవులన్నారు. సరైన వ్యక్తులనే గెలిపించుకోకుంటే ఒక తరం నష్టపోతుందన్నారు. జగన్ ఓటమి ఖాయం, తాము అధికారంలో రావడాన్ని ఎవ్వరు ఆపలేమన్నారు. కృష్ణా జిల్లా అవనిగడ్డ నుంచి పవన్ కల్యాణ్ తన నాలుగవ విడుత వారాహి యాత్రను ఆదివారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఏపీ సీఎం జగన్‌ను కేంద్రీకరించి తీవ్ర ఆరోపణలు చేసారు. వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేసారు. జగన్ ప్రభుత్వం చెప్పే అభివృద్ధి ఎక్కడా? అని ప్రశ్నించారు. ఆయన అద్భుత



ఆదివారం అవనిగడ్డలో జరిగిన సభలో పవన్‌కల్యాణ్

రీతిలో పాలన సాగిస్తే తనకు రోడ్లపైకి వచ్చే అవసరం లేదన్నారు. జగన్ రూ.వేల కోట్లు అవినీతి చేసినట్లు రుజువైందన్నారు. ఈ దేశ ప్రధానికి జగన్ గురించి తెలియదా? అన్నారు. సమాఖ్య స్ఫూర్తి కోసం ఎన్నికైన ప్రభుత్వాన్ని గౌరవించాలి కదా అన్నారు. అధికార మదం

≫2



ఆదివారం అవనిగడ్డలో జరిగిన వారాహి యాత్రలో పాల్గొన్న అభిమానులు, ప్రజలు


# నేడు చంద్రబాబు, భువనేశ్వరి నిరశన దీక్ష

**విజయవాడ,అక్టోబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ వ్యవహారంలో చంద్రబాబు అరెస్ట్‌పై టీడీపీ తన ఆందోళను ఉధృతం చేస్తోంది. స్కిల్ స్కామ్‌లో నిందితునిగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాజమండ్రి కేంద్రకారాగారంలో రిమాండ్‌లో ఉన్నారు. ఆయన సతీమణి ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్నారు. తన అరెస్ట్‌కు నిరశనగా చం దబాబు జైలులోను, భవనేశ్వరి రాజమండ్రిలోగాని, విజయవాడలోగాని అక్టోబరు2న నిరశన దీక్షచేపట్టనున్నారు.

≫2

# 'సుప్రీం'లో రేపు చంద్రబాబు కేసు విచారణ

**విజయవాడ,అక్టోబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ విపక్షనేత, స్కిల్‌స్కామ్‌లో అభియోగాలను ఎదుర్కొంటున్న చంద్రబాబు క్వాష్ పిటిషన్ అక్టోబరు3న సుప్రీం కోర్టులో విచారణకు రానున్నది. 3వ తేదీన ఈ కేసును విచారించే ధర్మాసనాన్ని ఖరారు చేసారు. ఇటీవల ఈ కేసు విచారణకు జస్టిస్ భట్టితో కూడిన ద్విసభ్య ధర్మాసనం అంగీకరించలేదు. దీంతో చంద్రబాబు న్యాయవాది సిద్ధార్ధ లూథ్రా విషయాన్ని సిజెఐ చంద్రచూడ్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఆయన ఈ కేసు మెన్షన్‌కు అంగీకరించి, విచారణను వచ్చే నెల3కు వాయిదా వేసారు. ధర్మాసనాన్ని విచారణకు ముందు ప్రకటిస్తామని తెలిపారు. చంద్రబాబు క్వాష్ పిటిషన్‌ను జస్టిస్ అనిరుద్ బోస్,



జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం విచారించనుంది. 6వ నెంబరు బెంచి(ధర్మాసనం)లో విచారణ జరుగుతుంది. చంద్రబాబు తరపున సిద్ధార్ధ లూథ్రా వాదనలు విన్పిస్తారు. సీఐడీ తరపున ముకుల్‌వాస్నిక్, రంజన్‌లు ఈ కేసును వాదించే అవకాశం ఉంది. చంద్రబాబు కస్టడీ పిటిషన్‌తో సహా తనపై అభియోగాలపై ఆయన సుప్రీం కోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసారు.

**ఓటుకు నోటు కేసు 4న విచారణ**

తెలంగాణలో ఎంఎల్‌సీ ఎన్నికల్లో అక్కడి శాసనసభలో ఆంగ్లో ఇండియన్ ఎంఎల్‌ఏ స్టీఫెన్‌సన్‌ను నాటి టీడీపీ నేత రేవంత్‌రెడ్డి ద్వారా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రలోభపెట్టారనే అభియోగాలున్నాయి. ఆ మేరకు వీడియో ట్రోలింగ్‌లోకి వచ్చింది. అందులో రేవంత్‌రెడ్డి సెల్‌లో చంద్రబాబుతో మాట్లాడిం చినట్లుగా ఆడియో ఉంది. ఈ కేసు విచారణ పరిధిలో ఉంది. ఈ క్రమంలో ఈ కేసును సీబిఐకి అప్పగించాలంటూ ఏపీకి చెందిన మంగళ

≫2

# తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు

## పాలమూరు ప్రజాగర్జన సభలో ప్రధాని మోడి, రూ.13500కోట్ల అభివృద్ధి పథకాలు జాతికి అంకితం



**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ మార్పు కోరుకుంటుందని, అవినీతి రహిత పాలన రావాలని, ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అది బీజేపీ వల్లే సాధ్యం అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం పరిదిధిలోని అమిస్తాపూర్ వద్ద ఆదివారం నిర్వహించిన పాలమూరు ప్రజాగర్జన సభలో మోడీ ప్రసంగించారు. ముందుగా గవర్నర్ తమిళిసైతో కలిసి రూ.13500కోట్ల విలువైన అభివృద్ధి పథకాలను వర్చువల్ విధానంలో ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం బహిరంగ సభలో ' నా కుటుంబ సభ్యులారా అంటూ మోడీ ప్రసంగం ప్రారంభించడంతో ప్రజల ఈలలు, హర్షధ్వానాలు మోర్మోగాయి. ఈ సందర్భంగా మోడీ ప్రసంగిస్తూ 2014కు ముందు తెలంగాణలో కేవలం 2500 కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మిస్తే తొమ్మిదేండ్లలోనే తెలంగాణలో రూ.లక్ష కోట్లతో అదనంగా 2,500కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మించామన్నారు. రాణిరుదమ్రదేవి లాంటి వీరవనితలు పుట్టిన గడ్డ ఇది అన్నారు. కొద్ది రోజుల క్రితమే మహిళలకు చట్టసభల్లో నారీ శక్తి బిల్లుతో 33శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లు ఆమోదించడంతో వారికి రాజకీయ అవకాశాలు పెరుగుతాయన్నారు. తెలంగాణ సోదరిమణులకు ఢిల్లీలో ఒక సోదరుడున్నాడని, వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తాడన్నారు. ఎలాంటి షూరిటీలు లేకుండా ముద్ర పథకం కింద మహిళలకు రుణాలు మంజూరు చేశామన్నారు. పీఎం ఆవాస్ యోజనా కింద ఇండ్లు లేని పేదలకు ఇండ్ల నిర్మాణం చేపట్టామన్నారు. రైతుగాలం ఆరుగాలం కష్టించి పండించే పంటకు కేంద్రం మద్దతు ధర ఇస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో తెలంగాణకు 2014లో రూ.3400కోట్లు గిట్టుబాటు కల్పిస్తే బీజేపీ అధికారంలోని వచ్చాక ఒక్క ఏడాదిలోనే రైతు శ్రేయస్సు రూ.27వేల కోట్ల ఖర్చు చేస్తూ నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టుల పేరుతో అవినీతి జరగుతుంది. తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులు ప్రారంభోత్స వాలు జరుగుతాయి కానీ రైతులకు నీళ్ల మాత్రం రావడంలేదన్నారు. రుణమాఫీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పిందని, రైతులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి నెలకొన్నదన్నారు. తెలంగాణలో బీజేపీ లేకున్నా, ఎరువులు, పెట్టుబడి కింద రూ.10వేల కోట్లు కిసాన్ సమ్మాన్ నిధి అందజేశామన్నారు. కరోనాకు ముందు తర్వాత పసుపు ఉత్పత్తి ఎగుమతి రెట్టింపు అయిందన్నారు. అందుకే దీన్నిదృష్టిలో ఉంచుకొని తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని, ఇది తెలంగాణకు ఎంతో మేలు చేస్తుందన్నారు. తెలంగాణ గొప్ప కళలతో కూడుకున్నదని, నైపుణ్యాలకు ప్రత్యేకత, ఇక్కడి ఉత్పత్తులు ప్రపంచంలో పేరుందని ప్రసంశించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం హస్తకళలు, చేనేత వారికి గొప్ప ఉత్పత్తులు, ఎగుమతులకు అవకాశం కల్పిస్తామన్నారు. ములుగు జల్లాలో కేంద్ర ఆదివాసీ యూనివర్సిటీ రూ.900కోట్లతో ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రం ప్రభుత్వం మాత్రం స్థలం ఇవ్వడంలేదన్నారు. కారు స్టీరింగ్ ఎవరి వద్ద ఉందో తెలుసని మజ్లిస్ పార్టీని ఉద్దేశించి అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు కుటుంబ పార్టీలన్నారు. తెలంగాణ అభివృద్ధి కుంటుపడిందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతి, కమిషన్ కోసమే పని చేస్తున్నాయన్నారు. వారి అవస రాల కోసం ఇతరుకుల చిన్న చిన్న పదవులు కట్టబెడుతున్నారని ఆరోపించారు. రెండు పార్టీలు అధికారం మొత్తం వారి గుప్పెట్లో పెట్టుకుని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలుగా మారి ప్రభుత్వాన్ని నడుపుతున్నాయన్నారు. దోచుకోవడంతప్పా వారికి ఇంకేమీ పట్టదన్నారు. తెలంగాణలో బీజేపీ ఆదరణ పెరుగుతుందని, మోదీ ఇచ్చే గ్యారంటీపై ప్రజలకు నమ్మకం ఉం దని, మోడీ హామీ ఇస్తే నెరవేరుస్తాడన్నారు. పాలమూరు ప్రజల ఉత్సాహం చూస్తేకాంగ్రెస్, టీఆర్ఎస్‌కు నిద్రపట్టదన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పాల్గొన్నారు.

# స్వర్ణముఖిని మింగేస్తున్న 'ఇసుకాసురులు'

## రాత్రి అయితే ఇసుక తరలింపు దందా, గోతులుగా మారిన నది: పరిసర గ్రామాల్లో ఆందోళన

**శ్రీకాళహస్తిరూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రవహించేజీవనది స్వర్ణముఖిని గత కొంత కాలంగా ఇసుకాసురులు గుంతల ముఖిగా మార్చారు. రాత్రికి రాత్రే నదిలోని ఇసుకను ఎక్కడికక్కడ తరలించుకుంటూ నదిలో పెద్దపెద్ద గోతులు ఏర్పాటు చేసారు. దాంతో పరిసర, పరివాహక గ్రామాల్లో జనం ఎప్పుడు ఎవరు ఏ గోతిలో పడిపోతారో అనే భయంతో తల్లడిల్లుతున్నారు. భూగర్భ జలాలు అడుగింటి వ్యవసాయ దారులు పోలోమంటున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి రూరల్, ఏర్పేడు మండలాల నాయకులకు స్వర్ణముఖినది ఓ కామధేనులా మారింది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా అధికారుల సహకారంతో వివిధ దందాలు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పైసా పెట్టుబడి లేకుండా ఇసుక దందా సాగుతుంది. గతంలో ఏర్పేడు మండలం కేంద్రంగా మునగల పాళెం పరిసరాల్లో స్వర్ణముఖిని ఖాళీ చేయగా ప్రస్తుతం శ్రీకాళహస్తి మండలంలోని రామాపురం, చుక్కల నిడిగల్లు, వేడాం తొట్టంబేడు మండలంలోని కనపర్తిలు వేదికలుగా స్వర్ణముః నదిని ఖాళీ చేసే పథకం అమలు జరుగుతుంది. ఏర్పేడు మండలంలోని మునగల పాళెం నుంచి శ్రీకాళహస్తి పట్టణం వరకు స్వర్ణముఖి నది విస్తరించి ఉంది. ఇక్కడ



స్వర్ణముఖీ నది నుంచి ఇసుక తరలిస్తున్న దృశ్యం

పుష్కలంగా ఇసుక మెటలు వేసింది. దీనిని ఈ ప్రాంతానికి చెందిన ఓ నాయకుడు తన ఇష్టారాజ్యంగా డంప్‌చేసుకొని జేబులు నింపుకుంటున్నారు.

**అధికారులకు తెలియదా?:** శ్రీకాళహస్తిలోని ఎవరైనా సామాన్యుడు నిరుపేద ఇళ్ళు నిర్మించుకోవాలంటే ఇసుక అనుమతి కోసం సంబంధిత అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాలి. ఇలాంటి వాతావరణం సామాన్యునికి చోటు చేసుకుంది. అయితే రాత్రికి రాత్రే స్వర్ణముఖిని ఖాళీ చేస్తున్న అధికారుల కంట పడటం లేదు. గ్రామాల్లో డంపింగ్ యార్డుల్లా నిల్వ చేసుకొని అమ్ముకుంటున్నారు. కానీ అదికార పార్టీ సిపార్సు కాబట్టి నిబంధనలు వర్తించవన్నట్లు మారింది. ఇసుకనిల్వలు, నాయకుల దందా ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ఎవరైనా అడిగితే వారిపై ఏదో కేసులు నమోదు చేయించటం పోలీసు స్టేషన్ల చుట్టూ ప్రదక్షిణలు చేయించటంతో ఎవ్వరూ నోరు మెదపటం లేదు. ఈ ప్రాంతాల్లో ఇసుకకు తమిళనాడులో మంచి ధర పలుకుతుంది. ఈ వ్యాపారానికి పరోక్షంగా రెవెన్యూ అధికారుల సహకారం కూడా ఉన్నట్లు చర్చించుకుంటున్నారు. ఇక ఏ శాఖకు ఆ శాఖ అధికారులకు ముడుపులు కూడా అందుతున్నట్లు జనం చర్చించుకుంటున్నారు.

**అడుగంటుతున్న భూగర్భ జలాలు:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని మూడు మండలాలకు స్వర్ణముఖి జీవనదిగా ఉంది. పరివాహక ప్రాంతాలు కీనీరుగా ఉంది. గతంలో స్వర్ణముఖి తీరంలో ఇసుక చేతులతో తొలగిస్తే మంచినీళ్ళు లభించేది. అలాంటి నేడు నది సుమారు సది నుంచి 15 అడుగుల లోతుకు కుంగిపోయింది. అయినా ఇప్పటికీ ఇసుక తరలింపును వదలి పెట్టడం లేదు. నదిలో ఇసుక తరలింపుతో భూగర్భజలాలు అడుగింటి పోతున్నాయి. గతంలో గట్టు మీద మోటార్‌పెట్టి నదిలో పైప్ పెట్టి నీటిని తొడుకునే వారు నేడు బోర్ వేసినా నీరు అందంటం లేదు. ఇప్పటికైనా అధికారులు ఇసుక తరలింపును అడ్డుకోకుంటే భావి తరాలకు ద్రోహం చేసిన వారవుతారని చర్చించుకుంటున్నారు.

# నంద్యాల బొగ్గులైను ప్రాంతంలో ఉద్రిక్తత

## అర్ధరాత్రి గృహాల తొలగింపు, బాధితుల ఆగ్రహావేశాలు, భూమా బ్రహ్మానందరెడ్డి అరెస్టు

**నంద్యాల, అక్టోబరు 1, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన నంద్యాలలో బొమ్మలసత్రం పరిధిలోని బొగ్గులైను ప్రాంతం ఆదివారం ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. గత కొన్ని నెలలుగా ఈప్రాంతాన్ని ఖాళీచేయాలని అధికారులు నోటీసులు ఇచ్చారు. కాని వీరికి స్థలాలు చూపకుండా పట్టాలు ఇచ్చారు కాని ఇళ్లు కట్టించలేదు. మేము ఎలా ఖాళీ చేయాలంటూ బాధితులు పలుమార్లు అధికారులకు, న్యాయస్థానాలకు వెళ్లిన సంఘటనలు ఉన్నాయి. ఆదివారం తెల్లవారుజామున పోలీసులు, రెవిన్యూ అధికారులు, సిబ్బంది వచ్చి ప్రొకెయిన్లతో ఇళ్లను తొలగించారు. దీంతో ఆప్రాంతవాసులు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. దీంతో టీడీపీ కార్యకర్తలు కూడా వందలాదిమంది బొగ్గులైను ప్రాంతానికి చేరుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తతంగా మారింది. పోలీసులు, బాధితులు, భూమా బ్రహ్మానందరెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు కేకలు, రణధ్వనులతో ఆప్రాంతమంతా అట్టుడికిపోయింది. పోలీసులు, బాధితులు బ్రహ్మానందరెడ్డి వాగ్వాదం చేసుకున్నారు. ఒక్కసారిగా తోపులాటలు జరిగాయి. దీంతో పోలీసులు భూమా బ్రహ్మానందరెడ్డిని నంద్యాల మూడోపట్టణ పోలీసుస్టేషన్‌కు తరలించారు. మాజీ మంత్రి ఎన్‌ఎండీ.ఫరూక్, మాజీ ఆర్‌ఐసీ ఛైర్మెన్ ఏవీ. సుబ్బారెడ్డి, లీగల్‌సెల్ మాజీ అధ్యక్షులు తాతిరెడ్డి తులసిరెడ్డి, ఎన్ ఎండీ.ఫిరోజ్‌ల ఆధ్వర్యంలో జాతీయరహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వ హించారు. నంద్యాలలో ఇటీవల వరుస సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఎప్పుడు ఏసంఘటన జరుగుతుందో అని ప్రజలు హడలెత్తి పోతున్నారు. కూల్చివేతలు తప్ప అభివృద్ధి చేతగాని ఈ అసమర్ధ ముఖ్య మంత్రి పరిపాలించడం మన దుస్థితి అని టీడీపీ నాయకులు ఆరోపించారు. 70 ఏళ్లుగా ఈప్రాంతంలో నివాసం ఉంటున్నామని కనీసం స్థలాలు ఎక్కడో




చూపించి రోడ్డు చూపించి పొలాల్లో ఎలా కాపురం చేయాలంటూ బాధితులు పేర్కొంటున్నారు. పేద ప్రజల నివాసాలనుఅర్ధరాత్రి పడుకున్న సమయంలో కూల్చివేయడం ప్రభుత్వం నిరంకుశ ధోరణి కనిపిస్తుందన్నారు. మహిళలు కన్నీరు పెట్టుకున్నా కనికరించకపోవడం విశేషం. ఓట్లు వేసి ఈప్రభుత్వాన్ని గెలిపించుకున్నామని మాబ్రతుకులు ఈవిధంగా కూలుతాయని అనుకోలేదని వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామన్నారు. తాతిరెడ్డి తులసిరెడ్డి బాధిత కుటుంబాలను ఓదారుస్తూ కూలగొట్టిన ఇళ్ల దగ్గర మహిళలతో ఫోటోలు దిగి భద్రపర్చుకోవాలని న్యాయపరంగాఎదుర్కొని బాధితులకు న్యాయం చేస్తా మన్నారు. చిన్నారులను సైతంవదలకుండా బాధిత మహిళలను, యువకుల ను శిరివెళ్ల, పాణ్యం, నంద్యాల, తదితర పోలీసుస్టేషన్లకు తరలించారు.

**అరెస్టుతో ఉద్రిక్తతలు:** నంద్యాల మూడోపట్టణ పోలీసుస్టేషన్‌లో భూమా బ్రహ్మానందరెడ్డి నిరసన వ్యక్తంచేస్తూ అక్కడే ధర్నా కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బాధితులు జాతీయ రహదారి వెంట నినాదాలు చేస్తూ ఎంపీ, ఎమ్మెల్యేలు మా ఓట్ల కోసం వచ్చినప్పుడు సమాధానం చెబుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు గోవిందనాయుడు, సుధాకర్, మిద్దె హుసేని, కౌన్సిలర్లు మాబువలి, పిచ్చికె నాగార్జున, జైనాబీ, శ్రీదేవి, మాజీకౌన్సిలర్లు కొండారెడ్డి, కొమ్ము శ్రీహరి, జయసింహారెడ్డి, విశ్వంతో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న టిడిపి నిరసనలు

## ఎక్కడికక్కడ మొహరించిన పోలీసులు

**అమరావతి, అక్టోబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తూ పార్టీ శ్రేణులు ఆందోళనలు 19వ రోజు కొనసాగాయి.. ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు9ను అన్యాయంగా అరెస్టు చేశారని నినదించారు.. తక్షణమే చంద్రబాబును విడుదల చేయాలన డిమాండ్ చేశారు. టిడిపి శ్రేణుల నిరసనలను పలుచోట్ల పోలీసులు అడ్డుకున్నారు.. పెనమలూరు నియోజకవరనగం పార్టీ ఇన్‌చార్జి బోడె ప్రసాద్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను అర్ధరాత్రి పోలీసులు భగ్నం చేశారు.. చంద్రబాబు అరెస్టును నిరస్తూ మాజీ మంత్రి రఘునాధరెడ్డి ఆధ్వరనయంలో పుట్టపర్తి రూరల్ పరిధిలోని నిడిమామిడి నుంచి గంట్లమారెమ్మ వరకు పాదయాత్ర చేపట్టారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు నేతృత్వంలో పార్టీ శ్రేణులు



రిలేనిరాహారదీక్ష చేపట్టారు. నినూత్నంగా చేతులకు సంకెళ్లు వేసుకుని దీక్షలో పాల్గొ న్నారు. మదనపల్లి నియోజకవర్గంలో దొమ్మలపాటి రమేష్ రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. నల్ల కండువాలతో చేతులకు సంకెళ్లతో నిరసన తెలిపారు. కర్నూలులో న్యాయవాదులు రిలే దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మాజీ మంత్రి కెఇ కృష్ణ మూర్తి, దేవినేని ఉమామహేశ్వరరావు, సోమిశెట్టి వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపారు. 101 ఘటాలతో పాడేరు మోదకొండమ్మ అమ్మవారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పాల్గొన్నారు. ఘటాలతో మహిళలు భారీ ఊరేగింపు నిర్వహించారు. విశాఖ గాజువాక జంక్షన్‌లో పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. పలమనేరులో టిడిపి ఆధ్వర్యంలో వినూత్న నిరసన నిర్వహించారు.



ఆదివారం మహబూబ్‌నగర్‌లో రాయచూర్-కాచిగూడ మధ్య రైలును ప్రారంభించిన ప్రధాని మోడీ. చిత్రంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ గవర్నర్ తమిళిసై తదితరులు

# 14నుంచి బడులకు దసరా సెలవులు

**విజయవాడ,అక్టోబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అక్టోబరు 14 నుంచి బడులకు శెలవులు ప్రకటించారు. 24వరకు దసరా శెలవులు కొనసాగుతాయి. ప్రభుత్వం ఆ మేరకు అన్ని పాఠశాలలకు ఉత్తర్వులను పంపించింది. ప్రభుత్వ బడులతో పాటుగా అన్ని పాఠశాలలు విధిగా ఈ శెలవులను పాటించాల్సి ఉంటుంది. శెలవుల్లో బడులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు. రాష్ట్రంలో ఈ నెల3 నుంచి 6వరకు పాఠశాల విద్యాశాఖ అసెస్ మెంట్‌హ(ఎఫ్‌ఏ)-2 పరీక్షలు నిర్వహిస్తుంది. అన్ని యాజమాన్యాల ప్రాథమికొన్నత, ఉన్నత పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు నిర్దేశించిన సిలబస్ ప్రకారం పరీక్షలు నిర్వహిస్తారు. ఉమ్మడి ప్రశ్నాపత్రం ఆధారంగా పాత పద్దతిలోనే పరీక్షలు జరుగుతాయి. ప్రశ్నా పత్రాలను పరీక్ష జరిగే రోజు మండల విద్యా శాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులకు పంపిస్తారు. పరీక్షకు గంట ముందు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రశ్నా పత్రాలు పంపాలని ఇప్పటికే ఎంఈవోలకు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసారు. 9,10 తరగతుల విద్యార్థులకు రోజుకుఉ రెండు పరీక్షలు ఉదయం, 6.7,8 తరగతుల విద్యార్థులకు మధ్యాహ్నం పరీక్షలు ఉంటాయి. ఒకటి నుంచి 5వ తరగతి విద్యార్థులు ఉదయం ఒక పరీక్ష, మధ్యాహ్నం ఇంకో పరీక్ష నిర్వహిస్తారు. 10వ తేదిలోగా సమాధాన పత్రాలను మూల్యాంకనం చేసి విద్యార్థులకు అందిస్తారు. ఈ పరీక్షల్లో విద్యార్థులకు లభించిన మార్కులను ఆన్‌లైన్ పోర్టల్‌లో విధిగా నమోదు చేయాలని అన్ని యాజమాన్య పాఠశాలలకు విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. 10వ తేదినే విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహిస్తారు. వారికి తమ పిల్లల విద్యా ప్రగతిని వివరిస్తారు.

## తెలంగాణలో దసరాకు 5,265 ప్రత్యేక బస్సులు: ఆర్టీసీ ఎండి సజ్జనార్

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకుని సొంత ఊర్లకు వెళ్లే వారి సౌకర్యార్థం 5,265 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ఆర్టీసీ ఎండి సజ్జనర్ వెల్లడించారు. వీటిల్లో సాధారణ చార్జీలనే వసూలు చేస్తామని పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనలో ఈ నెల 13వ నుండి 25 వరకూ ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. వీటిలో 536 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. అయితే 22, 23, 24 తేదీల్లో రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో అవసరాన్ని బట్టి మరిన్ని ప్రత్యేక సర్వీసులను నడుపుతామని తెలిపారు. గత ఏడాది 4,280 బస్సులు నడపగా, ఈ సారి 20 శాతం అదనంగా ఏర్పాటు చేశామన్నారు. జంటనగరాల నుండి రాష్ట్రంతో పాటు, కర్నాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక బస్సులు నడుస్తాయన్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:01/10/23

DAY - SINGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 886490
2nd Prize Rs.7000/- 61955
3rd Prize Rs.3500/-
15993 29732 40398 49096 50730
59183 70562 85561 92738 92871
4th Prize Rs.200/-
0390 2129 2366 3180 4553 4804 5682
5882 9098 9243
5th Prize Rs.100/-
0493 2716 3054 3744 5081 5258 5924
7037 8395 9820
6th Prize Rs.50/-
0035 1477 3122 4434 6651 8012 9232
0087 1541 3216 4467 6776 8032 9280
0126 1576 3287 4661 6903 8083 9391
0146 1624 3368 4706 7041 8204 9630
0215 1727 3608 4714 7161 8264 9662
0254 1779 3619 5044 7208 8376 9663
0266 1913 3625 5246 7259 8430 9694
0352 2300 3650 5649 7329 8536 9769
0461 2421 3684 5711 7422 8538 9792
0777 2573 3784 6040 7476 8722 9925
0844 2767 3815 6065 7480 9006
0908 2785 3855 6133 7582 9010
0934 2843 4061 6598 7735 9034
1354 3042 4110 6601 7739 9135
1395 3105 4185 6645 7979 9210

DAY - KUIL SERIES Dr No:206
1st Prize Rs.100000/- 491932
2nd Prize Rs.7000/- 12190
3rd Prize Rs.3500/-
11706 13290 17999 20610 29602
31113 65228 66596 84133 88663
4th Prize Rs.200/-
1154 1880 2395 2470 2776 4346 6133
6540 8140 9165
5th Prize Rs.100/-
1751 2202 2355 2764 2837 3330 4450
4525 6013 8638
6th Prize Rs.50/-
0049 1143 2757 3877 5051 7521 9323
0062 1157 2869 3905 5118 7740 9329
0093 1346 2908 4010 5395 8215 9330
0201 1506 3032 4153 5466 8217 9436
0322 1523 3070 4338 5719 8222 9549
0338 1603 3071 4386 6010 8232 9598
0386 1627 3134 4393 6019 8244 9702
0514 1716 3367 4465 6835 8290 9715
0548 1777 3496 4527 6850 8393 9809
0674 1906 3534 4546 6993 8619 9830
0723 2086 3561 4603 7015 8623
0851 2311 3611 4608 7165 8792
0924 2545 3632 4693 7219 8849
0948 2583 3733 4791 7440 9006
0951 2621 3816 4825 7470 9182

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:01/10/23

DAY - ROSA SERIES Dr No:206
1st Prize Rs.100000/- 265749
2nd Prize Rs.7000/- 69687
3rd Prize Rs.3500/-
11906 18191 28345 31067 33135
48422 74227 78263 84031 85769
4th Prize Rs.200/-
2611 2730 3157 3776 5006 6423 6548
7376 8397 9765
5th Prize Rs.100/-
0752 1100 1364 1415 1455 4785 5408
7967 8779 8975
6th Prize Rs.50/-
0075 1950 3635 5474 6534 7628 8983
0453 2103 3645 5487 6631 7652 9202
0496 2487 3654 5653 6681 7912 9266
0548 2702 3743 5729 6784 8072 9337
0657 2739 3793 5850 6809 8185 9399
0772 2763 3978 5910 6875 8215 9456
0791 2837 4081 5921 6906 8246 9461
1108 3018 4278 5958 7098 8266 9562
1123 3047 4367 6063 7122 8292 9809
1196 3131 4456 6085 7290 8452 9825
1278 3242 4532 6182 7337 8523
1407 3299 4616 6364 7434 8691
1457 3379 4828 6375 7504 8801
1832 3500 5266 6395 7548 8890
1837 3595 5441 6400 7626 8969

DAY - DEAR SERIES Dr No:206
1st Prize Rs.100000/- 922571
2nd Prize Rs.7000/- 92739
3rd Prize Rs.3500/-
16189 20033 24829 25647 27944
66591 69907 75056 81190 88323
4th Prize Rs.200/-
1385 1549 3461 3478 4362 6122 6738
7379 7637 9571
5th Prize Rs.100/-
0824 1507 2011 2558 4664 4668 6267
6838 7819 9261
6th Prize Rs.50/-
0018 1893 3732 5843 7297 8185 9095
0301 1976 3752 6413 7335 8200 9267
0450 2028 3964 6427 7464 8268 9345
0520 2045 4065 6473 7502 8382 9592
0590 2090 4091 6631 7527 8414 9639
0687 2214 4291 6639 7718 8432 9745
0955 2225 4310 6668 7786 8517 9794
1049 2323 4881 6678 7828 8657 9856
1186 2419 5003 6827 7844 8666 9859
1303 2426 5162 6888 7846 8683 9897
1351 2450 5214 6976 7930 8743
1516 2719 5318 7129 7940 8776
1535 2952 5588 7220 7987 8832
1751 2999 5595 7244 8121 8911
1803 3298 5676 7281 8150 9017

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:01/10/23

DAY - THANGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 815544
2nd Prize Rs.7000/- 66453
3rd Prize Rs.3500/-
09889 14507 18777 21806 27343
28442 56351 63957 67222 88981
4th Prize Rs.200/-
1422 1779 1787 1930 3741 4035 4090
4878 9416 9989
5th Prize Rs.100/-
0481 0639 1187 1377 3945 4056 4524
8662 8800 9737
6th Prize Rs.50/-
0138 2113 3297 5171 6492 8010 9446
0395 2139 3419 5317 6555 8046 9646
0406 2191 3548 5351 6561 8058 9653
0452 2217 3616 5516 6588 8114 9749
0480 2374 3753 5665 6617 8126 9767
0532 2424 3841 5675 7019 8206 9782
0560 2577 3933 5802 7098 8272 9826
0897 2597 3969 5901 7261 8562 9902
1172 2668 4370 5961 7273 8597 9937
1174 2690 4489 6116 7277 8850 9955
1193 2773 4593 6159 7564 8890
1427 2913 4811 6180 7669 9048
1447 2955 4828 6185 7740 9174
1797 2986 5029 6329 7836 9301
1859 3162 5151 6435 7984 9387

DAY - VAIRAM SERIES Dr No:65
1st Prize Rs.50000/- 761177
2nd Prize Rs.7000/- 79177
3rd Prize Rs.3500/-
28266 39071 39156 39419 64521
68160 71396 72749 90401 97367
4th Prize Rs.200/-
2030 2304 3033 3503 4433 4629 6374
6540 8604 9295
5th Prize Rs.100/-
0849 1193 1675 3020 4431 6875 7537
8201 8409 8904
6th Prize Rs.50/-
0014 1475 3190 4419 6044 7914 9214
0074 1639 3399 4593 6226 7941 9323
0314 1774 3512 4846 6305 8176 9391
0340 1780 3537 4857 6317 8195 9618
0443 1792 3650 5135 6619 8205 9711
0747 2086 3692 5178 6633 8265 9830
0760 2145 4109 5186 6699 8345 9839
0936 2166 4141 5217 6838 8453 9868
0979 2330 4153 5417 7287 8588 9872
1016 2364 4208 5581 7305 8646 9970
1067 2393 4257 5622 7494 8882
1333 2659 4338 5703 7523 9036
1413 2677 4377 5835 7743 9137
1416 3097 4407 5871 7753 9148
1420 3108 4415 5957 7907 9193

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:01/10/23

DAY - NALLANERAM SERIES Dr No:206
1st Prize Rs.50000/- 621723
2nd Prize Rs.7000/- 86973
3rd Prize Rs.3500/-
09331 16375 20753 22208 33965
37002 55591 55813 58396 89293
4th Prize Rs.200/-
0135 0694 1396 2130 2431 4173 4446
4899 7926 8814
5th Prize Rs.100/-
0221 0275 0748 2483 4836 5249 5746
5945 7175 7213
6th Prize Rs.50/-
0057 1144 3202 4862 6177 7929 8709
0122 1248 3203 5261 6232 8015 8970
0195 1445 3675 5325 6406 8026 9101
0345 1609 3775 5392 6558 8064 9305
0488 1651 3810 5439 6599 8067 9430
0511 1892 3819 5498 6691 8110 9445
0520 1902 3907 5608 6719 8116 9454
0781 1971 3936 5694 6781 8209 9749
0784 1983 4267 5752 7026 8276 9889
0807 2299 4321 5791 7060 8302 9971
0820 2644 4410 5825 7102 8356
0962 2645 4515 5899 7267 8428
1101 2803 4592 5950 7289 8431
1103 2829 4746 5964 7551 8441
1125 2964 4799 6154 7923 8551

DAY - MANI SERIES Dr No:65
1st Prize Rs.50000/- 948858
2nd Prize Rs.7000/- 51407
3rd Prize Rs.3500/-
05228 07530 11365 14590 16672
19265 39162 78744 84547 98737
4th Prize Rs.200/-
1149 1415 2825 3033 4212 4715 5304
6199 9793 9842
5th Prize Rs.100/-
0312 2457 3317 4940 6468 7781 8354
8726 8762 9298
6th Prize Rs.50/-
0054 1349 2431 3931 5006 6929 8971
0066 1404 2487 3964 5016 6956 8980
0138 1482 2573 4234 5274 7019 9004
0168 1484 2585 4256 5296 7517 9067
0201 1513 2745 4336 5865 7553 9172
0292 1605 2815 4359 5883 7575 9211
0334 1624 2973 4403 5911 7659 9262
0483 1627 3040 4525 5960 7672 9291
0510 1805 3231 4578 6077 7874 9404
0723 1837 3327 4609 6134 8205 9572
0840 1948 3355 4651 6168 8314
0888 2045 3419 4720 6444 8540
0925 2113 3621 4845 6485 8564
0994 2196 3652 4930 6521 8815
1263 2295 3788 4955 6812 8870

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:01/10/23

DAY - KUMARAN SERIES Dr No:206
1st Prize Rs.50000/- 155307
2nd Prize Rs.7000/- 47922
3rd Prize Rs.3500/-
17515 22908 27173 32047 58847
59129 77229 80242 83625 84650
4th Prize Rs.200/-
0712 0764 2238 6329 6525 6534 7431
8348 8998 9108
5th Prize Rs.100/-
0489 0602 2406 2971 4341 4906 7816
8130 8313 9313
6th Prize Rs.50/-
0013 1715 2890 4155 6234 7635 9013
0501 1746 2981 4193 6265 7647 9098
0526 1766 3045 4218 6295 7667 9306
0659 1780 3246 4526 6319 7737 9347
0713 1870 3472 4815 6334 7859 9481
0789 2135 3474 4890 6465 7999 9490
0890 2245 3709 5177 6629 8188 9552
0924 2268 3746 5195 6860 8432 9811
0948 2329 3873 5287 7149 8525 9903
1281 2399 3884 5345 7204 8575 9936
1358 2561 3916 5528 7325 8672
1437 2588 3917 5545 7359 8677
1517 2696 4001 5843 7379 8759
1615 2706 4031 5923 7385 8907
1660 2722 4048 6051 7417 8933

DAY - VISHNU SERIES Dr No:206
1st Prize Rs.50000/- 748426
2nd Prize Rs.7000/- 83100
3rd Prize Rs.3500/-
01534 09351 16822 19881 31866
55411 64802 72249 79260 96947
4th Prize Rs.200/-
0479 1230 1634 1794 1970 5458 6087
6192 6713 7320
5th Prize Rs.100/-
1355 1385 3333 4568 5011 7977 8354
9026 9155 9330
6th Prize Rs.50/-
0086 2058 4527 5409 6463 7872 9410
0241 2071 4534 5412 6540 7889 9528
0278 2097 4797 5434 6632 7922 9654
0312 2363 4860 5472 6710 7999 9695
0625 2371 5003 5573 6714 8037 9698
0751 2458 5046 5960 6778 8173 9727
0980 2947 5072 5999 6823 8234 9791
1288 3793 5176 6013 6951 8243 9845
1333 3916 5212 6064 7035 8439 9884
1338 3930 5252 6140 7099 8513 9927
1706 4027 5276 6296 7530 8525
1717 4062 5288 6314 7589 8743
1748 4192 5297 6382 7605 8814
1766 4359 5322 6415 7761 9126
1872 4493 5357 6436 7859 9203

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:01/10/23

SWARNALAXMI SERIES Dr No:206
1st Prize Rs.50000/- 173205
2nd Prize Rs.7000/- 95611
3rd Prize Rs.3500/-
16653 27218 27724 38174 38996
49802 51514 62330 73970 84556
4th Prize Rs.200/-
0451 0952 2139 4250 5071 6067 6319
7409 8541 9141
5th Prize Rs.100/-
0404 0642 2112 3207 5636 6010 7834
8837 8936 9214
6th Prize Rs.50/-
0125 1817 3178 4826 6134 7135 8644
0155 2035 3286 4917 6277 7244 9178
0177 2107 3397 5042 6329 7361 9367
0227 2282 3520 5175 6332 7383 9499
0269 2289 3767 5240 6370 7385 9714
0479 2310 3985 5369 6387 7559 9762
0483 2492 4283 5390 6501 7567 9798
0644 2563 4362 5448 6576 7676 9800
0861 2777 4456 5546 6634 7743 9940
0926 2792 4480 5620 6789 7831 9989
0994 2840 4535 5664 6818 7869
1100 3059 4584 5831 6828 8078
1168 3098 4669 6015 6853 8125
1593 3130 4715 6038 6919 8175
1693 3137 4805 6113 7134 8357

DAY - LION SERIES Dr No:65
1st Prize Rs.50000/- 315535
2nd Prize Rs.7000/- 59490
3rd Prize Rs.3500/-
15632 26599 37382 48421 59722
61550 61887 72796 83913 94519
4th Prize Rs.200/-
0417 0618 4113 4382 4608 4671 5297
6659 6789 7437
5th Prize Rs.100/-
1875 2008 2216 2868 3484 3617 3725
3961 5500 7321
6th Prize Rs.50/-
0022 1935 3843 5233 6499 7887 8902
0043 1985 3964 5258 6502 7932 8966
0120 2136 4015 5354 6514 7941 9375
0275 2184 4078 5415 6520 7953 9381
0749 2260 4203 5430 6604 7972 9537
0887 2415 4246 5587 6692 8239 9552
1094 2436 4364 5638 7122 8247 9591
1154 2444 4505 5650 7145 8302 9710
1580 2714 4516 5655 7198 8340 9965
1619 3044 4528 5778 7348 8368 9998
1704 3106 4629 5785 7461 8380
1717 3167 4844 5875 7508 8390
1774 3290 4857 6096 7563 8398
1888 3692 4918 6260 7573 8684
1927 3808 4967 6437 7681 8854

# లాభాల బాటలోకి రైతులు

≫ ముఖ్యమన్నారు. బయ్యర్లు, రైతుల మధ్య చెల్లింపులు సక్రమంగా ఉండేందుకు అనువుగా ఒక పటిష్ట విధానం ఉండాలని సీఎం జగన్ అధికారులకు మార్గదర్శనం చేసారు. బయ్యరు ఆర్డర్ చేయగానే మూడు, నాలుగు రోజుల్లో పంటల డెలివరీ అయ్యే విధంగా చర్యలు ఉండాలన్నారు. లాజిస్టిక్స్ ఉండాలని ముఖ్యమం త్రి జగన్ స్పష్టం చేసారు. డెలవరీ చేయడానికి రైతులు ఇబ్బందులు పడకూడదన్నారు. అన్నింటికి మించి క్వాలిటీకి పెద్ద పీట వేయాలన్నారు. ప్రభుత్వం ఆ దిశలో చర్యలను పకడ్బందిగా తీసుకుంటుందన్నారు. గడిచిన వ్యవసాయ తరుణాల్లో రూ.3000కోట్ల ధరల స్థిరికరణ నిధులతో ప్రభుత్వమే గిట్టుబాటు ధరలకు పంటలను కొనుగోలు చేసిందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులని ్నంటికి కనీస గిట్టుబాటు ధర చెల్లి ంపు జరగాలన్నారు. రైతులు తమ పంటలు అము ్మకోవడానికి ఇబ్బందులు పడే పరిస్థితులు ఇక మీదట ఉండవని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్ట ంచేసారు. వరదలకు, భారీ వానలకు తడిసిన పంటలను సైతం కొనుగోలు చేయించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అవసరమైతే వ్యవసాయ ఉత్పత్తులు ఏ పరిస్థితుల్లో ఉన్నా రాష్ట్ర ప్రభుత ్వం కొనుగోలు చేస్తో ందని వెల్లడించారు. రైతు భరోసా కేంద్రాలను బహుళ ప్రయోజన(మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్లు) సెంటర్లుగా తీర్చిదిద్దాలన్నారు. ఇందు కోసం రూ.9093కోట్లు వ్యయం అవుతుందన్నారు ఎక్కడ, ఎందుకు వ్యవసాయ ఉత్పత్తులకు తగిన గిట్టుబాటు ధర రావడం లేదో అధికారులు గమనించాలనా ్నరు. దీనిపై ఆయా జిల్లాల్లో ఉన్న సంబంధిత జాయింట్ కలెక్టర్లు పర్యవేక్షణ చేయాలన్నారు. రేట్ల తగ్గించి ఇస్తున్న వారిపై జేసీలు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా ఆయా పరిధి రైతుభరోసా కేంద్రాలు(ఆర్బీకెల)ల్లోని వ్యవసాయ సహాయకులు స్పందించి వ్యవసాయ ఉత్పత్తులకు ఎందుకు గిట్టుబాటు ధర రావడం లేదనే విషయంలో అప్రమత ంగా వ్యవహరించాలన్నారు. ఆయన నివేదికలు, సమాచారం ఆధారంగా ధరలను నియంత్రిస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కచ్చితంగా గిట్టుబాటు ధరలు చెల్లించాలన్నారు. ఎంఎస్‌పీల కన్నా తక్కువ ధరకు ధాన్యం కొనుగోళ్ళు జరుగుతున్నాయనే ఆరోపణలు రాకూడదన్నారు. సీఎం యాప్( కాంప్రనెన్సివ్ మానిటరింగ్ అగ్రికల్చర్ ప్రైస్ అండ్ ప్రోక్యూరుమెంటు) పనితీరు పూర్తి స్థాయిలో ప్రయోజనకరంగా ఉండాలన్నారు. కనీస మద్దతు ధర కన్నా తక్కువ ధర ఉందని ఆలర్ట్ వస్తే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్ళల్లో 30శాతం స్థానికంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్న ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా చర్యలుచేపడుతున్నామన్నారు. 10641 రైతుభరోసా కేంద్రాలు ద్వారా పంటలకు కనీస మద్దతు ధరలు లభిస్తున్నాయా ? లేదా అన్న అంశంపై సమాచారం కచ్చితంగా ప్రతి రోజు అధికారుల వద్ద కీలక సమాచారం ఉండాలన్నారు. ఆ సమాచార నివేదికలను అలర్ట్స్‌ను ప్రతి రోజు పరిశీలించాలన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన వ్యవసాయ ఉత్పత్తులకు 10 రోజుల్లోగా సొమ్ము చెల్లింపు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 5811 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అధికారులు సమావేశంలో సీఎం జగన్‌కు వివరించారు. పంటలకు కనీస మద్దతు ధరలను ఇప్పటికే మనం ప్రకటించామన్నారు. అన్ని రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాలు, కీలక ప్రభుత్వ కార్యాలయాలు, కూడళ్ళల్లో మద్దతు ధరల పోస్టర్లను ప్రదర్శించాలని సీఎం జగన్ ఆదేశించారు. ఏ పంటకు ఏ మద్దతు ధర లభిస్తుందనే విషయంలో రైతుకు అవగాహన కలిగించాలన్నారు.

## 'సుప్రీం'లో రేపు చంద్రబాబు కేసు విచారణ

≫ గిరి ఎంఎల్‌ఏ ఆళ్ళరామకృష్ణారెడ్డి సు ప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు విచారణ ఈ నెల 4న సుప్రీం కోర్టు ముందుకు రానున్నట్లు సమాచారం. ఈ కేసులో చంద్రబాబు ప్రమేయంపై ఆళ్ళ రామకృష్ణారెడ్డి సిబిఐ విచారణను కోరారు. చంద్రబాబు ప్రస్తుతం ఏపీ శాసనసభలో విప క్షనేతగా ఉన్నారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నారు.

## నేడు చంద్రబాబు, భువనేశ్వరి నిరశన దీక్ష

≫ గాంధీ జయంతి సందర్భంగా గాందేయ మార్గంలో వారు ఈ దీక్ష చేస్తారు.. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగే ఈ దీక్షలో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం నాయకులు. కార్యకర్తలు ఈ దీక్షలు చేపట్టనున్నారు. ఎక్కడ అందుబాటులో అక్కడ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చె న్నాయుడు, ఎంఎల్‌ఏ నందమూరి బాలకృష్ణలు దీక్షలో పాల్గొనే అవకాశం ఉంది. స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు 20రోజులకు పైగా రాజమండ్రిసెంట్రల్ జైలు రిమాండ్‌లో ఉంటున్నారు. ఆయన ఏసీబీ, హైకోర్టుల్లో దాఖలు చేసిన పిటిషన్‌లు ఇంకా విచారణ పరిధిలో ఉన్నాయి. తనపై నేరాభియోగాలు, కస్టడీ తదితరాలను క్వాష్ చేయాలంటూ చంద్రబాబు సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ సుప్రీం కోర్టులో ఈ నెల 3న విచారణకు రానున్నది. ఇదే సందర్భంలో ఆయన కుమారుడు లోకేష్‌కు ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో సీఐడీ నోటీసులు జారీచేసింది. ఈ నెల 4న తమ కార్యాలయానికి విచారణకు రావాలని సీఐడీ లోకేష్‌ను కోరింది. ఇక మిగిలిన కేసుల్లో ఆయన బెయిల్ పిటిషన్లపై ఏపీ హైకోర్టు ఈ నెల 4కు విచారణవాయిదా వేసింది. అప్పటి వరకు ఆయనను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశించింది. ఈ పరిణామలన్నింటిని టీడీపీ శ్రేణులు తీవ్రంగా పరిగణిస్తున్నాయి. తమ నేత లపై అక్రమ కేసులు ఎత్తివేయాలని ఆందోళన చేస్తున్నారు. నిరసన దీక్ష ఆ ఆందోళనల్లో భాగమే!

# గోల్కొండపై కాషాయం జెండా ఎగురవేస్తాం..

### బీఆర్ఎస్, కాంగ్రెస్, మజ్లిస్‌ది ఒక్కటే డీఎన్ఏ

### తెలంగాణలో అభివృద్ధి పనులకు ప్రారంభానికి ప్రధాని వస్తే సీఎంకు తీరిక లేదు..

### కెసిఆర్ మాటలు కోటలు దాటుతాయి..అడుగు ఫాంహౌస్ దాటదు..

### తెలంగాణలో నిజాం, రజాకార్ల పాలన..

### తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు జాతి గర్వించదగ్గ విషయం..

### భూత్పూర్ బహిరంగ సభలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** ీ ం సమ్మక్క -సారక్క పేరుతో గిరిజన విశ్వ విద్యాలం ఏర్పాటు చేయడం చాలా సంతోషాన్నిచ్చింది.. పసుపు రైతులు తమకు పసుకు బోర్డు కావాలని పోరాటాలు, ఉద్యమాలు చేశారు.. అది బీజేపీ హయాంలోనే నెరవేరింది.. తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుకు కేంద్రం అంగీరించడం తెలంగాణ జాతి గర్వించదగ్గ విషయం.. బీజేపీ కార్యకర్తగా నేను గర్వపడుతున్నా" నని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్‌లోని అమిస్తాపూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణ నేడు ఎలా మారిందో ప్రజలు గమనించాలన్నారు. ఇంత దరిద్రపు ముఖ్యమంత్రిని, మోసపూరితమైన, అబద్దాలు మాట్లాడే ముఖ్యమంత్రిని తాను ఎప్పుడు చూడలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తొమ్మిది లక్షల కోట్లు తెలంగాణకు ఖర్చు చేస్తే కేసీఆర్ మాత్రం కేంద్రం ఏమీ ఇవ్వలేదంటూ అబద్దపు ప్రచారం చేస్తున్నారన్నారని చెప్పారు. రూ.1350 కోట్లతో ఎయిమ్స్ హాస్పిటల్ బిల్డింగ్‌కు శంకుస్థాపన సీఎం కేసీఆర్‌కు కార్యక్రమానికి రావడానికి తీరిక లేదన్నారు. రామగుండంలో రూ.6500కోట్లతో తెలంగాణ రైతులకు యూరియా పరిశ్రమ ప్రారంభిస్తే ప్రారంభానికి రావడానికి సీఎంకు తీరిక లేదన్నారు. ఎంఎంటీఎస్ ఫేజ్-2 ప్రారంభిస్తే ప్రధాని వస్తే సీఎంకు తీరికలేదన్నారు. రూ.425కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్ ఏర్పాటుకు ఫౌండేషన్ వేస్తే కేసీఆర్‌కు తీరికలేదన్నారు. రూ.30వేల కోట్లతో అనేక రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేస్తే ముఖ్యమంత్రికి తీరికలేదన్నారు. ముఖ్యమంత్రి మాత్రం ఫాంహౌస్‌లోనే ఉంటాడని, ఆయన మాటలు కోటలు దాటుతాయని, అడుగు మాత్రం ప్రగతి భవన్ దాటదన్నారు. లక్ష కోట్లతో జాతీయ రహదారులు ప్రారంభిస్తే ప్రధాని మోడీ వచ్చినా మన ముఖ్యమంత్రికి మాత్రం తీరిక ఉండదన్నారు. తెలంగాణలో నిజాం, రజాకార్ల పాలన ఉందన్నారు. కాంగ్రెస్ కుంభకోణాల పార్టీ, అవినీతి పార్టీ అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలవి కుటుంబ పాలన అని, రెండు పార్టీలకు గురువు మూర్ఖుడు అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌కు అమ్ముడుపోతారని, బీఆర్ఎస్‌కు ఓటేస్తే మజ్లిస్‌కు ఓటిసినట్లేనని, ఆ మూడు పార్టీల డీఎన్ఏ ఒక్కటేనన్నారు. హైదరాబాద్‌లోని గోల్కొండపై కాషాయం జెండా ఎగురవేయాలని, కేసీఆర్‌ను ఫాంహౌస్‌కు పంపించాలన్నారు.



ఆదివారం తవాంగ్‌లో మారథాన్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు, అరుణాచల్ సీఎం పెమా ఖండు

# మేం పాండవులం, గెలుపు మాదే

≫ ఉన్న వైకాంగ్రెస్ పార్టీ నేతలను ఎలా ఎదుర్కోవాలో నాకు బాగా తెలుసు అన్నారు. మెగా డీఎస్సీ కోరుకుంటున్న అందరికి తాము అండగా ఉంటామన్నారు. 30వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అంటున్నారు. 2018 నుంచి డీఎస్సీ ప్రకటన రాలేదన్నారు. డీఎస్సీ కోచింగ్‌కు అవనిగడ్డ ప్రధాన కేంద్రం అన్నారు. డీఎస్సీ వేస్తామని జగన్ హామీని ఇచ్చారు. ఒక్క పోస్టు కుడా భర్తీ చేయలేదన్నారు. పోలీసు ఉద్యోగి కష్టా లు తనకు బాగా తెలుసునన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య అధికంగా ఉందన్నారు, తాము అధికారంలోకి రాగానే వారి రుణం తీర్చుకుంటామన్నారు.. డబ్బు మీద, భూమి మీద నాకు ఎప్పుడు కోరిక లేదన్నారు. నా నైతిక బలంతోనే ఎంతో బలమైన జగన్‌తో గొడవ పెట్టుకున్నానన్నారు. ఈ పదేళ్ళలో మా పార్టీ అనేక ఇబ్బందులు పడ్డది. దెబ్బలు తిన్నది. ఆశయాలు, విలువల కోసం మేము పార్టీని నడుపుతున్నామన్నారు. యువత భవిష్యత్తు బాగుండాలని ఎప్పుడు అనుకుంటాన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసమే ఓట్లు చీలనివ్వమని చెప్పానన్నారు. మనకు పార్టీల కంటే ఈ రాష్ట్రం చాలా ముఖ్యమన్నారు, రాష్ట్ర యువత తమను కాదని ఎంతో విలువైన దశాబ్ద కాలం కోల్పోయారన్నారు. కానిస్టేబుల్ అభ్యర్థుల నియామక ప్రక్రియలోనూ అనేక ఇబ్బందులు ఉన్నాయన్నారు. అవనిగడ్డలో అడ్డగోలుగా ఇసుక దోపిడి జరుగుతొందన్నారు. జగన్ ముద్దుపారిపాలతో పదేళ్ళు జనంలో తిరిగారు. జగన్‌ను దేవుడని మొక్కితే, ఆయన దయ్యమై ప్రజలను పీడిస్తున్నారన్నారు. కృష్ణా జిల్లాలో 86 ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలు ఉన్నాయన్నారు. తాము అధికారంలోకి వస్తే ఇంటింటికి మంచినీరు అందిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పట్టిపీడిస్తున్న వైకాంగ్రెస్‌పార్టీ మహామ్మారికి, జనసేన- తెలుగుదేశంపార్టీ వ్యాక్సినే లాంటి మందు అన్నారు. మనల్ని కులాలుగా వేరు చేస్తున్నారు. కులం కంటే మానవత్వం గొప్పది, తానునేప్పుడు ఎవరిలో కులం చూడలేదన్నారు. వారిలోని మంచి గుణాన్ని చూసానన్నారు. ప్రతి ఒక్కరిలో గుణం, ప్రతిభ, సామర్ద్యం మాత్రమే చూస్తానన్నారు. ఏపీ అభివృద్ధినిఇ వైకాంగ్రెస్‌పార్టీ ఫ్యాన్‌కు ఉరివేసారన్నారు.. సైకిల్, గ్లాస్ కలిసి ఫ్యాన్‌ను తరిమేయడం ఖాయమన్నారు. వైకాంగ్రెస్ పార్టీ ఫ్యాన్‌కుఉ కరెంటు ఎప్పుడు పోతుందో తెలియదన్నారు. జగన్ పరిస్థితి ఓటమికి ముందు హిట్లర్ పరిస్థితిలా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌కు 175 కాదు, 15 సీట్లు కుడా రావన్నారు.

ఏపీలో పరిస్థితులు దారుణంగా ఉన్నా, తానేప్పుడు ప్రధానికి వైఎస్ జగన్ ఇబ్బంది పడుతున్నారని చెప్పలేదన్నారు. నా నేల కోసం నేను పోరాడుతాను, అంతే కాని దేహీ అని ఎవ్వర్ని అడగనన్నారు. ఓట్లు కొనడానికి నా దగ్గర డబ్బులు లేవు. ప్యాకేజీలు తీసుకున్నాననే సన్యాసులకి ఏం చెప్పగలమన్నారు. ఒకప్పుడు మాదాపూర్‌లో 10 ఎకరాలు కొనుక్కొని ఉంటే ఇప్పటికి రూ.వేల కోట్లు ఉండేవన్నారు. నాకు డబ్బుమీద వ్యామోహం లేదు. లోకం పచ్చగా కనబడినట్లు కనబడుతుంది. రెండు దశాబ్దాలు రాజకీయాల్లో పనిచేస్తానన్నారు. ఈ ప్రాసెస్‌లో సీఎం పదవి వచ్చినా స్వీకరిస్తాను, అలా అని పదవుల కోసం వెంపర్లాడన్నారు. ఏపీ నుంచి 3లక్షలకుపైగా కుటుంబాలు వలస వెళ్ళిపోయారన్నారు. 3.88లక్షల మంది విద్యార్థులు డ్రాపవుట్ అయ్యారు. 5నుంచి 15 ఏళ్ళలోపు 62,754 మంది చిన్నారులు చనిపోయారు. ఈ పరిస్థితులపై ఏపీ ప్రభుత్వం శ్వేత పత్రం ఇవ్వాలన్నారు. బెదిరింపులకు తాము భయపడమన్నారు. భగత్‌సింగ్‌కు వారసులన్నామన్నారు. జగన్ ఇప్పుడు ఓటమి భయంతో ఉన్నారన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే పొత్తులు కొరుతున్నానన్నారు. జనం తన వెంట ఉంటారనే భ్రమల్లో జగన్ ఉన్నారన్నారు. జగన్‌కు జనం గట్టిదెబ్బ కొడాతారన్నారు. రాష్ట్రంలో ఫ్యాన్ నమ్ముకుంటే భారీ విద్యుత్తు చార్జీల వడ్డింపు జరుగుతుందన్నారు. పవన్ కల్యాణ్ వారాహి యాత్రతో దివిసీమ సందడిగా కన్పించింది. టీడీపీతో పొత్తు ప్రకటన అనంతరం తొలిసారిగా పవన్ వారాహి యాత్ర జరగడంతో ఉభయ పార్టీల కార్యకర్తలు భారీగానే తరలివచ్చారు.

## వారం - వర్జ్యం

తేది : 02-10-2023, సోమవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
తదియ ఉ.7.36, భరణి సా.6.24,
వర్జ్యం లేదు. దు.మ.12.20-1.08,
2) మ.2.44-3.31
శుభసమయం - లేదు,
రాహుకాలం - ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, ఉద్యోగాల పరంగా అనుకూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ వైపు మొగ్గు చూపుతారు.

**వృషభం :** వ్యాపారస్తులకు ఆర్థిక ప్రయోజనాలు బాగుంటాయి. రహస్య చర్చలు మంతనాలను సాగిస్తారు.

**మిథునం :** మీ మాటలకు విలువ పెరుగుతుంది. ముఖ్యమైన బాధ్యతలను నిర్వహిస్తారు.

**కర్కాటకం :** కోర్టు వ్యవహారాలు మీకు అనుకూలంగా పరిణమించే సూచనలున్నాయి.

**సింహం :** ఆరోగ్య సమస్యలు బాధిస్తాయి. నిష్కారణమైన కలహాలకు మౌనమే శరణ్యం.

**కన్య :** ఆవేశానికన్నా ఆలోచనకు ప్రాధాన్యతనిస్తారు. చెల్లింపులను సకాలంలో చెల్లించగలుగుతారు.

**తుల :** రాజకీయ వ్యవహారాలకు అనుకూలంగా ఉంటుంది. వాగ్వివాదాలకు చోటు కల్పించరు.

**వృశ్చికం :** వాయిదా పడుతూ వస్తున్న కార్యక్రమాలు సానుకూల పడే సూచనలున్నాయి.

**ధనుస్సు :** వీసా, పాస్‌పోర్ట్ అంశాలు కలిసి వస్తాయి. ప్రత్యర్థివర్గంపై విజయం సాధిస్తారు.

**మకరం :** వినూత్నంగా ఆలోచనలు సాగిస్తారు. స్థిరాస్తుల తాలూకా వ్యవహారాలు ఓ కొలిక్కి వస్తాయి.

**కుంభం :** పేరు ప్రఖ్యాతలను కలిగి ఉంటారు. మీలోని ప్రతిభా పాటవాలు వెలుగు చూస్తాయి.

**మీనం :** ఆర్థికస్థితిగతులు మెరుగ్గా ఉంటాయి. భాగస్వామ్య వ్యాపారాలలో పెట్టుబడులు పెడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కుప్పం అభివృద్ధి ప్రదాత చంద్రబాబే: సురేష్‌బాబు

## చంద్రబాబుకు మద్దతుగా వృత్తి నిపుణుల భారీ ర్యాలీ

**కుప్పం, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** కుప్పం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ సిఎం చంద్రబాబునాయుడేనని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి డా॥ బిఆర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. ఆదివారం కుప్పంలో వైద్యులు, న్యాయవాదులు, మేధావులు, ఐటి రంగంకు చెందిన వారు పెద్ద ఎత్తున చంద్రబాబుకు మద్దతుగా పాతపేట చెరువు కట్టనుంచి బిసిఎన్ రిసార్ట్ దాకా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన వృత్తి నిపుణుల సంఘీభావ సభలో డా॥ సురేష్‌బాబు మాట్లాడారు. 1989 ప్రాంతంలో కుప్పం అంటే మారుమూల ప్రాంతంగా ఉండేదని ఈ ప్రాంతంలో ఉద్యోగాలు చేయాలంటే కూడా ముందుకువచ్చేవారు కాదన్నారు. కేవలం సింగిల్ రోడ్ ఉండేదన్నారు. అలాంటి కుప్పం నియోజకవర్గంను చంద్రబాబునాయుడు అన్ని విధాలా అభివృద్ధి చేసి కుప్పాన్ని




కుప్పంలో చంద్రబాబుకు మద్దతుగా ర్యాలీ నిర్వహిస్తున్న వృత్తి నిపుణులు

ప్రయోగశాలగా మార్చేశారన్నారు. రోడ్లు, స్కూళ్లు, కళాశాలలు, తాగునీటి ట్యాంకులు, మౌలిక వసతులు ఇలా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. ఇజ్రాయిల్ టెక్నాలజీని కుప్పం నుంచేప్రారంభించారన్నారు. నేడు కుప్పం ప్రాంతంలో ఎంతోమంది విద్యావేత్తలుగా ఎదిగి వివిధ రంగాల్లో స్థిరపడ్డారంటే అందులో చంద్రబాబు కృషి ఎంతో ఉందన్నారు. కుప్పానికి చెందిన వారునేడు దేశ, విదేశాల్లో వివిధ రంగాల్లో రాణిస్తున్నారని అందుకు చంద్రబాబు బాట వేశారన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం చంద్రబాబు పరితపిస్తారన్నారు. అలాంటి వ్యక్తిని అక్రమంగా అరెస్ట్ చేసి జైలులో వేయించారన్నారు. వైకాపా ప్రభుత్వం చంద్రబాబుపై క క్షతోనే ఇలా చేసిందని ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోవడం ఖాయమన్నారు. కుప్పం ప్రజల ముద్దుబిడ్డ అయిన చంద్రబాబుకు కుప్పం ప్రజలు మద్దతుగా నిలవడం హర్షణీయమన్నారు. చెన్నై, బెంగళూరు వంటి నగరాల నుంచి వచ్చి ఈకార్యక్రమంలో పాల్గొనడ ం పట్ల వారిని అభినందించారు. కార్యక్రమంలో కుప్పం ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేత గోపీనాథ్, కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్, మాజీ ఎంపిపి డా॥ వెంకటేష్, డికెపల్లి మణి, జాకీర్, డివి భాస్కర్, బాలాజీ, మునెప్ప, స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో తిరిగే ప్రత్యేక రైళ్లు నవంబర్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే పలు ప్రత్యేక రైలు సర్వీసులను ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నుంచి నవంబర్ ఆఖరి వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గుంతకల్లు నుంచి మంత్రాలయం వెళ్లే నెంబర్ 07411 పాసింజర్‌ను నవంబర్ 30 వరకు, మంత్రాలయం నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07412 పాసింజర్‌ను డిసెంబర్ 01 వరకు పొడిగించారు. అలాగే ప్రతి సోమ, బుధ, శుక్ర, శని, వారాల్లో కాకినాడ టౌన్ నుంచి లింగంపల్లి వెళ్లే నెంబర్ 07445 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 02 నుంచి నవంబర్ 29 వరకు, ప్రతి మంగళ, గురు, శని, ఆదివారాల్లో లింగంపల్లి నుంచి కాకినాడ టౌన్‌కు వెళ్లే నెంబర్ 07446 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 03 నుంచి నవంబర్ 30 వరకు పొడిగించారు. ప్రతి శుక్రవారం తిరుపతి నుంచి అకోల వెళ్లే నెంబర్ 07605 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 06 నుంచి నవంబర్ 24 వరకు, ప్రతి ఆదివారం అకోల నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07606 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 08 నుంచి నవంబర్ 26 వరకు పొడిగించారు. ప్రతి శుక్రవారం విజయవాడ నుంచి నాగర్ సోల్ వెళ్లే నెంబర్ 07698 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 06 నుంచి నవంబర్ 24 వరకు, ప్రతి శనివారం నాగర్ సోల్ నుంచి విజయవాడకు బయల్దేరే నెంబర్ 07699 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 07 నుంచి నవంబర్ 25 వరకు పొడిగించారు. ప్రతి శనివారం హైదరాబాద్ నుంచి నర్సాపూర్‌కు బయల్దేరే నెంబర్ 07631 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 07 నుంచి నవంబర్ 25 వరకు, ప్రతి ఆదివారం నర్సాపూర్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07632 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 08 నుంచి నవంబర్ 26 వరకు, ప్రతి ఆదివారం మచిలీపట్నం-సికింద్రాబాద్- మచిలీపట్నంల మధ్య తిరిగే నెంబర్ 07185/86 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 08 నుంచి నవంబర్ 26 వరకు, ప్రతి సోమవారం హైదరాబాద్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07643 ఎక్స్‌ప్రెస్‌ను ఈనెల 09 నుంచి నవంబర్ 27 వరకు, ప్రతి మంగళవారం తిరుపతి నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07644 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 10 నుంచి 28 వరకు పొడిగించారు. ప్రతి గురువారం హైదరాబాద్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07509 మరో ఎక్స్‌ప్రెస్ సర్వీసును ఈ నెల 12 నుంచి నవంబర్ 30 వరకు, ప్రతి శుక్రవారం తిరుపతి నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07510 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 13 నుంచి డిసెంబర్ 01 వరకు పొడిగించారు. ప్రతి ఆదివారం తిరుపతి నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07481 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15 నుంచి నవంబర్ 26 వరకు, ప్రతి సోమవారం సిక్కింద్రాబాద్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07482 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 16 నుంచి నవంబర్ 27 వరకు, ప్రతి ఆది, సోమ, బుధ, శుక్రవారాల్లో మచిలీపట్నం నుంచి ధర్మవరం వరకు బయల్దేరే నెంబర్ 07095 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15 నుంచి నవంబర్ 29 వరకు, ప్రతి సోమ, మంగళ, గురు, శనివారాల్లో ధర్మవరం నుంచి మచిలీపట్నంకు బయల్దేరే నెంబర్ 07096 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 16 నుంచి నవంబర్ 30 వరకు పొడిగించారు. ప్రతి సోమవారం పూర్ణా నుంచి తిరుపతికిబయల్దేరే నెంబర్ 07609 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 16 నుంచి నవంబర్ 27 వరకు, ప్రతి మంగళవారాల్లో తిరుపతి నుంచి పూర్ణాకు బయల్దేరే నెంబర్ 07610 ఎక్స్‌ప్రెస్‌ను, ఖాజీపేట-తిరుపతి-ఖాజీపేటల మధ్య తిరిగే నెంబర్ 07091/92 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 17 నుంచి నవంబర్ 28 వరకు పొడిగించారు.

# పార్టీలకతీతంగా వాడవాడల్లో స్వచ్ఛ భారత్

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి దివ్య క్షేత్రంలో రాజకీయాలకు అతీతంగా భారత ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు 'స్వచ్ఛభారత్-స్వచ్ఛతహిసేవ' కార్యక్రమాలను వాడ వాడల్లో నిర్వహించారు. ఉదయం మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబు సారధ్యంలో కాసాగార్డెన్ సెంటర్ నుంచి బైపాస్‌రోడ్డు ఆర్చి వరకు ఏక్ గంట-ఏక్ తారీఖ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మనం ఆరోగ్యంగాజీవించాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపు నిచ్చారు. గతంలో ఇక్కడ ఏర్పాటు చేసిన డివైడర్‌లో పెరిగిన పిచ్చిమొక్కలు, ముళ్ళ పొదలను తొలగించారు. గడ్డి చెత్తా చెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమాల్లో డిఇఇ లలితా, ఎఇఇ సాయి సింధూ, శానిటరీ ఇన్స్పెక్టర్ ఇ.శ్రీనివాసులు, యన్ బాలకృష్ణ, పి.రవికాంత్ పారిశుద్ధ్య కార్మికులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**బిజెపి సారధ్యంలో . . .:** శ్రీకాళహస్తిలోని మహిమాన్వితమైన శ్రీకాళహస్తీశ్వరాలయం సమీపంలోని గాంధీ విగ్రహం వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమాలను జిల్లా అధ్యక్షుడు బెస్త చంద్రప్ప సారథ్యం స్వచ్ఛ భారత్-స్వచ్ఛతహి సేవ కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి




2కె రన్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న సత్యనారాయణ

కోలా ఆనంద్ హాజరయ్యారు. గాలిగోపురం చుట్టూ పరిసరాలను శుభ్రం చేసారు. జాతి పిత గాంధీజీ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ నియోజకవర్గంలో కో కన్వినర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కుప్పాప్రసాద్, రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ కో కన్వినర్ సొట్ట కుమార్, రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గసభ్యురాలు చాగణం శైలజల సారధ్యంలో కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు గరికపాటి రమేష్‌బాబు సారధ్యంలో సేవా కార్యక్రమాలను నిర్వహించారు. **ఐఐటి సారధ్యంలో సేవలు:** ఏర్పేడులో స్థాపించిన తిరుపతి ఐఐటి సారధ్యంలో ఆదివారం కళాశాల క్యాంపస్, శ్రీకాళ హస్తి రైల్వే స్టేషన్, పరిసరాల్లో సేవా కార్యక్ర మాలను నిర్వహించారు. ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ పర్యవేక్షణ లో సుమారు వెయ్యి మంది విద్యార్థులు, అధ్యాపకులు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ మన పరిసరాలుమనం శుభ్రంగా ఉంచుకోవటంలో తప్పు లేదన్నారు. ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడక మన పనులు మనం చేసుకోవటం మంచిదన్నారు. విద్యార్థులు చదు వులతో పాటు సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములైతే ఎంతో తృప్తి ఉంటుందన్నారు. సమాజం మనకు ఏం చేసిందనేది కాదు మనం సమాజానికి ఏం చేసామన్నది ప్రశ్నించుకో వాలన్నారు. ఏర్పేడులో ఐఐటి నిర్మాణంతో ఓ కొత్తప్రపం చం వెలసిందని సత్యనారాయణ అన్నారు. ప్రతి అంశంలోనూ ఐఐటిముందుండి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తిరుపతి ఐఐటికి మంచిపేరు తీసుకురావటానికి ప్రతి ఒక్కరుసహకరించాలని పిలుపు నిచ్చారు. 2కే రన్ కార్యక్ర మాలను డైరెక్టర్ సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు.

# చంద్రబాబు సీఎంగా ఉంటే రైతులకు న్యాయం జరిగేది

## ఈ ప్రభుత్వంలో రైతుల కష్టాలు వినేవారు లేరు

## అందుకే చంద్రబాబుకు రైతులు కూడా మద్దతు తెలపాలి

## ఆయన అక్రమ అరెస్టుపై మీరు కూడా పోరాటంలోకి రావాలి

## రైతులకు మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపు



రైతులకు కరపత్రాలను పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి సునీత

**అనంతపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త బ్యూరో :** వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల బాధలు పట్టించుకునే వారే లేకుండా పోయారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. గత వారం రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రామగిరి మండలంలో పంటలను ఆమె పరిశీలించారు. శ్రీహరిపురం గ్రామ సమీపంలో రైతు పొట్టే నాగభూషణం సాగు చేసిన వేరుశనగ పొలాన్ని ఆమె పరిశీలించారు. పంట దిగుబడులు, ధరలు, ప్రభుత్వ సాయం గురించి ఆరాతీశారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందకపోయినా, నెలల క్రితం వరకు ధరలు బాగా ఉన్నాయని, కౌలుకు తీసుకుని వేరుశెనగ సాగు చేశామన్నారు. ఇప్పుడు దిగుబడి బాగున్నా ధరలు తగ్గాయని, నాణ్యత కూడా తగ్గిందన్నారు. మరోవైపు ఇన్‌పుట్ సబ్సిడి, క్రాప్ ఇన్సురెన్స్ కూడా సరిగా అందడం లేదని మాజీ మంత్రి సునీత దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. ఇన్‌పుట్ సబ్సిడి, ఇన్సురెన్స్ కేవలం కొంత మందికి మాత్రమే అరకొరగా ఇచ్చి అందరికీ న్యాయం చేశామంటున్నారని విమర్శించారు. గతంలో చంద్రబాబునాయుడు రైతులకు ఏ కష్టంవచ్చినా ఆదుకునే వారన్నారు. అందుకే రైతులంతా బాబు మరోసారి ముఖ్యమంత్రి కావాలని చూస్తున్నారన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై రైతులు కూడా స్పందించాలన్నారు. పొలాల్లో ఉన్న రైతులకు బాబు తోనేను కరపత్రాలను పంపిణీచేశారు. 9261292612కి మిస్డ్ కాల్ ఇచ్చి బాబుకి మద్దతు తెలపాలని రైతులను కోరారు.

ఆయన ఎలాంటి తప్పు చేయకపోయినా అక్ర మంగా కేసులు పెట్టి జైలుకు పంపారన్నారు. 74 ఏళ్ల వయస్సులో ఆయన్ని ఇబ్బదులకు గురి చేస్తున్నారన్నారు. ఇలాంటి దుర్మార్గ నాయకులపై పోరాడేందుకు రైతులు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# జగన్ పతనం పంచాయతీల నుండే మొదలు

## సైకో పాలనలో గాడితప్పిన గ్రామస్వరాజ్యం

## ఏకగ్రీవ పంచాయతీలకు ఇచ్చిన హామీలు గాలికి

## రేపల్లె టిడిపి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

**అమరావతి, అక్టోబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ పరిపాలనలో మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం కుప్పకూలుతోందని, గ్రామాభివృద్ధి గాడితప్పిందని బాపట్ల జిల్లా రేపల్లె తెదేపా ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు.. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, వీధిదీపాల ఆధునీకరణ, మంచినీటి సమస్య పరిష్కారం, క్లోరినేషన్, చివరకు బ్లీచింగ్ చల్లటానికి కూడ పంచాయతీల్లో నిధులు లేని పరిస్థితిని జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చారన్నారు. మంచినీటికుళాయిలు చెడిపోతే కనీసం కొత్త ట్యాప్ వేసే పరిస్థితి కూడా లేదని పరిస్థితి గ్రామా ల్లో నెలకొందన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తున్న నిధులను వాటాల ప్రకారం స్థానిక సంస్థలకు అందించాల్సిన వాటిని దారి మళ్లించటం రాజ్యాంగ విరుద్ధమన్నారు. అయినప్పటికీ జగన్‌రెడ్డివైకాపా ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడి గ్రామీణాభివృద్ధిని క్రమక్రమంగా కుప్పకూలుస్తోందని అన్నారు. రాజ్యాంగం ప్రకారం పంచాయతీలకు చేరాల్సిన ఆర్థిక సంఘం నిధులను ఇతర అవసరాలకు మళ్లించటంతోపాటు పారిశుద్ధ్య సిబ్బందికి జీతాలు చెల్లించలేని పరిస్థితిలోకి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టువంటి అధికశాతం పంచాయతీలు వచ్చాయన్నారు. జగన్‌రెడ్డి అధికారాన్ని అడ్డుగాపెట్టుకుని, వ్యవస్థలను పావులుగా వాడుకుని, ప్రతిపక్షాలపై నిర్బంధాలు, ఆంక్షలు విధించి అనేక పంచాయతీలను ఏకగ్రీవంగా గెలుపొందేలా చేశారన్నారు.. ఏకగ్రీవంగా గెలిచిన పంచాయతీలకు జగన్‌మోహన్‌రెడ్డి హామీల వర్షం కురిపించారని, కానీ నేటికీ, ఒక్క హామీ కూడ నెరవేర్చలేదన్నారు.. వైకాపా సర్పంచ్‌లకు ఎదురు ఎవరూ నామినేషన్లు వేయకుండా బెదిరింపులకు పాల్పడి నిరంకుశంగా వైకాపా ప్రభుత్వం వ్యవహరించిందని దుయ్యబట్టారు. కొన్ని పంచాయతీల్లో ఎన్నికలకు అధికారులను అడ్డుపెట్టి ఏకపక్షంఆ వ్యవహరించి ప్రజాస్వామ్యాన్ని మంటగలిపారన్నారు. వైకాపా నిరంకుశ విధానాలను నిలదీసిన ప్రతిపక్ష నాయకులను



చంపటానికి పిల్లసైకోలను జగన్ మోహన్‌రెడ్డి ఉసిగొల్పారన్నారు. జగన్‌రెడ్డి పాలనలో గెలిచిన వైకాపా సర్పం చ్‌లు గ్రామానికి ఏదేదో చేసేద్దాం అని భావించి.. నేడు ఏమీ చేయలేక, గ్రామంలోతలెత్తుకు తిరగలేని పరిస్థితుల్లో ఉన్నారని 'అనగాని' చెప్పారు. సర్పంచ్‌లు వైకాపా నుంచి గెలిచినందుకు గ్రామప్రజల సమక్షంలో చెప్పులతో కొట్టుకుని తమను తాము శిక్షించుకుంటున్నారని తెలిపారు. పారిశుద్ధ్య సిబ్బందికి జీతాలు చెల్లించలేని పరిస్థితుల్లో సర్పంచ్‌లే ఇంటింటికీ వెళ్లి చెత్తసేకరించే పరిస్థితిని జగన్‌మోహన్‌రెడ్డితీసుకొచ్చారన్నారు.. కేంద్ర ప్రభుత్వం 14,15వ ఆర్థిక సంఘం నుంచి ఇచ్చిన నిధులు రూ. 8,600 కోట్లను జగన్‌మోహన్‌రెడ్డి దారిమళ్లించారన్నారు.. పంచాయతీలకు బులుగు రంగులు వేసేందుకు, విదేశాలు వెళ్లేందుకు విలాసవంతమైన విమానాలకోసం నిధులు వెచ్చిస్తున్న జగన్ పంచాయతీలకు మాత్రం నిధులు ఇవ్వకపోవటం దుర్మార్గం అన్నారు.. తాడేపల్లి ప్యాలెస్‌కు రోడ్డు వేసేందుకు ఉన్న శ్రద్ధ పంచాయతీల్లో రోడ్లు వేయటంపై లేదన్నారు.. సర్పంచ్‌లకు జగన్‌రెడ్డి ఇచ్చిన హామీల అమలుపై నోరెత్తిన సర్పంచ్‌లపై వైకాపా నాయకులు నిరంకుశంగా బెదిరింపులకు దిగుతున్నా రన్నారు. తమకు జరిగిన అన్యాయంపై ఎపి సర్పంచ్‌ల సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిలకలపూడి పాపారావు, నరేంద్ర తమ పదవులకు రాజీనామా చేయటం పట్ల తెలుగుదేశం పార్టీ హర్షం వ్యక్తం చేస్తోందన్నారు.. జగన్‌రెడ్డి ఏకపక్ష వైఖరి, నిరంకుశ విధానాలపై సర్పంచ్‌లు తిరుగుబాటు వైకాపా ప్రభుత్వ పతనానికి తొలిమెట్టు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సర్పంచ్‌లు అంతా తమకు జరుగుతున్న అన్యాయంపై జగన్‌రెడ్డిని గళమెత్తి ప్రశ్నించాలని పిలుపునిస్తున్నామని అన్నారు. వైకాపా ప్రభుత్వ నిర్బంధాలు, నిరంకుశ విధా నాలను ఎదిరించి ప్రజాస్వామ్యయుత రాష్ట్రాన్ని నెలకొ ల్పటానికి కంకణబద్ధులు కావాలని కోరుతున్నామని ఎమ్మెల్యే 'అనగాని' పేర్కొన్నారు.

# ఆంధ్రరాష్ట్ర పోరాట స్ఫూర్తితో సాగాలి

**అనంతపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త బ్యూరో :** ఉమ్మడి మద్రాసు నుంచి తెలుగువారు ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం కొనసాగించిన పోరాటస్ఫూర్తితో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి, సామాజిక సాంస్కృతిక వికాసానికై ముందుకు సాగాలని వేమన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురం నగరంలో నిర్వహించిన ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ సమాలోచనలో ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్రాంత ఉపకులపతి ఆచార్య కాడా రామకృష్ణరెడ్డి పేర్కొన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన యస్ యస్‌బిఎన్ కళాశాల కరస్పాండెంట్ పియల్‌యస్ రెడ్డి మాట్లాడుతూ అలనాటి త్యాగ పురుషుల ఆశయాల సాధనకు యువత మహత్తరమైన బాధ్యతతో ముందుకు సాగాలని, సరైన విద్యార్జనే అందుకు సాధనమని తెలిపారు. కార్యక్రమ సమన్వయకర్త ఫౌండేషన్‌కార్యదర్శి డా. అప్పిరెడ్డి హరినాథరెడ్డి మాట్లాడుతూ మద్రాసు నుంచి విడివడిన ఆంధ్ర రాష్ట్రమే నేడు మనుగడలో ఉన్నందున అక్టోబర్ ఒకటవ తేదినే రాష్ట్ర అవతరణ దినంగా ప్రస్తుతం ప్రకటించాలని, ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకు కారణమైన శ్రీభాగ్ ఒప్పందం పరిగణలోకి తీసుకుని రాయలసీమ ప్రాంతంలో అధికార, అభివృద్ధి వికేంద్రీకరణ ఫలాలతోపాటు, సాగునీళ్లు, విద్యా పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. మరోసారి తెలుగుజాతి విడి పోకుండా ఐక్యతతో సాగే పరిస్థి తులు కల్పించాలని సమాలోచనలో సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ సమాలోచనలో భాగగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల సమర్పించి ఆయన త్యాగాన్నికొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు రవీంద్రరాజు, మనోహర్, రాయలసీమ సమితరాజశేఖర్‌రెడ్డి, పాత్రికేయులు వన్నూర్‌సాబ్, కవులు రచయితలు మధురశ్రీ, మౌలాలి, రియాజ్ అహ్మద్, నబిరసూల్, అధ్యాపకులు రసూల్, ఉపాధ్యాయులు లోకన్న, నాగేశ్వరరెడ్డి, అలీల్, అహ్మద్, కృష్ణవేణి పాల్గొన్నారు.



పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# టిడిపి ఆందోళనలను ప్రజలు నవ్వులాటగా తీసుకుంటున్నారు: మాజీ మంత్రి పేర్నినాని

## లంచాలు తిని, కంచాలు మోగిస్తారా!



**విజయవాడ, అక్టోబరు 1, ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు మొక్కుబడిగా నిర్వహించిన కంచాలు, మోత కార్యక్రమం అపహాస్యంగా మారిందని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) వ్యాఖ్యానించారు. అనేక మంది ఈ కార్యక్రమాన్ని వినోదం కోసమన్నట్లుగా కామెంట్లు చేసారన్నారు. వీటిని చూసైనా దొంగతనాన్ని గొప్పగా చిత్రీకరించుకోవాలంటే పరిణామాలు ఎలా బెడిసి కొడతాయో టీడీపీ తెలుసుకోవాలన్నారు. ఈ రాష్ట్ర ప్రజలు, ఆఖరి టీడీపీ కార్యకర్తలు స్కిల్ స్కామర్ అని నమ్ముతున్నారన్నారు. ఆది వారం వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నాని మీడియాతో మాట్లాడుతూ చేసిన పాపాలకు చంద్రబాబు శిక్షఅనుభవించక తప్పదన్నారు. కాపులకు రిజర్వేషన్ ఇస్తామని మోసం చేసిన చంద్రబాబు ఆ అంశంపై ముద్రగడ పద్మనాభం దీక్షకు దిగితే ఆయన్ను, ఆయన కుటుంబాన్ని వేధించిన పెద్దశాడిస్టు చంద్రబాబు అన్నారు. చంద్రబాబు జైలుకేళ్తే టీడీపీ నాయకులు ఎవ్వరికి బాధలేదన్నారు. నిరసన కార్యక్ర మాలను కేవలం రాజకీయ కార్యక్రమాలుగా మాత్రమే చేసారన్నారు. లంచాలు తిని కంచాలు మోగిస్తారాఅన్నారు. చంద్రబాబు జనం సొమ్ము తిన్నారని ప్రజలు భావిస్తున్నారన్నారు. అందుకే నిరసన కార్యక్రమాల్లో ఎవ్వరు పాల్గొనడం లేదనన్నారు. చంద్రబాబుపై పెట్టినవి అక్రమకేసులైతే ఎందుకు న్యాయస్థానాలు అనుకూల తీర్పులు రావడంలేదన్నారు.. అమరావతి స్కాం, ఇన్నర్ రింగ్‌రోడ్డు స్కాంలో భారీగా వెనకేసు కున్నారన్నారు. చంద్రబాబు జైలులో ఉంటే లోకేష్ ఢిల్లీ వెళ్ళిపోయారన్నారు. టీడీపీ కార్యకర్తలు కేసులుపెట్టించుకోవాలని లోకేష్ పిలుపు నిచ్చారన్నారు. చంద్రబాబుపై కేసులుఉంటే లోకేష్‌ఎందుకు లాయర్ల చుట్టూ తిరుగుతున్నారని నాని ప్రశ్నించారు.

## ఓపెన్‌స్కూల్స్‌లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

**విజయవాడ, అక్టోబరు 1, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశలో సార్వత్రిక విద్య పీఠంలో (ఓపెన్‌స్కూల్) ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. 2023-24 విద్యాసంవత్సరానికి గాను ప్రవేశాలకు అనుగుణంగా ఈ నోటిఫికేషన్ జారీ అయింది. ప్రభుత్వం కల్యాణమస్తు, షాదీ తోపాలకు కనీస అర్హతగా 10వ తరగతిని అమలు చేస్తోంది. పలు ప్రభుత్వం ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలకు కనీస అర్హతగా టెన్త్, ఇంటర్‌లను చేసింది. అందువలన ఇటువంటి వారికి అందుబాటులో విధంగా సార్వత్రిక విద్యను గతంలో కన్నా మెరుగ్గా తీసుకుని వచ్చింది. టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలు కల్పిస్తుంది. ఈ కోర్సులకు సంబంధించి టెన్త్‌కు రూ.100 ఇంటర్‌కు రూ.200లు రిజిస్ట్రేషన్ ఫీజుగా నిర్ణయించింది. పదో తరగతి ప్రవేశానికి జనరల్ అభ్యర్థులు రూ.1300లు, మిగతా వారు రూ.900లు, ఇంటర్ ప్రవేశాలకకు జనరల్ కేటగిరి వాళ్ళు రూ.1400లు, మిగతావారు రూ.1100 చెల్లించాల్సి వుంటుంది. ఈ కోర్సులను సంబంధించిన వివరాలను గ్రామ సచివాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, మండల, డివిజన్ విద్యాశాఖాధికారుల కార్యాలయాల వద్ద అందు బాటులో ఉంచుతున్నారు. ఈ కోర్సులకు సంబంధించిన స్టడీ మేటిరియల్, పరీక్షా విధానాలు అడ్మిషన్ల సమయంలో అందజేస్తారు. ఇక ఈ కోర్సులు పూర్తి చేసిన వారు తదనంతరంవిద్యాకోర్సుల చేయడానికి. ఉద్యోగ అవకాశాలు పొందడానికి అర్హులు. సార్వత్రిక విద్యకు సంబందించి అధ్యయన కేంద్రాలు అందుబాటులో ఉంటాయి.



మంచాలమ్మకు మొక్కులు తీర్చుకుంటున్న జడ్జి రాజశేఖరరావు

## రాఘవేంద్రస్వామి సన్నిధిలో ఎపి హైకోర్టు జడ్జి

**మంత్రాలయం, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై ఏపి హైకోర్టు జడ్జి రాజశేఖర్‌రావు ఆదివారం మంత్రాలయం విచ్చేశారు. వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ వేణుగోపాల్‌రాజు తదితరులు ఉన్నారు.



శాన్‌ఫ్రాన్సికోలో ఎన్నారై టిడిపి, జనసేన ఆధ్వర్యంలో 'ఛలో ఇండియన్ కాన్సులేట్' నిర్వహించిన చిత్రం

## అమెరికాలో ఎన్నారై టిడిపి-జనసేన ఆధ్వర్యంలో

# 'ఛలో ఇండియన్ కాన్సులేట్'

## చంద్రబాబు అరెస్టుపై ఖండన

## డిప్యూటీ కాన్సల్ జనరల్ ఆఫ్ ఇండియా, శాన్‌ఫ్రాన్సిస్కోకు వినతి

**అమరావతి, అక్టోబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధ్యక్షుడు, ఎపి మాజీ సిఎం చంద్రబాబునాయుడు అరెస్టును వ్యతిరేకిస్తూ ఇరు తెలుగు రాష్ట్రాలతోపాటు ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు జరుగతున్న సంగతి తెలిసిందే. తాజాగా అమెరికాలో ఎన్నారై టిడిపి-జనసేన ఆధ్వర్యంలో ఛలో ఇండియన్ కాన్సులేట్' కార్యక్రమాన్ని నిర్వహించారు. బే ఏరియాలోని ఎన్నారైలు డిప్యూటీ కౌన్సుల్ జనరల్ ఆఫ్ ఇండియా శాన్‌ఫ్రాన్సిసోకు వినతి పత్రం అందజేశారు.. అమెరికాలోని పలు ప్రాంతాల్లో ఎన్నారైలు పలు రకాలుగా నిరసనలు వ్యక్తం చేవారు. ఇక టిడిపితో జనసేన కూడ పొత్తుపెట్టుకోవటంతో తెలుగు తమ్ముళ్లకు జనసైనికులు కూడ తోడై నిరసనలు చేస్తున్నారు.. ఈ నేపథ్యంలోనే అమెరికాలో ఎన్నారై టిడిపి-జనసేన సంయుక్తంగా ఛలో ఇండియన్ కాన్సులేట్, శాన్ ఫ్రాన్సిస్క కార్యక్రమాన్ని నిర్వహించాయి.. ఈసందర్భంగా ఎన్నారైలు అందజేసిన వినతిపత్రాన్ని భారత ప్రభుత్వానికి, హోంశాఖా మంత్రికి పంపుతానని డిప్యూటీ కాన్సుల్ తెలిపారు. ఈవారం నిరసనల్లో భాగంగా ఎన్నారై టిడిపి, జనసేన సంయుక్తంగా ఈ కార్యక్రమానికి పిలుపునిచ్చాయి. ఎన్నారై టిడిపి, ఎన్నారై జనసేన నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. 'వి స్టాండ్ విత్ సిబిఎన్' అంటూ నినాదాలు చేశారు. 'చంద్రబాబుకు మద్దతుగా ఆంధ్రాకు తరలిరావటానికి సంసిద్ధులమవుతున్నాం: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎపి మాజీ మంత్రి, ఎమ్మెల్సీ నారా లోకేష్ పిలుపు మేరకు ఆదివారం వెరిబీ, మెల్బోర్న్ లో టిడిపి నాయకులు, కార్యకర్తలు మెల్బోర్న్‌లో ఎన్నారై లగడపాటి సుబ్బారావు, చంద్రబాబు అభిమానులు సుమారు 10 నిముషాలపాటు విపరీతంగా శబ్దాలు చేస్తూ విజిల్స్ వేస్తూ చంద్రబాబు అరెస్టును ఖండించారు. జైలులో ఉన్న చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తమతమ విధులను పక్కనపెట్టి చంద్రబాబుకు మద్దతుగా ఆంధ్రాకు తరలిరావటానికి సంసిద్ధులమవుతున్నామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

వార్త

అసహ్యకర విషయాలను అద్భుతరీతిలో వివరించగలగడమే రాజనీతిశాస్త్రం.

-ఐజక్ గోల్డ్‌బర్గ్

# మాటల్లోనే 'గాంధీయిజం'!

'కరంచంద్ నేడుండినా ఈ నిషా బంద్ కాకుండేనా' అన్నాడో కవి. నిజమే గాంధీ మహాత్ముడు నేడు ఉండిఉంటే ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యం ఇలా ఏరులై పారి ఉండేదా అని అందరిని వేధిస్తున్న ప్రశ్న. సోమవారం అక్టోబరు రెండున దేశవ్యాప్తంగా గాంధీమహాత్ముని జయంతి జరుపుకుంటారు. ఛోటా నాయకుల నుంచి దేశ నాయకుల వరకు ఢిల్లీ, నుంచి గల్లీ వరకు ఎవరి స్థాయిలో వారు శ్రద్ధాంజలి ఘటిస్తుంటారు. ఆయన చూపే మార్గంలో నడవాలని దేశ ప్రజలకు పిలుపునిస్తారు. ఢిల్లీ మహాత్ముని సమాధి వద్దకు ప్రధాన మంత్రి, మంత్రులు, మాజీ మంత్రులు, ప్రతిపక్షనేతలు ఒకరేమిటి అందరూ వెళ్లి మహాత్ముని స్మరించుకొని శ్రద్ధాంజలి ఘటిస్తారు. హైదరాబాద్‌లో బాపూఘాట్‌కు పోయి రాష్ట్ర నాయకులు ఇదే కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహిస్తారు. ఆయనే తమకు ఆదర్శమని, ఆయన చూపిన మార్గంలో నడుస్తున్నామని ప్రజలు ఆ మార్గంలోనే నడవాలని పిలుపునిస్తారు. ఈ ఒక్కరోజు మద్యం సేవించమని ప్రతిజ్ఞ చేసే నేతలు కూడా లేకపోలేదు. దీన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తూనే ఉన్నాం. ఏదిఏమైనా దేశవ్యాప్తంగా ఒకటి, రెండు రాష్ట్రాలు తప్ప మద్యం విషయంలో మహాత్ముడు ఏం చెప్పాడు, ఏం చేస్తున్నారు? విధానాలు ఎలా రూపొందిస్తున్నారు? ఎలా అమలు చేస్తున్నారో ఒక్కసారి మననం చేసుకుంటే మన నేతల మనసులకే తెలుస్తుంది వాస్తవాలు ఏమిటో. నిజానికి మహాత్ముడు భారత ప్రజలకు అందించిన అమృత సందేశం మద్యనిషేధం. ఆనాడు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిందేకాదు ఇతర పార్టీలు కూడా మద్యపానాన్ని దేశం నుంచి పారద్రోలాలనేదే సిద్ధాంతం, నినాదం. ప్రధానంగా అఖిలభారత కాంగ్రెస్ సమావేశంలో ఆమేరకు ఎన్నో తీర్మానాలు కూడా చేశారు. మద్యానికి బానిసలై, అనారోగ్యంపాలై కుటుంబాలు కుటుంబాలే రోడ్డునపడుతుండడంతో ఆనాడే ఆవేదన చెందిన మహాత్ముడు స్వతంత్ర భారతావని నుండి మద్యాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ కలలకు అనుగుణంగా స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 1947 అక్టోబరు ఒకటో తేదీ నుంచి అప్పటి మద్రాసు ప్రభుత్వం మద్యనిషేధాన్ని విధించింది. అందులో భాగంగా ఉన్న ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో దీన్ని అమలు చేశారు. ముఖ్యంగా మద్యపానం వల్ల జరిగే కష్టనష్టాల గురించి ప్రజలకు వివరించి చెప్పడంలోనూ, మరొకపక్క అక్రమంగా మద్యం తయారుచేసేవారిపై ఉక్కుపాదం మోపడంలో ఆనాటి పాలకులు సమర్థవంతంగా వ్యవహరించారు. అప్పట్లో తాగుబోతులు అంటేనే సమాజంలో ఏమాత్రం గౌరవభావాలు ఉండకపోయేవి. ఎక్కడో రహస్యంగా మద్యం సేవించాలనున్నా, తాగి పదిమంది లోకి రావాలనుకున్నా భయపడేవారు. తాగు బోతులు అంటే ప్రజల్లో ఒకరకమైన హేయభావం ఉండేది. వారిని సామాజికంగా బహిష్కరించే స్థాయికి ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ఆనాటి పాలకులు విజయం సాధించారనే చెప్పొచ్చు. తాగుబోతులైన యువకులకు పెండ్లి కావడం కూడా కష్టతరమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయంటే ఆనాటి స్వచ్ఛంద సంస్థలు, పాలకులు, రాజకీయ పార్టీలు ఎంత త్రికరణశుద్ధిగా పనిచేశారో అర్థం చేసుకోవచ్చు. కానీ మారిన పరిస్థితులు, కలుషితమైన రాజకీయాలు 1960 ప్రాంతంలో నిషేధాన్ని అమలు చేయడం కష్టతరంగా మారింది. మద్య నిషేధం వల్ల ఎంతో ఆదాయం కోల్పోతున్నామనే వాదనను లేవదీశారు. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతంలో నిషేధం అమలులో లేకపోవడం వల్ల ఆదాయం అప్పట్లోనే యాభైకోట్ల రూపాయలకుపైగా ఉండడం, ఒకే రాష్ట్రంలో ఒకదగ్గర నిషేధం, మరొకచోట నిషేధం లేకపోవడం వంటి కారణాలు ఎన్నో తర్జనభర్జనల అనంతరం 1969 ప్రాంతంలో నిషేధానికి స్వస్తిపలికారు. దీంతో ఆనాడు రాష్ట్రప్రభుత్వం మద్యం ద్వారా వంద కోట్లకుపైగా ఆదాయాన్ని పెంచుకోగలిగింది. ఇక అంచెలం చెలుగా పెరుగుతూ ఇప్పుడు వేలాది కోట్లకు చేరుకున్నది. అన్నింటికంటే సులభ ఆదాయమార్గంగా పరిణమించింది. ఎన్నికల్లో కూడా ఇది కీలకమైపోయింది. నియోజకవర్గాల్లో ఎన్ని మంచిపనులు చేసినా, ఎంత డబ్బు వెదజల్లినా సారా, మద్యం పంచకపోతే గెలుపు అసాధ్యమనే పరిస్థితులు నెలకొన్నాయి. ఒకదశలో రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి మద్యం సిండికేట్లు పెరిగిపోయాయి. ఆ తర్వాత నెల్లూరు జిల్లాలో 1990లో బాధిత కుటుంబాలకు చెందిన మహిళలు ఉద్యమించడం వీరికితోడు కొందరు అధికారులు ఆనాడు కీలకబాధ్యతల్లో ఉన్న గవర్నర్ ఆయన సతీమణి లాంటి వారు కూడా మద్యానికి వ్యతిరేకంగా గళంవిప్పారు. తీవ్రతను గ్రహించిన ఆనాటి ముఖ్యమంత్రి విజయభాస్కర్‌రెడ్డి 1994ఏప్రిల్ 1 నుండి సారాను నిషేధించి పాక్షికంగా మద్యానికి అనుమతులు ఇచ్చారు. ఆతర్వాత ఎన్నికల నినాదంగా మార్చుకున్న ఎన్టీఆర్ సంపూర్ణ మద్యనిషేధానికి శ్రీకారం చుట్టారు. ఇక దశలవారీగా తగ్గిస్తామని ఆ తర్వాత నేతలు హామీలిచ్చారు. తగ్గించడం అటుంచి దశలవారీగా పెంచుకుంటూపోతూనే ఉన్నారు. మద్యాదాయమే మహాప్రసాదంగా మారిపోయింది. మద్యం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. పెరుగుతున్నరోడ్డు ప్రమాదాల్లో యేటా వేలాది మంది అసువులు బాస్తున్న విషయం తెలియంది కాదు. ఆదాయం పెరుగుతున్న మాట వాస్తవమే కావచ్చు. సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్న మాట వాస్తవమే. కానీ ఎన్ని కుటుంబాలు ఈ మద్యం రక్కసి కోరల్లో చిక్కుకొని చితికిపోతున్నాయో ఒక్కసారి ఆలోచించాలి.

> రాజనీతిజ్ఞుడు తాను ప్రభుత్వానికి చెందిన వాడనని అనుకుంటే రాజకీయవేత్త ప్రభుత్వమే తనది అని అనుకుంటాడు.



డబ్ల్యు.ఆర్. ఆల్జర్

> కవి బాధ్యత జాతిని గురించి పరిశీలించడమే కాని, వ్యక్తిని గురించి ఆలోచించడం కాదు.



శామ్యూల్ జాన్సన్


# గాంధీజీ మార్గం ఆచరణీయం

**మనదేశం అన్ని రంగాల్లో చిన్నదేశాల కన్నా వెనుకబడిపోతుంది. ఎందరో సమరయోధుల బలిదానాలతో ఒనగూడిన స్వాతంత్ర్య ఫలాలను విశాల ప్రజానీకానికి చేరవేయడంలో, వారి ఆకాంక్షలను నెరవేర్చడంలో పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. గాంధీజీ కలలు గన్న స్వతంత్ర్యం కేవలం రాజకీయమైనది కాదు. కొత్త భావాలతో సరికొత్త సమసమాజాన్ని సృష్టించాలనుకున్నాడు.ఆ మహనీయుడి ఆత్మవిశ్వాసంతో కూడిన శాంతిమార్గంలో ఈ జగత్తును పూర్ణత్వం వైపు నడిపించాలన్న సందేశస్ఫూర్తితో నేటిపార్టీలు పాలనావిధానా లు అమలుచేస్తూ,శాంతిసౌభాగ్యాలతో కూడిన సమసమాజంస్థాపిం చినప్పుడే వారికినిజమైన నివాళులు అర్పించినవారవుతారు.**



మేకిరి దామోదర్

ప్రపంచాన్ని అత్యంత ప్రభావితం చేసే పేరు ప్రఖ్యాతులు ఆర్జించాడు మహాత్మా గాంధీ. ఇదంతా అధికారంతోనో, ఆస్తిపాస్తులతోనో కాదు. కేవలం తాను నమ్మిన సత్యం, అహింస, సహాయ నిరాకరణ, శాంతిమార్గం ద్వారా భారతదేశానికి బ్రిటిష్ వలసవాదుల నుంచి విముక్తి కల్పించి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు సాధించి పెట్టిన మహనీయుడు. మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ 1869 అక్టోబరు 2న గుజరాత్‌లోని పోరుబందర్లో జన్మించారు. వీరి తల్లిదండ్రులు కరంచంద్ గాంధీ, పుత్లీబాయ్. గాంధీజీ భార్య కస్తూరిబా. 'నాలో ఏదన్నా పవిత్రత ఉందంటే దానికి కారణం మా అమ్మనే' అన్నాడు గాంధీ. ప్రేమ నిస్వార్థం, త్యాగం వంటి సుగుణాలను గాంధీజీ తన తల్లి నుండి పుణికి పుచ్చుకున్నాడు. వీరు బాల్యంలో రెండు నాటకాలు చూసినందువల్ల వాటి గాఢమైన ప్రభావం వీరిపై పడింది. వృద్ధులైన తల్లిదండ్రులను కావడిలో మోసిన శ్రవణుని భక్తి, సత్యాన్ని రక్షించేందుకు హరిశ్చంద్రుడు పడిన ఎన్నోకష్టాలు గాంధీజీ సున్నితమైన మనసును ప్రభావితం చేశాయి. ప్రాథమిక, మాధ్యమిక విద్యలో గాంధీజీ సాధారణ విద్యార్థి. వీరిలో విశేష గుణాలేమీ లేవు. 13వ యేటనే వీరికి బాల్య వివాహం కస్తూరిబాతో జరిగింది. ఆ తర్వాత చాలా సంపన్న కుటుంబాల పిల్లల్లాగా గాంధీజీ ఇంగ్లాండ్ వెళ్లి బారిష్టర్ చదివినారు. రెండు దశాబ్దాలకుపైగా అక్కడే ఉండిపోయారు. ఓ కంపెనీలో లాయర్ ఉద్యోగం కోసం దక్షిణాఫ్రికాకు వెళ్లాడు. అక్కడి ప్రవాస భారతీయుల హక్కుల కోసం, జాతి వివక్షపై పోరాడినాడు. స్వయంగా వర్ణ వివక్షను ఎదుర్కొని రైలుబోగి నుండి నెట్టి వేయబడిన గాంధీని స్వదేశానికి గోఖలే రప్పించారు. ఆ అవమాన భారం జాతీయ ఉద్యమస్ఫూర్తిని రగిల్చినది. భారత జాతి వీరికి ఘనస్వాగతం పలికింది. దాదాభాయి నౌరోజీ, గోపాలకృష్ణ గోఖలే, తిలక్ తదితరులు గాంధీ కన్నా వయసులో పెద్దవారు. వీరు తమదైన శైలిలో పరాయి పాలనపై స్వతంత్ర ఉద్యమాన్ని నడుపుతున్నారు. అయినా ఉద్యమ సారథ్యం గాంధీకి అప్పగించారు. నెహ్రూ, పటేల్, సరోజినీ, సుభాష్, భగత్, మౌలానా, అంబేద్కర్, లాల్‌బహుదూర్ శాస్త్రి తదితరులు ఈయన కన్నచిన్నవారు. ఉద్యమాలలో అతివాద, మితవాద ధోరణుల భిన్న భావజాలాలను, రెండు తరాలను కలుపుకొనిపోయే మార్గ నిర్దేశకత్వంతో తనవైపునకు తిప్పుకొని ఆత్మవిశ్వాసంతో తను నమ్మిన సిద్ధాంతాలతో గాంధీజీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లినారు. బానిసత్వాన్ని నిరసిస్తూ దేశమంతా పర్యటించి ప్రజల కష్టాలను చూసి చలించిపోయారు. తిండి, బట్ట, గూడు లేని తీరుకు చలించి అర్ధనగ్నంగా వస్త్రాలను ధరించాడు. అహింసనే ఆయుధంగా ఎంచుకొని స్వతంత్ర పోరాటాన్ని సాగించారు. దేశభక్తి జీవితం కంటే గొప్పది మానవత్వం, దేశభక్తి కంటే గొప్పదని భావించి మానవతా వాదంతో ముందుకు సాగినారు. చంపారన్‌లో రైతులకు అండగా నిలిచి రైతు బాంధవుడుగా విజయం సాధించారు. మనిషి ప్రాథమిక అవసరాలు అయిన తిండి, గూడు, గుడ్డ లేకుండా ప్రజలను బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా నడిపించడం సాధ్యంకాదని గ్రహించాడు. స్పష్టత, వనరులను సమకూర్చుకొని స్వపక్షంతోపాటు ప్రత్యర్థుల బలాబలాలు బేరీజు వేసుకుని వాస్తవ దృక్కోణంతో క్షేత్రస్థాయి నుంచి స్వాతంత్ర్యఉద్యమాన్ని సత్యం, అహింస పునాదులపై నిర్మించుకుంటూ ముందుకు సాగినారు. సత్యాగ్రహ ఆయుధంతో రౌలత్ చట్టంపై పోరాడి భారత జాతిని కార్యోన్ముఖులను చేసిన ధీశాలి. ఉప్పుపై పన్నుతో నిప్పులు చెరిగిన మహాత్ముడు దండియాత్రకు పూనుకున్నాడు.



నేడు మహాత్మాగాంధీ జయంతి

గాంధీ అడుగులో అడుగులు కలిపి దేశం మొత్తం 24 రోజుల పాటు సాగించిన పోరాటయాత్రను ప్రపంచ వ్యాప్తంగా 1350 పత్రికలు ప్రచురించాయి. ఈ సత్యాగ్రహాన్ని ప్రజలహక్కు సాధనకు ఒక మైలురాయిగా అభివర్ణిస్తూ ఆ పత్రికలు కీర్తించాయి. ప్రపంచం మొత్తం దృష్టిపడేలా ఈ సత్యాగ్రహం పనిచేసింది. దేశ ప్రజలందరిని స్వాతంత్ర్య పోరాటంలోకి నడిపించాడు. క్విట్ఇండియా అంటూ తెల్లదొరలపై 'లాంగ్‌మార్చ్' నిర్వహించి, వాడవాడలా స్వాతంత్ర్య కాంక్షను ఉద్ధృతపరిచిన కర్మయోగిగా కీర్తించబడినాడు. ఆంగ్లేయులారా భారత్ వదలండి అనేది నినాదం అయింది. భారత జాతికి గాంధీజీ 'కరో యా మరో' (చేయి లేదా చావు) సందేశమిచ్చి ఉత్తేజపరిచాడు. ఈ ఆందోళన పూర్తిగా అహింసా మార్గంలో సాగాలని ఆశించాడుగాంధీ. కానీ అలా జరగలేదు. దేశంలో స్వాతంత్ర్య భావన ఉప్పెనలా ఎగిసిపడడంతో వేలాదిగా ప్రజలు బందీలయ్యారు. తుపాకి తూటాలకు బలయ్యారు. లాఠీ దెబ్బలు తిన్నారు. ఇలా బాపూజీ ఆశయాలకు ప్రభావితమైన భరత జాతి యావత్ పరిపూర్ణమైన విశ్వాసంతో ఆయన అడుగుజాడల్లో నడిచి స్వాతంత్ర్య సముపార్జనలో భాగస్వామ్యం కాగలిగింది. భిన్న భావాల సమూహాలు, విభిన్న పరిస్థితులు, అసమానతలు, మత విద్వేషాలు ఉన్న పరిస్థితుల్లో భరతజాతిని ఒక్కతాటిపై నడిపించడం సామాన్యమైన విషయం కాదు. స్వాతంత్ర్య పోరాటంలో గడ్డిపోచలు పేని గట్టి ఏనుగునే బంధించినట్లు బ్రిటిష్ మత్తగజాలను అహింస అనే ఆయుధంతో బాపు ఎక్కడో ఒకమూలనపిలుపునిస్తే, దేశం నలుమూలలా ఆసేతు హిమాచలం భరతజాతి హోరెత్తి పోరాడినారు. అది ఆయన సంఘటిత శక్తికి నిదర్శనం. ఢిల్లీలో గాంధీజీ నిరాహార దీక్షకు కూర్చుంటే గల్లీలోని వారందరూ అన్నం ముట్టుకోలేదు. 'గాంధీ మార్గం' అనేది నాలుగు అక్షరాల పదం కాదు. అక్షరాల అగ్నిపథం. నమ్మిన సిద్ధాంతం పట్ల నిబద్ధతే ఆయనను మహాత్ముణ్ని చేసింది. సూర్యుడు అస్తమించని బ్రిటిష్ రాజ్యమని బీరాలు పలికిన వారికి పడమట దారిచూపిన దృఢసంకల్పం గాంధీజీది. ఆ సంకల్ప స్ఫూర్తితో, ఆత్మవిశ్వాసంతో తరతరాల భరత జాతి నరకయాతనను తీర్చినారు. భరతమాత తలరాతను మార్చి విధాతగా వెలుగొందాడు. భారతదేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు సిద్ధించిన అనంతరం కూడా ఎటువంటి పదవులను ఆశించలేదు. భారత జాతిపిత'గా పిలుస్తారు. ఆయన చివరకు గాడ్సే చేతిలో 1948 జనవరి 20న నేలకొరిగారు. సత్యశోధన ఆత్మకథతో తన జీవితం తెరిచిన పుస్తకం అని ప్రపంచం ముందు ఉంచారు. తన జీవితంలో మొత్తంగా 2,338 రోజులు అంటే ఆరు సంవత్సరాల నాలుగు నెలలు జాతి బానిసత్వ విముక్తి కోసం జైలుజీవితం గడిపారు. మార్టిన్‌లూథర్, నెల్సన్ మండేలా, దలైలామా, ఒబామా ఇలా పలువురికి ఆయన మార్గదర్శి. 'ఇలాంటి వ్యక్తి ఈ భూమండలంపై మన మధ్య నడయాడాడంటే భావితరాలు నమ్మవు' అని ఐన్‌స్టీన్ అన్నారు. వీరికి 11భాషల్లో అద్భుత ప్రతిభ ఉంది. గాంధీగారి బొమ్మతో ప్రపంచవ్యాప్తంగా 80 దేశాలో 250 స్టాంపులు ఉన్నాయి. 70కిపైగా దేశాలలో ఆయన విగ్రహాలు ఉన్నాయి. మన దేశంలో 75ఏళ్ల స్వాతంత్ర్య వజ్రోత్సవాలను జరుపుకున్నాం. నాటి సంఘటనలను వారి, త్యాగాలను స్మరించుకోవడం అభినందనీయమే. కానీ ప్రపంచ దేశాలను ప్రభావితం చేసిన గాంధీజీ మార్గాన్ని ఆచరించడంలో మన పాలకులు, పాలితుల్లోస్ఫూర్తికొరవడుతుంది. నేడు దేశంలోని తాజా పరిస్థితులు. నాడు మన మహాత్ముడు అర్ధరాత్రి మగువ నడిస్తే, అదే స్వాతంత్ర్యం అన్నాడు. నేడు నవ భారతంలో పట్టపగలే మగువను నగ్నంగా నడిపిస్తున్న ఉదంతాలు చూస్తుంటే మీరు చెప్పిన మూడు కోతుల నీతికథ వీరి వికృత చేష్టల ముందు చిన్నబోతుంది.. అర్ధరాత్రే కాదు కదా! పట్టపగలే మగువే కాదు మాన్యులు కూడా బాట నడవరు పూట గడవదు భద్రత లేకుండా! అని సగటు భారతీయుడు ఆవేదన చెందుతున్నాడు. దీనిని సమిష్టి బాధ్యతతో నిర్మూలించుకోవాల్సి ఉంది. ప్రజలందరికీ సమాన స్వేచ్ఛ, బలవంతులకు, బలహీనులకు సమాన అవకాశాలు ఉండడం లేదు. జాతి నేతలు కాంక్షించినట్లు స్వేచ్ఛా, స్వాతంత్ర్య ఫలాలు సామాన్యులకు అందివచ్చాయా అంటే? లేనే లేదు. ప్రజాస్వామ్యంలో ప్రజల భాగస్వామ్యం వర్ధిల్లుతుందాఅంటే? కానేకాదు. ఆదాయంలో అసమానతలు ఆకాశాన్నంటుతున్నాయి. మనదేశం అన్ని రంగాల్లో చిన్నదేశాల కన్నా వెనుకబడిపోతుంది. ఎందరో సమరయోధుల బలిదానాలతో ఒనగూడిన స్వాతంత్ర్య ఫలాలను విశాల ప్రజానీకానికి చేరవేయడంలో, వారి ఆకాంక్షలను నెరవేర్చడంలో పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. గాంధీజీ కలలు గన్న స్వతంత్ర్యం కేవలం రాజకీయమైనది కాదు. కొత్త భావాలతో సరికొత్త సమసమాజాన్ని సృష్టించాలనుకున్నాడు. ఆ మహనీయుడి ఆత్మవిశ్వాసంతో కూడిన శాంతిమార్గంలో ఈ జగత్తును పూర్ణత్వం వైపు నడిపించాలన్న సందేశస్ఫూర్తితో నేటిపార్టీలు పాలనావిధానాలు అమలుచేస్తూ, శాంతిసౌభాగ్యాలతో కూడిన సమసమాజంస్థాపించినప్పుడే వారికినిజమైన నివాళులు అర్పించినవారవుతారు. ●

# కౌలు రైతులకు భద్రత కల్పించాలి



తండ ప్రభాకర్ గౌడ్

వ్యవసాయం కౌలు రైతు పాలిట శాపంగా తయారైంది. ఒకవైపు అనావృష్టి మరోవైపు అతివృష్టి. కౌలు రైతుల కష్టాన్ని కన్నీటిపాలు చేస్తోంది. సాగు బడికి ఎలాంటి ప్రభుత్వాల సాయం లేకున్నా అప్పోసప్పో చేసి పంట సాగుచేసి ఎదుగుతున్న దశలో వరదలు, ప్రకృతి విపత్తులు రైతుల ఆశలను ఆవిరి చేస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో పంటలు నీట మునగడం, నేలలు కోతకు గురవటం, మళ్లీ సాగు చేయడానికి పెట్టుబడి లేకపోవడంవల్ల కౌలు రైతు నిరాశ చెందుతున్నాడు. సకాలంలో ప్రభుత్వాల సాయం అందకపోతే కౌలు రైతు పరిస్థితి ప్రమాదంలో పడుతుంది. దేశంలోనూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ వ్యవసాయ ఉత్పత్తిలో కౌలు రైతులు కీలక పాత్ర వహిస్తున్నారు. భూ యజమాని నుండి భూమిని ఒప్పందం ప్రకారం సాగుకు తీసుకొని సొంతపెట్టుబడితో రిస్క్‌తో కౌలు రైతులు సాగు చేస్తున్నారు. ఒక అంచనా ప్రకారం భారతదేశంలోని రైతులలో 20శాతం మంది కౌలు రైతులే. ఆంధ్రప్రదేశ్‌లో 24 లక్షల మంది, తెలంగాణలో 22 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. కౌలుదారుల రక్షణ చట్టం1950, లైసెన్సుడ్ సాగుదారులచట్టం 2011 కౌలుదారుల రక్షణకై అనేకచర్యలు సూచించినా అవేవీ వీరి బాధలను దూరం చేయలేకపోతున్నాయి. కౌలు రైతులలో మూడు వంతులలో రెండువంతులు ఉండే వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాల, రైతులు తగినంత పెట్టుబడి సాయంలేక వరుణుడి కరుణాకటాక్షాలపై ఆధారపడి సాగు చేస్తూ పత్తి, మిర్చి, వరి, మొక్కజొన్న లాంటి పంటలను అధికంగాసాగు చేస్తున్నారు. ఎన్నోఏళ్లుగా సాగుచేస్తున్న కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందడం లేదు. భూ సమస్యలు పెరిగినా నేటి పరిస్థితుల్లో యజమానులు రాతపూర్వక అగ్రిమెంటులు లేకుండా జాగ్రత్త పడుతూ కొద్ది సంవత్సరాలకే మరొకరికి కౌలుకిస్తూకౌలు రేట్లు పెంచుతున్నారు. సాగుదారులుగా ఎలాంటి పత్రాలు లేకపోవడం వల్ల బ్యాంకులనుండి రుణాలు, పంట నష్టపరిహారం, సబ్సిడీలు లాంటివి కౌలు రైతులకు అందడంలేదు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్రాలు అందిస్తున్న పంటసాయం నేరుగా భూ యజమానులకే అందుతుండడం వల్ల కౌలుదారులు నిస్సహాయులుఅవుతున్నారు. పెట్టుబడి కోసం ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు, విత్తన కంపెనీలు, ఎరువులు, పురుగుమందుల దుకాణా యజమానులనాశ్రయించి నష్టపోతున్నారు. నకిలీ విత్తనాలు, ప్రకృతి విపత్తులు వీరిని దారుణంగా దెబ్బతీస్తున్నాయి. అరకొరగా ప్రభుత్వం అందించే పంట నష్టపరిహారం వీరికి అందడంలేదు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను విక్రయించే సమయంలో కొనేవారు లేకపోవడం, తక్కువ మద్దతు ధర, అకాల వర్షాలకు ధాన్యం తడిసి మొలకెత్తడం, కాటాలో మోసం, ఆలస్యంగా డబ్బులు ఇవ్వడం వంటి సమస్యలు వల్ల కౌలు రైతులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. ఒకసారి కౌలు ధారయితే ఇక జీవితాంతం కౌలుదారే అన్నమాట నిజమయ్యేలా పరిస్థితులు నేడు దాపురిస్తున్నాయి. వ్యవసాయం లాభసాటిగా లేక కౌలురైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. కౌలు రేట్లు తరి భూమికి 25వేల రూపాయలు, కుష్కి పది నుండి 20వేల రూపాయలు చేరుకోవడం, కౌలు భూమి కోసం పోటీ పెరగడం, ప్రకృతి వైపరీత్యాలు, నకిలీ ఎరువులు, నకిలీ విత్తనాల సమస్య, వయస్సు భారం, కోతుల బెడత తదితర కారణాలవల్ల వీరికి అవస్థలు తప్పడం లేదు. కౌలుదారుల రక్షణకై ప్రభుత్వాలు ఇప్పటికైనా పటిష్టకార్యాచరణ రూపొందించాలి. సమగ్ర క్షేత్రస్థాయి పంటల సర్వే చేసి కౌలురైతుల వివరాలు సేకరించి ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదుచేయాలి. దీని ఆధారంగా వ్యవసాయ అధికారులు తహసిల్దార్లు, పరిశీలించి, రైతు గుర్తింపు కార్డులు జారీచేయాలి. ఈ కార్డు ఆధారంగా రైతుబంధు, కిసాన్ సమ్మాన్, రైతు భరోసాలాంటి పంట సాయం పథకాలను కౌలుదారులకు ఇవ్వాలి. ప్రతి సంవత్సరం ఈ వివరాలను అప్డేట్ చేస్తూ ప్రకృతి విపత్తులు సంభవించిన పక్షంలో పంట నష్టపరిహారం వీరికే నేరుగా అందేలా చేయాలి. కౌలు కార్డు ఆధారంగా బ్యాంకులు, సహకార పరపతి సంఘాల ద్వారా పంట రుణాలు ఇవ్వాలి. కౌలుదారులు మరణిస్తే ఐదు లక్షల బీమా చెల్లించాలి. పంటల బీమా వర్తింపచేస్తూ మద్దతు ధరకు కౌలు రైతు ధాన్యం విక్రయించుకునే అవకాశం కల్పించాలి. కౌలుదారులను ఐదు సంవత్సరాలకు ముందే తొలగించే భూ యజమానులపై తహసీల్దారులు తగిన చర్యలు తీసుకోవాలి. చట్టం ప్రకారం కౌలుకి ఇవ్వడం నిషేధం అన్న విషయాన్ని భూ యజమానులకు తెలియపరిచి ప్రభుత్వం నిర్ణయించిన కౌలు పరిమితినిధాటి అధిక కౌలు వసూలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. కౌలు అగ్రిమెంట్లు తప్పనిసరిగా రిజిస్టర్ చేసేలా ఒక పోర్టల్ రూపొందించి అవగాహన కల్పించాలి. దున్నేవాడిదే భూమి అన్న చట్టం స్ఫూర్తి అమలు కాకపోయినా కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా ప్రభుత్వాలు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలి. ●

# ప్రజావాక్కు



## మౌలిక రంగాలపై దృష్టిసారించాలి

దేశ అభివృద్ధికి కీలకమైన మౌలిక రంగాలు క్రమంగా మందగించాయి. ముఖ్యంగా ముడి చమురు, సహజవాయువు, విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడంతో 2023 మే నెలలో 8 కీలక మౌలిక రంగాల వృద్ధిరేటు 4.3 శాతానికి దిగజారింది. 2022 సంవత్సరంలో జూన్ నెలలో ఇవి 19.3 శాతం వృద్ధి కనపరిచాయి. 2023మే నెలలో కూడా వృద్ధిరేటు 4.3 శాతానికి మాత్రమే పరిమితమైంది. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం మే, ఏప్రిల్ నెలలో, గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే, వృద్ధిరేటు 14.3శాతం నుండి 4.3 శాతానికి పరిమితమైంది. మే నెలలో క్రూడాయిల్ ఉత్పత్తి 1.9 శాతం తగ్గింది. అలాగే విదేశీ నిల్వలు కూడా మళ్లీ కరిగిపోయాయి.

-కె. రామ్ కిశోర్, వరంగల్

## బీటీ రోడ్లు నిర్మించాలి

యాదాద్రి జిల్లా రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామం నుంచి నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి (జాతీయ రహదారి-65) వరకు రెండు దశాబ్దాల క్రితం బీటీ రోడ్డు నిర్మించారు. పదేళ్ల క్రితం నుంచి పూర్తిగా ఈ రోడ్డు ధ్వంసమై, కంకర తేలి ప్రయాణాలకు ఇబ్బందిగా మారింది. ఈ దారిలోదాదాపు 8గ్రామాల ప్రజలు హైదరాబాద్, చౌటుప్పల్‌కు వెళ్లడానికి అనుకూల మార్గంగా ఉంది. అంతేకాకుండా చుట్టుపక్కల కర్మాగారాల్లో, జిఎంఆర్ టోల్‌గేట్ పంతంగి వద్ద పనిచేయడానికికార్మికులు ఎంతోమంది వెళ్తుంటారు. ఈ రోడ్డులో ఒకానొక సమయంలో ప్రయాణం చేస్తున్నప్పుడు ద్విచక్ర వాహనదారులు కిందపడి తీవ్రగాయాలైన సందర్భాలూ ఉన్నాయి. రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం గత యేడాది రూ.1.46 కోట్ల నిధులు మంజూరు చేసింది. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎన్నిసార్లు అడిగినా సమస్యను తీర్చడం లేదు.

-టి. గణేష్, యాదాద్రిజిల్లా

## ధరలు పెంచడమే అభివృద్ధా?

రైతులు పండించిన పంటలు వడగళ్ల వానతో నష్టం జరిగితే మేమున్నామని ముందుకువచ్చి గిట్టుబాటు ధరలకు ప్రభుత్వమే కొనప్పుడు పప్పు దినుసులు వేరుశనగనూనె మొదలైన నిత్యావసర వస్తువుల ధరలుఎందుకు పెరుగుతున్నాయి. ఉత్పత్తి తగ్గి దిగుబడి లేకుండాపోయినప్పుడే వాటికి ధరలు పెరుగుతాయి. అటువంటి సమయంలో అవసరమైన నిత్యావసర పంటలను ప్రభుత్వం ఎందుకు ప్రోత్సహించడం లేదు. అభివృద్ధి పేర ప్రభుత్వ ఖజానా ఖాళీ చేయడమే తెలుసు.

-జి.అశోక్, నల్గొండ జిల్లా

## ప్రశ్నించడం నేర్చుకోవాలి

అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నవారిని చూస్తూ నోరు మెదపని వారివల్లే ఈ సమాజానికి ఎక్కువ ప్రమాదం. దీనివల్ల అసలు ఏమి జరుగుతోందని ప్రజలు కళ్లు తెరిచేసరికి జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. తెలివైనవాళ్లు మౌనం వహిస్తే తమ స్వలాభం చూసుకొనే మూర్ఖులు బయలుదేరుతారు. ఇది సమాజానికి అత్యంత ప్రమాదకరం. పదవిని అడ్డుపెట్టుకొని తన సంపాదనను పెంచుకోవడానికి అడ్డదారులు తొక్కుతూ, ఎదుటి వారిని చిన్న చూపుచూస్తారు. వాళ్లు మంచివాళ్లమని చెప్పుకోవడం కోసం ఎదుటివారిని చెడ్డవానిగా చూపించడానికైనా వెనకాడరు. అందుకే ప్రశ్నించేచోట ప్రశ్నించకుంటే మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. ప్రశ్నించడం మన బాధ్యత అని తెలుసుకొని అక్రమార్కులను గుడ్డిగా నమ్మడం మానుకోవాలి. ఏదిఏమైనా ఒకటి మాత్రం నిజం. కొందరిని కొన్నిసార్లు మాత్రమే మోసం చేయగలరు. కానీ అందరిన్నీ అన్నిసార్లు మోసం చేయలేరని అవినీతిపరులు తెలుసుకోవాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## యువతకు అవకాశం ఇవ్వాలి

ఇటీవల కాలంలో కొంతమంది రాజకీయ నాయకులు ఎప్పుడూ తామెగెలిచి దేశాన్ని, రాష్ట్రాలని పాలించాలనుకోవడం అవివేకం. ఎందుకంటే పూర్వకాలంలో మనదేశాన్ని చక్రవర్తులు, రాజులు పాలించారు. శ్రీరామచంద్రుడు రామరాజ్యాన్నిస్థాపించాడు. కానీ ఆయన శాశ్వతంగా ఏలలేదే! అలాగే ధర్మరాజు పాలించాడు ఆయన శాశ్వతంగా పాలించలేదు. ఎంతో మంది రాజులు పాలించారు. ఆ తరువాత ముస్లింరాజులు పాలించారు. వారు శాశ్వతంగా లేరు. ఆ తరువాత బ్రిటిష్ వారి పరిపాలన వచ్చింది. స్వాతంత్ర్యపోరాటం నడిపి మన వాళ్లు ప్రజాస్వామ్యాన్ని తెచ్చుకున్నారు. స్వాతంత్ర్య కాలం నుంచి ఎంతో మంది ప్రధానులు మనదేశాన్ని పాలించారు. కొత్తనీరు వచ్చి పాతనీరు పోతుంది. అలాగే దేశంలో, రాష్ట్రంలో నాయకత్వ మార్పు సహజమే.

-ఎస్.రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

## వన్యప్రాణులను కాపాడాలి

వన్యప్రాణులు ప్రకృతి సంపదలో ఒకభాగం. వన్యప్రాణులు అనగా వన్యప్రాణులను మాత్రమే కాకుండా పక్షులు, కీటకాలు మొక్కలు, సూక్ష్మజీవులతోసహా అన్ని పెంపుడు జంతువులను కూడా కలిగి ఉంటుంది. ఈభూమిపై ఆరోగ్యకరమైన పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి అన్ని జీవరాశులను మానవుల వలె ముఖ్యమైనదిగా పరిగణించాలి. కాబట్టి వన్యప్రాణులను కాపాడుకోవాలి.

-డి. రాంచందర్‌రావు, హైదరాబాద్

# బిల్లు ఆచరణలోకి వచ్చినప్పుడే మహిళలకు ఆనందం!

కైలసాని శివప్రసాద్

చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే బిల్లు గత ఇరవైఏడు సంవత్సరాలుగా దేశంలోని మహిళలను ఊరిస్తూ వస్తుంది. 128వ రాజ్యాంగ సవరణ ద్వారా శాసనసభ, లోక్‌సభలలో 33శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించే చారిత్రాత్మకమైన మహిళా బిల్లు 'నారీ శక్తి వందన్' పేరుతో పార్లమెంటులో అత్యధిక ఓట్లతో ఆమోదించబడటం గొప్ప పరిణామం. మహిళా బిల్లుపై పార్లమెంటులో సుదీర్ఘంగా ఎనిమిది గంటలపాటూ చర్చ జరిగింది. ఈచర్చలో అన్నిరాజకీయపార్టీలకు చెందిన అరవై మంది సభ్యులు తమ అభిప్రాయాలనుసభకు తెలియచేయడం గమనార్హం. అనంతరం జరిగిన ఓటింగ్‌లో పాల్గొన్న 456 మంది సభ్యులలో 454 మంది బిల్లుకు అనుకూలంగా ఓటువేయడం విశేషం. కేవలం యం.ఐ.యంకు చెందిన ఇద్దరు సభ్యులు మాత్రమే బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేశారు. తదనంతరం రాజ్యసభకు వెళ్లిన మహిళా బిల్లు అక్కడ పెద్దల ఆమోదం పొందడంలో ఎటువంటి ఆటంకాలు ఉండవని పార్లమెంటులో జరిగిన ఓటింగ్ సరళి తేటతెల్లం చేస్తుంది. మహిళాబిల్లు కార్యరూపం దాల్చి దశాబ్దాల తమ కలసాకారం అవుతున్న సమయంలో హర్షాతిరేకలు వ్యక్తం చేస్తుందనుకున్న మహిళాలోకం భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తుండడం ఆశ్చర్యకరం. విద్యావంతులు, ఉద్యోగస్తులు, గృహిణులు, వివిధ రంగాలకు చెందిన మహిళలు ప్రస్తుతం యన్.డి.ఎ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా బిల్లుపై హర్షం వ్యక్తం చేస్తూనే బిల్లు ఆచరణ విషయంలో అనేక అనుమానాలు వ్యక్తం చేస్తూ ఉండడం గమనార్హం. గతంలో వలే ప్రస్తుత బిల్లు మహిళలను మభ్యపెట్టేదేనని కొంత మంది మహిళలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తుండగా మరికొంత మంది గృహిణులు మాత్రం 'వంటింటి ఓట్లుపొందే ఎత్తుగడ'గా ఈ బిల్లును అభివర్ణిస్తుండడం చర్చనీయాంశం. మూడుదశాబ్దాలుగా మహిళా బిల్లు విషయంలోదేశంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు అవలంబించిన అవకాశవాద రాజకీయ నేపథ్యం, ప్రస్తుత బిల్లు కార్యాచరణకు నిర్దేశించిన కాలపరిమితితో కూడిన నియమాలు, అధికారంలోకి వచ్చిన తొమ్మిదిసంవత్సరాలు బిల్లుపై నోరు మెదపకుండా ఎనిమిది నెలలో సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో హడావిడిగా ప్రత్యేక సమావేశాలు ఏర్పరచిమహిళా బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన వైనాన్ని దృష్టిలో ఉంచుకొని మహిళలు ఈ విధమైన అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నట్లు స్పష్టంగా అర్థమవుతుంది.



1996లోయునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి చెందిన అప్పటి ప్రధాని దేవెగౌడ మొట్టమొదటి పర్యాయం మహిళాబిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఆ సమయంలో బిల్లు పార్లమెంటు ఆమోదం పొందకపోవడంతో 1998,1999,2002, 2003 సంవత్సరాలలో కూడా అప్పటి ప్రధాని వాజ్‌పేయి నాయకత్వంలో మహిళాబిల్లు పార్లమెంటులో ప్రవేశపెడితే తిరస్కరణకు గురైంది. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని యుపిఎ ప్రభుత్వం 2010లో మహిళా బిల్లు ప్రవేశపెట్టగా ఆ బిల్లు సభ ఆమోదం పొంది లోక్‌సభకు పంపడం జరిగింది. లోక్‌సభలో 2014 వరకు నాలుగు సంవత్సరాలు మహిళాబిల్లు అటకెక్కడం జరిగింది. మహిళాబిల్లు పార్లమెంటులో మొట్టమొదటి పర్యాయం ప్రవేశపెట్టిన 1996 నుంచి నేటి వరకు గడచిన 27 సంవత్సరాలలో 17 సంవత్సరాలు బిజెపి ఆధ్వర్యంలోని యన్.డి.ఎ అధికారంలో ఉండగా 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని యుపిఎ ప్రభుత్వం అధికారం అనుభవించింది. ఈ పరిణామం క్షుణ్ణంగా పరిశీలిస్తే ప్రస్తుత యన్.డి.ఎ ప్రవేశపెట్టిన మహిళా బిల్లు ఆచరణ విషయంలో మహిళలు వ్యక్తం చేస్తున్న అనుమానాలు సమంజసమైనవే అని కచ్చితంగా చెప్పవచ్చు. అదే విధంగా పార్లమెంటు ఆమోదం పొందిన ప్రస్తుత మహిళాబిల్లు జనగణన నియోజకవర్గాల పునర్విభజన తరువాత మాత్రమే ఆచరణలోకి వస్తుందని బిల్లులో పొందుపరచడంతోపాలు లోక్‌సభలో ఈవిషయాన్ని స్వయంగా ప్రధాని నరేంద్రమోడీ స్పష్టంచేశారు. దీని ప్రకారం 2027తర్వాత దేశంలో రాబోయే ఎన్నికల సమయంలోనే మహిళా బిల్లు ఆచరణలోకి వచ్చే అవకాశం ఉంది. ఈ పరిణామం ప్రామాణికంగా బిల్లు ఆచరణలోకి తెచ్చే విషయంలో బిజెపి చిత్తశుద్ధిని శంకించాల్సి వస్తుంది. రాజ్యసభలో పూర్తిస్థాయిలో మెజారిటీ లేకున్నా దశాబ్దాలు దేశాన్ని పట్టి పీడించిన ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్ వంటిఅనేక సున్నితమైన సమస్యలను ఉభయసభల ద్వారా ప్రధాని మోడీ నాయకత్వంలోని యన్.డిఎ ప్రభుత్వం సులభంగాపరిష్కరించింది. ఆ సమయంలో ప్రధానినరేంద్రమోడీ సమర్థవంతమైన నేతగా కీర్తి ప్రతిష్టలు సంపాదించారు. అదే సమర్థవంతమైన ప్రధాని నాయకత్వంలోని యన్.డి.ఏప్రభుత్వం 2024ఎన్నికలు నుంచే ఆచరణలోకి తెచ్చేఅవకాశం ఉన్నా 207తరువాత వచ్చే ఎన్నికలనుంచే మహిళాబిల్లు ఆచరణలోకి వచ్చేటట్లు ఎందుకు రూపొందించారో మేధావులకు సైతం అంతుచిక్కడంలేదు. ఏదిఏమైనా మహిళాబిల్లు ఆచరణలోకి వచ్చినప్పుడేమహిళలు ఆనందపడే అవకాశం, తద్వారా బిల్లు ప్రవేశపెట్టిన పార్టీకి లబ్ధిచేకూరే అవకాశం ఉంటుంది. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఎనిమిదోనెలలోనూ 1.40 లక్షల కోట్లు దాటిన జీఎస్టీ వసూళ్లు

## సెప్టెంబరులో 1.48 లక్షల కోట్ల పరోక్ష పన్నుల రాబడి




**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** పరోక్షపన్నుల వసూళ్లలో 11శాతం వృద్ధిని నమోదుచేసింది. స్థూలంగా జీఎస్టీ రాబడులు సెప్టెంబరునెలలో 1,47,686 కోట్లవరకూ ఉన్నాయి. ఈమొత్తంలో సిజిఎస్టీ 25,271 కోట్లుకాగా ఎస్జీఎస్టీ 31,813 కోట్లుగా ఉంది. ఇక ఐజిఎస్టీ 80,464 కోట్లుగా ఉందని పరోక్ష పన్నుల బోర్డు ప్రకటించింది. ఐజిఎస్టీలో 41,215 కోట్లవరకూ దిగుమతులపైనే సేకరించారు. సెస్‌రూపంలో 10,137కోట్లు వసూలు కాగా ఈమొత్తంలో దిగుమతులపై విధించిన సుంకాలు 856 కోట్లవరకూ ఉంది. కాగా ప్రభుత్వం 31,880 కోట్లరూపాయలు సిజిఎస్టీకి, 27,403 కోట్లుఎస్జీఎస్టీకి ఐజిఎస్టీ వసూళ్లనుంచి కేటాయింపులుచేసింది. మొత్తంకేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల్లో రెగ్యులర్ సెటిల్‌మెంట్లకింద సెప్టెంబరులో 57,151 కోట్లు సిజిఎస్టీకి, 59,216 కోట్లు ఎస్జీఎస్టీకి కేటాయించారు. అదే గత ఏడాది సెప్టెంబరునెల వసూళ్లతోపోలిస్తే 26శాతంపెరిగాయి. ఆనెలలో దిగుమతి వస్తువులపై 39శాతం ఎక్కువ చ్చాయి. దేశీయ లావాదేవీలవరకూ గత ఏడాదిసెప్టెంబరుకంటే 22శాతం అదనంగా రాబడులు వచ్చాయి. గడచిన ఏడునెలలుగా జీఎస్టీ వసూళ్లు 1.4 లక్షలకోట్ల మార్కును దాటుతూ వచ్చాయి. ఇప్పుడు సెప్టెంబరులోకూడా అదే మొత్తాన్ని బ్రేక్‌చేసాయి. 2022 సెప్టెంబరువరకూ జీఎస్టీ రాబడులు 27శాతంపెరిగాయి. ఆగస్టు నెలలో మొత్తం 7.7 కోట్ల బిల్లులు జారీ చేసారు. జులై నెలతోపోలిస్తే 7.5శాతం ఎక్కువగా ఉంది. గత ఏడాది జులైనెలలో 7.5 కోట్ల బిల్లులు జారీచేస్తే ఈ ఏడాది ఆగస్టునెలకల్లా 7.7 కోట్లకు పెరిగాయి. ఒక్కరోజులోనే 49,453 కోట్లు వసూళ్లు అయ్యాయి. సెప్టెంబరు 20వ తేదీ అత్యధికంగా రికార్డుస్థాయిలో వసూళ్లు అయ్యాయి. 8.77 చలాన్లను దాఖలుచేసారు. ఆ తర్వాత జులై 20వ తేదీన ఒక్కరోజే ఆనెలలో 9.58 లక్షల చలాన్లను జారీచేసారు. జీఎస్టీ పోర్టల్ ఎలాంటి సాంకేతికలోపాలు లేకుండా సజావుగా సాగుతున్నట్లు తెలుస్తోంది. సెప్టెంబరునెలలో 1.1 కోట్ల ఈవే బిల్లులు ఈ ఇన్వాయిస్‌లు జారీచేసారు. మొత్తం 72.94 లక్షల ఇ-ఇన్వాయిస్‌లు 37.74 లక్షల ఇ-వే బిల్లులు జారీచేసారు.

# ఛత్తీస్‌గఢ్ ఎన్నికల్లో మహిళాభ్యర్థులను పెంచుతాం

## ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన కాంగ్రెస్



**రాయపూర్, అక్టోబరు 1:** ఛత్తీస్‌ఘర్ అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికల్లో ఈసారి ఎక్కువస్థానాల్లో మహిళా అభ్యర్థులను పోటీకి దించుతామని కాంగ్రెస్ పార్టీప్రకటించింది. ప్రసుప్తత అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీకి 13 మంది మహిళా ప్రతినాధులు ఉంటే 58 మందిపురుష ఎమ్మెల్యేలున్నారు. మొత్తం 90 సీట్ల అసెంబ్లీలో 71 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీకే ఉన్నారు. డిప్యూటి సిఎం టిఎస్ సింగ్‌దేవ్ మాట్లాడుతూ పార్టీ రాష్ట్రంలోని 11 లోక్‌సభ నియోజకవర్గాలపరిధిలో ప్రతి నియోజకవర్గానికి ఇద్దరు మహిళా అభ్యర్థులను పోటీకి పెడతామని ప్రకటించారు. పార్టీ ఎన్నికల ప్రచారంలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే మాత్రం ఇదంతా ఎన్నికల స్టంట్ అని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు హడావిడిగా మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకువస్తే మహిళల ఓట్లన్నీ తమకే వచ్చేస్తాయని ప్రధానిమోడీ ఆయన ప్రభుత్వం కలలు కంటోందని ఎద్దేవాచేసారు. సంక్షేమ అభివృద్ధిపథకాలుచేపట్టిన కాంగ్రెస్ పార్టీనే మళ్లీ ఛత్తీస్‌ఘర్‌లో అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. ఎన్నికలకు వస్తున్న ఛత్తీస్‌ఘర్‌లో ప్రచారాన్ని ముఖ్యమంత్రి భూపేష్ భాగెల్‌ప్రారంభించారు.

# తప్పులు చేస్తే పర్యవసానం ఎదుర్కోనాల్సిందే

## జార్ఖండ్ గవర్నర్ రాధాకృష్ణన్


**రాంచి, అక్టోబరు 1:** ఉద్దేశ్యపూర్వకంగా తప్పులుచేసినట్లయితే ఎవ్వరయినా పర్యవసానాలు ఎదుర్కోనాల్సిందేనని జార్ఖండ్ గవర్నర్ సిపి రాధాకృష్ణన్ పేర్కొన్నారు. ఒకరు చేసిన తప్పులకు వారే సమస్యలు ఎదుర్కొనాల్సి ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ గనుల లీజు వ్యవహారంలో గవర్నర్ పరోక్ష వ్యాఖ్యలుచేసారు. వ్యవస్థీకృత నేరాలు, మావోయిస్టుల విజృంభణపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉందని ఆయన అన్నారు. జైలు నుంచే నేరస్తుల ముఠాలు కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని, ఇలాంటి వ్యక్తులచేతుల్లో సెక్యూరిటీ సిబ్బంది కూడా చనిపోతున్నారని, ఎర్రసైనికులమంటూ విశృంఖలంగా వ్యవహరిస్తున్నట్లు గవర్నర్ ఆందోళన వ్యక్తంచేసారు. ఎవ్వరైనా సరే వారు చేసిన తప్పులకు పర్యవసానాలను భరించాల్సి ఉంటుందని, సున్నితమైన అంశాలను విద్వేషంగా మార్చకూడదని అన్నారు. ముఖ్యమంత్రి తన హోదాను అడ్డుపెట్టుకుని గనులశాఖ లీజును తనకే కట్టబెట్టుకున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. బిజెపి నేత మాజీ సిఎం రఘుబర్‌దాస్ సోరెన్ వ్యవహారంపై తీవ్రంగా ధ్వజమెత్తారు. రాజ్యాయంగంలోని 192వ అధికరణం కింద వెంటనే ఆయన్ను పదవినుంచి తొలగించాలని సూచించారు. బిజెపి రాష్ట్రయూనిట్ ఆధ్వర్యంలో ఫిర్యాదులు చేసారు. అప్పటి గవర్నర్ రమేష్‌బైస్‌కు, కేంద్ర ఎన్నికల కమిషన్‌కు కూడా ఫిర్యాదులు చేసారు. ఇందుకు సంబంధించి మనీలాండరింగ్ దర్యాప్తును కూడా ఈడీ శాఖ చేపట్టింది. ఎన్నికల సంఘం తనముందున్న గవర్నర్ రమేష్ బైస్‌కు సీల్డ్‌కవరు పంపినట్లయితే తాను పరిశీలించలేదని, సరైన సమయంలోనే ఈ అంశాన్ని పరిశీలిస్తానని చెప్పారు. సమగ్రపరిశీలన తర్వాతమాత్రమే నిర్ణయం ప్రకటించ గలుగుతామన్నారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న సీఎం 50శాతం రిజర్వేషన్ల పరిమితిని అధిగమించకూడదని, సూచించారు. ఎస్సీఎస్టీ ఒబిసిలకు 77శాతం ప్రభుత్వ రిజర్వేషన్లు కల్పించడంపై ఆయన సోరెన్‌కు చురకలు వేసారు. రిజర్వేషన్లకు తాను వ్యతిరేకిని కానని, సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం వెళ్లాలని కోరారు.



సుప్రీంకోర్టు 50 శాతానికి మించ కూడదని సూచిస్తే తనవద్దకు వచ్చిన బిల్లు 77శాతం రిజ ర్వే షన్లను సూచిస్తోందని ఈ బిల్లును తాను ఆమోదిస్తే రాజ్యాంగ పదవిలో తాను ఉన్నట్లు ఎలా అవుతుందన్నారు. రాష్ట్రంలో 22 జిల్లాల్లో మావోయిస్టుల ప్రాబల్యం తగ్గిందని, మరో రెండుజిల్లాల్లోను కట్టడి కార్యాచరణ అమలుచేయాల్సి ఉందన్నారు. రాజధాని రాంచిలోకూడా ఒక షాప్‌కీపర్‌ను కాల్చివేసారని, ఇలాంటి చర్యలవల్ల ప్రజల్లో భయాందోళనలు మరింతపెరుగుతాయన్నారు. రాజ్‌భవన్ బిల్లులను అడ్డుకుంటున్నదన్న వాదనలను ఆయన వ్యతిరేకించారు. ఎక్కుశాతం బిల్లులను అదేరోజు క్లియర్‌చేసామని లోపాలు, సందేహాలు నివృత్తిచేసుకోవాల్సిన వాటిని మాత్రమే పెండింగ్‌లో ఉంచామన్నారు.

# లండన్ నుంచి భారత్‌కు వస్తున్న ఛత్రపతి 'పులిపంజా'

**ముంబయి,అక్టోబరు 1:** ఛత్రపతి శివాజీ వినియోగించినపులిపంజా(వాగ్‌నఖ్)ను 350 సంవత్సరాల తర్వాత భారత్‌కు తిరిగి రప్పిస్తున్నారు. బీజాపూర్ సుల్తానేట్‌లోని జనరల్ అఫ్జల్‌ఖాన్‌ను ఓడించేందుకు శివాజీ మహరాజ్ 1659లో ఈ పులిపంజాను ఉపయోగించారని చరిత్ర చెపుతోంది. అయితే ఈ పులిపంజా లండన్ మ్యూజియంలో నెలకొంది. ఛత్రపతి శివాజీ 350 పట్టాభిషేకోత్సవం రోజును



పురస్కరించుకుని మహారాష్ట్ర ప్రభుత్వం ఈ పులిపంజాను లండన్‌నుంచి రప్పిస్తోంది. లండన్‌లోని విక్టోరియా అండ్ ఆల్బర్ట్‌మ్యూజియంలో ఈ పులి పంజాను భద్రపరిచారు. శివాజీ పట్టాభిషేకోత్సవం సందర్భంగానిర్వహించే ఎగ్జిబిషన్‌లో ఈ పంజాను ప్రదర్శించనున్నారు. మహారాష్ట్ర సాంస్కృతికశాఖ మంత్రి సుధీర్ ముంగంటివార్ ఇందుకోసం లండన్‌కు చేరుకుని మ్యూజియం ప్రతినిధులతో సంప్రదింపులు జరిపారు. అంతేకాకుండా ఈ ఆయుధం తిరిగి ఇచ్చే ఒప్పందంపైనా సంతకాలుచేసిన తర్వాత తీసుకుని వస్తారని తేలింది. నవంబరులో ఈ పులిపంజాను తీసుకువస్తామన్నారు. దక్షిణముంబయిలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ మ్యూజియంలో ఈ పులిపంజాను నిక్షిప్తంచేస్తారు. 1659లో ప్రతాప్‌ఘడ్‌లోజరిగిన యుద్ధంలో మరాఠాలు విజయం సాధించారు. అప్పుడే ఛత్రపతి శివాజీ మహరాష్ట్రలో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించారని మంత్రి ముంగంటివార్ తెలిపారు. మరాఠాలు ఆదిల్‌షాహి శక్తులను ఓడించారని, దీనితో శివాజీకి సైనిక వ్యూహాల్లో మంచి పట్టు ఉందని నిరూపణ అయిందన్నారు. ప్రతాప్‌ఘర్ కోట వద్దనే అఫ్జల్‌ఖాన్‌ను శివాజీని అంతమొందించారని, అత్యంతశక్తివంతమైన శత్రువును అంతమొందించడంద్వారా శివాజీ గ్రామీణప్రజలకు అజాతశత్రువుగా మారినట్లు తెలిపారు. అఫ్జల్‌ఖాన్ శివాజీ మహరాజ్‌ను వెనుకనుంచి పొడిచారని, అత్యంత రాక్షసప్రవృత్తికలిగిన అఫ్జల్‌ఖాన్‌ను శివాజీ మహరాజ్ ఈ పులిపంజాను ఉపయోగించి అంతంచేసారని ముంగంటివార్ తెలిపారు. శక్తికి మారుపేరుగా ఇపుడు ఈ పులిపంజా మహారాష్ట్రకు తెస్తున్నామని శివాజీ మహరాజ్ 350వ పట్టాభిషేకోత్సవం సందర్భంగా ఈ పులిపంజాను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ పులిపంజా ఆనాటిదేనా కాదా అని శివసేన థాకరే నేత ఆదిత్యథాకరే ప్రశ్నలు సంధించారు. ఈ పులిపంజా వాస్తవికతపై జోరుగా విమర్శలు కూడా వచ్చాయి.

చరిత్రకారుడు ఇందర్‌జీత్‌సావంత్‌కూడా విక్టోరియా మ్యూజియం వెబ్‌సైట్‌లో ఈ పులిపంజాను శివాజీ మహరాజ్ వినియోగించలేదని ప్రస్తావించారని అన్నారు.





# ప్రజా ఉద్యమంగా మారుతున్న 'స్వచ్ఛతా హీసేవా'

## ఏక్‌ఘంటా శ్రమదాన్‌లో పాల్గొన్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** స్వచ్ఛతా హీ సేవ కార్యాచరణ రానురాను ప్రజా ఉద్యమంగా మారకుతోందని ప్రధానిమోడి పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ప్రారంభించిన ఈ కార్యక్రమంలో సుమారు 32 కోట్లమంది పాల్గొన్నారని, గతనెల 15నుంచి 29వరకూ జరిగిన ఈ



కార్యక్రమంలో ప్రతినిత్యం 2.3 కోట్లమందికి తగ్గకుండాప్రజలు పాల్గొన్నట్లు తెలిపారు. శ్రమదానంలోనే 15కోట్లమంది పౌరులు పాల్గొన్నారని, 3.68 లక్షలకుపైగా స్వచ్‌భారత్ కార్యకలాపాలు నిర్వహించగలిగారని, దీనిపై పరిశుభ్రతపై భారత పౌరులు పూర్తి అవగాహనతో ఉన్నారనిమోడీ పేర్కొన్నారు. ఈ పిలుపును అనుసరించే ఒకటవ తేదీ ఒక గంటపాటు ఒకరివెంట ఒకరు స్వచ్ఛతా హీ సేవలో పాల్గొనాలని ప్రధాని పిలుపునిచ్చారు. చీపురు చేతబట్టి ఫిట్‌నెస్ ఇన్‌ఫ్లూయెన్సర్ అంకిత్ బైయిన్‌పూరియాతో కలిసి ప్రధానిమోడీ శ్రమదాన్‌లో పాల్గొన్నారు. ఇందుకు సంబంధించిన నాలుగు నిమిషాల విడియోను అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేసారు. స్వచ్ఛతపై దృష్టిసారిస్తుండగదా అంకిత్ బైయిన్‌పురియాతో కలిసి తానుకూడా పాల్గొన్నానని, పరిశుభ్రతకు మించి ఫిట్‌నెస్, శ్రేయస్సును కూడా మిళితంచేసామని అన్నారు. ప్రధాని పిలుపును అనుసరించి కేంద్ర మంత్రులు సైతం ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు. గృహనిర్మాణం పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖప్రకారం ఈ మెగా డ్రైవ్‌లో దేశవ్యాప్తంగా 9.20 లక్షలకుపైగా ట్వీట్లు వచ్చినట్లు తేలింది. మన్‌కీబాత్ ఇటీవలి ప్రసారవాహికలో మోడీ పౌరులందరూ స్వచ్ఛతకోసం ఒక గంట శ్రమదాన్ లేదా స్వచ్ఛంద శ్రమకోసం కృషి చేయాలనిపిలుపునిచారు. ఇదే మహాత్మాగాంధీకి ఇచ్చే స్వచ్ఛంజలి అని అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అహ్మదాబాద్‌లో స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొంటే బిజెపి అధినేత జెపినడ్డా ఢిల్లీలోని ఝుండేవాలన్ ప్రాంతంలో పాల్గొన్నారు. యుపిలోని సీతాపూర్‌లో యోగి ఆదిత్యనాథ్ శ్రమదాన్‌లో పాల్గొన్నారు. కేంద్ర విద్యుత్ మంత్రి ఆర్‌కెసింగ్ మాట్లాడుతూ దేశాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ఈ సంకల్పం తీసుకున్నా మన్నారు. గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ అహ్మదాబాద్‌లో స్వచ్ఛ తా హీసేవలో పాల్గొన్నారు. బిజెపి ఎంపి దినేశ్‌శర్మ, వైమానికదళం చీఫ్ ఎయిర్‌మార్షల్ విఆర్‌చౌదరి ఢిల్లీలోను పాల్గొన్నారు. ఢిల్లీమున్సిపల్‌కార్పొరేషన్ దేశ రా.జధాని అంతటా 500 ప్రదేశాల్లో స్వచ్ఛత డ్రైవ్‌లను నిర్వహించారు. విరాట్‌కోహ్లీ, రోహిత్‌శర్మ వంటి క్రికెటర్లుకూడా ఏక్‌తారీఖ్ ఏక్‌ఘంటా ఏక్‌సాథ్‌కోసం కలిసి రావాలని పరిశుభ్రత పట్ల సంకల్పం మరింత బలోపేతంచేసేందుకు పౌరు లందరూ ఉద్యమంగా తరలిరావాలని పేర్కొన్నారు. లక్నోలో నిర్వ హించిన పాల్గొన్న డిప్యూటిసిఎం బ్రజేష్ పాఠక్ మాట్లాడుతూ దేశ వ్యాప్త కార్యాచరణ విజయవంతం అయిందన్నారు. దేశంలోని 22 వేల మార్కెట్‌ప్రాంతాలు, పదివేల జలనవనరులు, ఏడువేల బస్సుల్లో స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. వెయ్యికిపైగా గోశాలలు, 300 జంతుప్రదర్శన శాలలు వన్యప్రాణుల సంరక్షణ కేంద్రాలు ఈ ఏక్‌ఘంటా శ్రమ దాన్‌లో పాల్గొన్నట్లు పట్టణాభివృద్ధిశాఖ ప్రకటన విడుదలచేసింది.

# 65కు పెరిగిన పాక్ ఆత్మాహుతి దాడుల మృతులు

**కరాచి, అక్టోబరు 1:** బెలూచిస్తాన్, ఖైబర్‌ఫక్తూన్‌క్వాల్లో జరిగిన రెండు ఆత్మాహుతి దాడుల్లో మృతుల సంఖ్య 65కి పెరిగింది. బెలూచిస్తాన్ పేలుడుకు సంబంధించి అప్పటికప్పుడే ఎఫ్ఐఆర్‌నమోదుచేసినట్లుభుత్వం ఎవల్లడించింది. 60 మందికిపైగా మృతిచెందగా 60 మందికి తీవ్రగాయాలయ్యాయి. మహ్మద్‌ప్రవక్త జయంతి సందర్భంగా మదినీ మసీదు వద్ద జరిగినప్రదర్శన లక్ష్యంగా ఈ ఆత్మాహుతి దాడిజరిగింది. రెండో బాంబును ఖైబర్ ఫక్తూన్‌క్వాలోని హంగు వద్ద



పేల్చారు. పోలీస్‌స్టేషన్‌వద్ద ఉన్న మసీదు లక్ష్యంగా ఈ దాడిజరిగింది. ఐదుగురు చనిపోగా 12 మంది గాయపడ్డారు. మసీదు పైకప్పు పూర్తిగా ధ్వంసం అయింది. ముస్తాంగ్ పేలుడులో 60 మంది చనిపోయారని, మరో 25 మందిని డిశ్చార్జిచేసినట్లు సివిల్ ఆసుపత్రి అధికారులు తెలిపారు. తెహ్రీక్‌ఇ తాలిబన్ పాకిస్థాన్ టిటిపి గ్రూప్ పనే అయి ఉంటుందని అధికారులు చెపుతున్నారు. ఈనెలలోనే జరిగిన మరో దాడిలో 11 మంది చనిపోయారు. జ్యూయి ఎఫ్ నేత హాఫీజ్ హందుల్లాకు తీవ్ర గాయాలయ్యాయి. అంతకుముందు ఒక బస్టాండ్‌లో సెక్యూరిటీ అధికారిని హత్యచేసారు. గుర్తుతెలియని దుండగులు కిల్లీసార్ కరేజ్‌ప్రాంతంలో పోలియో వ్యాక్సినేషన్ కేంద్రంపై దాడిచేసారు. మస్తుంగ్ సరిహద్దుల్లోనే ఈ కేంద్రం ఉంది. ఈ దాడిలో పోలీస్ అధికారి ఒకరు చనిపోయినట్లు ప్రభుత్వంప్రకటించింది. బెలూచిస్తాన్, ఖైబర్‌ఫక్తూన్‌క్వా దాడుల్లో భారత్ నిఘా సంస్థ 'రా' హస్తం ఉందని పాకిస్తాన్ అంతర్గాత వ్యవహారాలమంత్రి సర్ఫరాజ్ బుగిటి ఆరోపించారు. ముస్తాంగ్ ఆతాన్మఉతి దాడివెనుక ఉన్న శక్తులను దేశంలోని పౌర, సైనిక ఇతర సంస్థలు మొత్తం కలిసి ఎదు ర్కొంటాయని, ఈ దాడుల వెనుక రా హస్తం ఉందని ఆరోపించారు. అయితే ఆరోపణలకు ఆధారాలు మాత్రం వెల్లడించలేదు.

# తోటమాలిగా రాష్ట్రానికి సుపరిపాలన తెచ్చా

## రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్



**జైపూర్, అక్టోబరు 1:** రాజస్థాన్‌లో తమ ప్రభుత్వం తోటమాలి తరహా స్వచ్ఛ హరిత సుపరిపాలన అందిస్తోందని రాష్ట్రముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ అన్నారు. రాష్ట్రంలో అమలుచేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలే మళ్లీ కాంగ్రెస్‌ను గెలిపిస్తాయని మళ్లీ అధికారం చేపట్టేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. రాజస్థాన్ ఎన్నికలకు ఒక చరిత్ర ఉందని, అధికారంలో ఉన్న ప్రభుత్వాలకే ప్రజలు పట్టం కడతారని ఈసారి కూడా తామే అధికారంలోకి వస్తామన్నారు. అశోక్‌గెహ్లోత్ మాట్లాడుతూ మళీన లపౌరులు తమకే పట్టం కడతారన్నారు. ఐదేళ్ల పాలనలో తామేమేమి చేసామో ప్రజలందరికీ తెలుసునన్నారు. 200 సీట్ల అసెంబ్లీలో ఈసారి మెజార్టీ స్థానాలు గెలిచేందుకు తమ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలు దోహదంచేస్తాయన్నారుర. 2018లో కాంగ్రెస్ పార్టీ వందస్థానాలు గెలిచిందని, ఒక్కస్థానం మెజార్టీ తగ్గింది. ఎన్నికల కమిషన్ ఈ రాష్ట్ర ఎన్నికలను అక్టోబరులో నిర్వహించేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. హరిత విప్లవంతో రాష్ట్రంలో మరింత పరిశుభ్రత మెరుగుపరుస్తామన్నారు. మంత్రులు అందరూ ఖాదీ దుస్తులు ధరించి ఒక్కొక్కరరూ మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈప్రాజెక్ట కోసం రాష్ట్రప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వినియోగిస్తోంది. గ్రీన్ రాజస్థాన్ విజయవంతం కోసం ఈపథకంలో పైలట్‌ప్రాజెక్టుగా చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాజస్థాన్‌లో 7.08శాతం మాత్రమే హరిత వాతావరణం ఉందని, అదే జాతీయ సగటు 23.28శాతంగా ఉందని తేలింది. ప్రాంతాలవారీగా అటవీ కవరేజీ మారుతోంది. కరౌలిలో 38.30శాతం ఉన్దని, చురులో 0.42 శాతం మాత్రమే ఉందని గుర్తు చేసారు. రాజస్థాన్‌లో తోటమాలి తరహాలోనే సుపరిపాలన అందిస్తున్నామని అన్నారు. తన కులప్రస్తావనను కూడా తెచ్చిన గెహ్లోత్ సాంప్రదాయంగా తాము తోటమాలి వృత్తిలే ఎక్కువ స్వీకరిస్తారని, ముఖ్యమంత్రిగా ఇపుడు రాష్ట్రానికి తాను తోటమాలిగానే ఉన్నట్లు తెలిపారు. ఒకరాష్ట్ర ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి తోటమాలిగా తనే అవుతానన్నారు. రాజస్థాన్‌లో విభిన్న కులాలున్నాయని, ఈ సమాహారంలో బ్రాహ్మిన్, వైశ్య, దళిత్, వెనుకబడిన తరగతులు, ముస్లింలు కూడా ఉన్నారని, పూదోటల మాదిరిగానే రక రకాల పువ్వులున్నట్లు సమాజంలో విభిన్న రకాల మతాలు కులాలున్నా యని గుర్తుచేసారు. మాలీ తెగ ఒబిసి కులానికి చెందినదని చెప్పిన గెహ్లోత్ కాంగ్రెస్ పార్టీకి ఈ తెగ ఇతోధిక సేవలందించిందన్నారు. రాజస్థాన్‌లో అధికారంలో కొనసాగిన నలుగురు ముఖ్య మంత్రులు కూడా ఒబిసి కులానికి చెందినవారేనని పేర్కొన్నారు.

# ఐదుశాతం పెరిగిన వైమానిక ఇంధన ధరలు

## రూ.209 పెరిగిన వాణిజ్య సిలిండర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** దేశవ్యాప్తంగా వైమానిక ఇంధన ధరలను ఐదుశాతం పెంచుతూ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రకటించాయి. జులై నుంచి వరుసగా నాలుగుసార్లు ఈ ఇంధనధరలు పెంచారు. అలాగే వాణిజ్యసిలిండర్‌ధరలను కూడా 209 రూపాయలుచొప్పున పెంచారు. అయితే వంటగ్యాస్ ఎల్పీజీ సిలిండర్లధరలను మాత్రం ఎలాంటిమార్పులుచేయలేదు. 14.2 కిలోల సిలిండర్‌ధరలు 903గానే ఉంచాయి. హోటళ్లు, రెస్టారెంట్లు వంటి సంస్థల్లో ఉపయోగించే సిలిండర్లకు రూ.209 పెంచాయి. దేశ రాజధానిలో ఈసిలిండర్ ఇపుడు 1731.50 రూపాయలుగా ఉంది. ముంబయిలో 1684, చొప్పున ఉన్నాయి. ఆదివారంనుంచి జెట్‌ఇంధనం అంటే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్‌ను ఐదుశాతంపెంచారు. అదేవిధంగా దేశ ఆర్థిక రాజధానిగా ఉన్న ముంబయి, కోల్‌కత్తా, చెన్నై నగరాల్లో కూడా ఈ పెరుగుదల కనిపిస్తున్నది. కోల్‌కత్తాలో 1636, చెన్నైలో 1695 రూపాయలు చొప్పున పెంచినట్లు తేలింది. ముంబయిలో 1684 రూపాయలుగా విక్రయిస్తున్నారు. ఇక గృహావసరాల సిలిండర్లు ఢిల్లీలో 903, కోల్‌కత్తాలో 929, ముంబయిలో 902.50, చెన్నైలో 918.50 రూపాయలుగా అమలవుతున్నాయి. వీటికి స్థానిక పన్నులు కూడా అదనంగా తోడవుతాయి. ప్రపంచ వ్యాప్తంగా అత్యధికంగా అమ్ముడవుతున్న బ్రాండ్లలో ఇండేన్ గ్యాస్‌తే అగ్రస్థానంగా ఉంది. అలాగే ఎల్పీజీ పరంగా ప్రపంచ వ్యాప్తంగా ఇండియన్ ఆయిల్‌కంపెనీ రెండో అతిపెద్ద కంపెనీగా ఉంది. మొత్తం ఆరుసైజుల్లో ఈ సిలిండర్లను ఐఒసి విక్రయిస్తోంది. 5 కిలోలు, 14.2 కిలోల సిలిండర్లే ఎక్కువగా గృహావసారాలకు వస్తున్నాయి. 19 కిలోలు, 47.5 కిలోలు, 425 కిలోల జంబో సిలిండర్లుకూడా పారిశ్రామిక, వాణిజ్య అవసరాలకు విక్రయిస్తారు. ఇటీవలే ఐదు కిలోలు, పదికిలోల సిలిండర్లను ఫైబర్ తయారీ సిలిండర్లలో విక్రయిస్తోంది. ఇక ఏటిఎఫ్ పరంగాచూస్తే ఐఒసి ఈధరలను అక్టోబరునెలలో ఐదుశాతంపెంచింది. ఆదివారంనుంచి ఢిల్లీలో కిలో లీటరు 1.18 లక్షలు, కోల్‌కత్తాలో 1.26 లక్షలు, ముంబయి, చెన్నైలలో ఈ ధరలు 1.10 లక్షలు, 1.22 లక్షలుగా ఉన్నాయి. దేశీయ ఎయిర్‌లైన్లు అంతర్జాతీయ రూట్లలో ఉన్న సంస్థలు కిలోలీటరుధరలు 1081.95 డాలర్లు ఢిల్లీలోను, 1120.56 డాలర్లు కోల్‌కత్తాలోను, 1080.51 ధరలు ముంబయిలోను, 1077.68 డాలర్లు ముంబయిలోను విక్రయిస్తున్నారు.



# భారత్‌లో అఫ్ఘాన్ దౌత్యకార్యాలయం మూసివేత

## కేర్‌టేకర్ హోదాలో భారత్ పర్యవేక్షణ

**న్యూఢిల్లీ,అక్టోబరు 1:** భారత్‌లో ఏర్పాటుచేసిన ఆఫ్ఘనిస్తాన్ దౌత్యకార్యాలయం కార్యకలాపాలను సస్పెండ్ చేసింది. సిబ్బంది, వనరుల కొరతతో పాటు దేశ ప్రయోజనాలను తీర్చలేకపోతున్నదని తాలిబన్‌ప్రభుత్వం భారత దౌత్యకార్యాలయాన్ని సస్పెండ్‌చేస్తున్నట్లుప్రకటించింది. దీనితో రెండేళ్లుగా మూతపడిన ఈ కార్యాలయాన్ని కేర్‌టేకర్ హోదాలో భారత్ పర్యవేక్షిస్తోంది. ఆఫ్ఘనిస్తాన్‌లో ఎన్నికైన ప్రజాప్రభుత్వాన్ని కూలదోసి తాలిబన్ అధికార పగ్గాలుచేపట్టినప్పటినుంచి ఈ రాయబార కార్యాలయం మూతపడింది. భారత్ తాలిబన్‌ప్రభుత్వాన్ని గుర్తించడంలేదని ప్రకటించినప్పటి నుంచి ఈ ఎంబసీ మూతపడింది. ఆనాటి ఆఫ్ఘన్ అధ్యక్షుడు అష్రాఫ్‌ఘనీ ఆధ్వర్యంలో నియమించిన దౌత్యవేత్త, సిబ్బంది కార్యకలాపాలను కొనసాగించారు. అయితే ఘనీ 2021లోనే కాబూల్‌నుంచి విదేశాలకు వెళ్లిపోయారు. ఈ ఏడాది తొలినాళ్లలో ఎంబసీ అధికార కుర్చీలో సవాళ్లు ఎదుర్కొన్నది. తాలిబన్‌లు నియమించిన ఛార్జ్ డ అఫైర్స్‌నియామకంలో వివాదం నెలకొంది. అప్పటివరకూ ఉన్న మముండ్‌జే స్థానంలో తాత్కాలిక వ్యక్తిని నియమించారు. ఈవివాదం రాజుకోవడంతో ఎంబసీ తర్వాత ఎలాంటి నాయకత్వ మార్పులు లేవని ప్రకటన విడుదలచేసింది. 2020నుంచి వాణిజ్య కౌన్సిలర్‌గా ఖాదిర్‌షా కొనసాగిన తర్వాతనుంచి బయలుదేరింది. ఆతర్వాత భారత విదేశాంగశాఖకు లిఃతపూర్వకంగా తాలిబన్ ప్రభుత్వం ఖాదిర్‌షాను దౌత్యవేత్తగా నియమించిందని లేఖరాసింది. భారత్‌నుంచి తగినంత మద్దతు లభించడంలేదని దీనివల్ల మరింతగా సేవలందించలేకపోతున్నా మని తెలిపింది.

# తుర్కియే పార్లమెంటువద్ద ఆత్మాహుతి దాడి

## ఇద్దరు అధికారులకు గాయాలు

**అంకారా, అక్టోబరు 1:** తుర్కియే రాజధాని అంకారాలో పార్లమెంటు భవనం సమీపంలో పేలుళ్లు సంభవించాయి. ఇద్దరు దుండగులు ఒక వాణిజ్యవాహనంలో ఉదయం 9.30 గంటలప్రాంతంలో అక్కడకు వచ్చారని, అంతర్గత వ్యవహారాల మంత్రిత్వశాఖ జనరల్ డైరెక్టరేట్‌సెక్యూరిటీప్రవేశద్వారం వద్దకు చేరుకున్నారని, అక్కడే బాంబు దాడికిపాల్పడినట్లు ప్రభుత్వం ప్రకటన విడుదలచేసింది. ఇద్దరిలో



ఒకరు తనను తాను పేల్చేసుకున్నాడని, ఆ తర్వాత రెండో ఉగ్రవాదిని మాత్రం కాల్చివేసినట్లు మంత్రిత్వశాఖ సోషల్‌మీడియాలో పేర్కొంది. ఈ దాడుల్లో ఇద్దరు అధికారులకు స్వల్పగా యాలయ్యాయి. ఈ భవనంలోనే అనేక మంత్రిత్వశాఖలు కూడా ఉన్నాయి. టర్కీ పార్లమెంట్‌కూడా ఈ కాంప్లెక్స్‌లోనే నడుస్తుంది. ఆదివారం ఈ భవనాన్ని ప్రారంభించాల్సి ఉంది. టర్కీ అధ్యక్షుడు రెసిప్ తయ్యిప్ ఎర్డొగాన్‌ప్రసంగం తర్వాత ఈ కాంప్లెక్స్‌ను తెరుస్తారు. ఉగ్రవాదాన్ని, ఉగ్రవాదులను ఎన్నటికీ ఉపేక్షించబోమని తుర్కియే అధ్యక్షుడు ఎర్డొగాన్ హెచ్చరించారు. పేలుడు జరిగిన ప్రాంతాన్ని అంతర్గత వ్యవహారాల మంత్రి యెర్లిఇకాయా సందర్శించారు. గాయపడిన అధికారులను అంకారా వర్సిటీ వైద్య బోధనాసుపత్రిలో చికిత్సకు చేర్పించినట్లు తెలిపారు. తుర్కియే పార్లమెంటు వద్ద జరిగినపేలుళ్లు నిస్సందేహంగా ఉగ్రవాదుల పనేనని పాక్ తాత్కాలికప్రధానిఅన్వరుల్ హక్ కాకకర్ పేర్కొన్నారు. ఈ దాడిపట్ల సౌదీ ప్రభుత్వం కూడా స్పందించింది. తుర్కియేకు తమ సంపూర్ణమద్దతు అందిస్తామని, ఉగ్రనిర్మూలనలో తోడుగా ఉంటామని ప్రకటించింది. పేలుడు జరిగిన కొన్ని గంటల తర్వాత తుర్కియే పార్లమెంటు సమావేశాలు యధావిధిగాప్రారంభం అయ్యాయి.

# దేశంలో కరోనా తాజా కేసులు - 56 మరొకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్1:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 56 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,838కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,366మంది కోలుకోగా 440మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,032కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,601కి చేరాయి.

# సమనసలో మహా సంకల్పయాత్ర

**అమలాపురం రూరల్, అక్టోబర్ 1, (ప్రభాతవార్త):**

రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీకి ఒక అవకాశం కల్పించాలని కోరుతూ ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు ఆధ్వర్యంలో చేస్తున్న మహాసంకల్పయాత్ర 16వ రోజు ఆదివారం అమలాపురం రూరల్ మండలం సమనస గ్రామంలో కొనసాగింది. తొలుత గ్రామదేవత పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించారు. పొత్తులో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి మహాసంకల్పయాత్రలో పాల్గొన్నారు. వీరంతా పార్టీ జెండాలు చేత బూని గ్రామంలో పర్యటించి వైకాపా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలంటు రాజబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంచిగంటి మాచర్రావు, మామిళ్ళపల్లి దొరబాబు, బోదూరి సుబ్బారావు, పొనకల ప్రకాష్, మామిళ్ళపల్లి సుబ్బరాజు, జలదాని కాశీ విశ్వేశ్వరరావు, జలదాని సూరిబాబు, తోట శ్రీనివాసరావు, బోదూరి కిట్టు, చింతలపూడి శేషగిరి, గొలకోటి బంగార్రాజు, మామిళ్ళపల్లి సతీష్, కడిమి చినబాబు, శెట్టుబత్తుల బాలకృష్ణ, పోతుమూడి రవికుమార్, చిక్కం సుధారాణి, ఆకుల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బాలయోగి జయంతి అన్నా కేంటిన్ కు ఏడాది.

**అమలాపురం,అక్టోబరు 1,ప్రభాతవార్త.**

దివంగత లోక్‌సభ స్పీకర్ జియంసీ బాలయోగి 72 వ జయంతి ఆదివారం అమలాపురం లో ఘనంగా నిర్వహించారు.ఆయన కుమారుడు హరీష్ బాలయోగి ఆద్వర్యంలో ఘాట్ వద్ద పలువురు నివాళులర్పించారు.ఉదయాన్నే హరీష్ నివాసంలో పూజా కార్యక్రమం నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,మాజీ ఎమ్మెల్యేలు అయితాబత్తుల అనందరావు,చిల్లా జగదీశ్వరి తదితర ముఖ్య నాయకులు బాలయోగికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బాలయోగి కోనసీమ అభివృద్ధికి,స్పీకర్ గా దేశానికి అలాగే పార్టీకి చేసిన సేవలను పలువురు నాయకులు గుర్తుచేశారు.ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్ళే విధంగా అందరూ కృషి చేయాలని పలువురు కోరారు.గత సంవత్సరం బాలయోగి జయంతి సందర్భంగా చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీ నేటితో సంవత్సరం పూర్తి చేసుకుందని హరీష్ తెలిపారు.ఒకపూటైనా ఆకలి తీర్చాలని ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నేటి వరకూ 72 వేల మందికి పైగా భోజన వసతిని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.తన తండ్రి బాలయోగి ఆశయం అయిన పేదలకు సాయపడే విధంగా ఈ క్యాంటీన్ ఏర్పాటు చేశానని హరీష్ తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీలు బొర్రా ఈశ్వర్రావు, సలాది బులి గంగరాజు, నాయకులు మెట్ల రమణబాబు,పెచ్చెట్టి చంద్రమౌళి, సలాది బాబూరావు, డొక్కా నాథ్ బాబు,మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, బొర్రా చిట్టబాబు,వంటెద్దు బాబు, వలవల శివరావు,పొలమూరి ధర్మపాల్,చింతా శ్రీను తదితరులు పాల్గొన్నారు.అలాగే స్వర్గీయ బాలయోగి జయంతి సందర్భంగా అమలాపురం ఆర్డీవో కార్యాలయం లో ఆర్ డి వో వసంత రాయుడు, తహశీల్దార్ శ్రీ పల్లవి నివాళులు అర్పించారు.



# పూడికతీత పనుల ద్వారా సుమారు 35 వేల ఎకరాలలోని పంటలకు ముంపు బారి నుండి రక్షణ:

## కలెక్టర్ హిమాన్షు శుక్లా

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

గోదావరి సెంట్రల్ డెల్టా లోని వాసాలతిప్ప మేజర్ డ్రైన్ ,దిగువ కౌశిక మేజర్ డ్రైన్ మరియు పంచనది మీడియం డ్రైన్ లు బంగాళాఖాతంలో కలిసే ప్రదేశంలో ఉన్న అల్లవరం మండలం నక్కా రామేశ్వరం మొగ శనివారం తెరుచుకుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఓ ప్రకటన లో తెలిపారు... అమలాపురం నియోజక వర్గం లో ని అమలాపురం ఉప్పలగుప్తం అల్లవరం మండలాల్లోని గ్రామాల పరిధిలో సుమారు 35 వేల ఎకరాల ఆయకట్టుకు ఈ మొగ ప్రతి సంవత్సరం సముద్రపు అలల కారణం గా పూడిపోవడం వలన ముంపు నీరు పంట పొలాలలో నుంచి దిగక పంట నష్టం జరుగుతందని.. ఈ విషయాన్ని గుర్తించిన ఇరిగేషన్ అధికారులు, జిల్లా యంత్రాంగం ఈ మొగ పూడిక తీత పనులు చేపట్టాలని నిర్ణయించి గత వారం సి యస్ ఆర్ నిధుల కింద 20 లక్షల రూపాయలు మంజూరు చేశామన్నారు. ఈ పూడిక తీత పనులు చేపట్టడం ద్వారా పంట పొలాల్లో మరుగు నీరు కిందకి దిగుతుందని తద్వారా 35 వేల ఎకరాలలో పంటలకు ముంపు బారి నుండి రక్షణ కలగడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందన్నారు. గత వారం నుంచి మొగ



పూడిక తీత పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయని.. శనివారం ఉదయం మొగ తెరుచుకుని సముద్రం లోకి నీరు విడుదల అయ్యిందన్నారు.. ఇంకా రెండు రోజుల లో పూర్తిగా మొగ పూడికతీత పనులు పూర్తవుతాయని తెలిపారు.

# "ఏక్ తారీక్ ఏక్ ఘంటే" స్ఫూర్తితో పరిశుభ్రత జిల్లాగా తీర్చిదిద్దుదాం:

## కలెక్టర్ మాధవీలత

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

నిత్య జీవన విధానం లో అభివృద్ధి తో పాటు పరిశుభ్రత కూడా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత పిలుపు నిచ్చారు.ఆదివారం ఉదయం స్వచ్ఛత హి సేవా కార్యక్రమం జిల్లా గ్రామ పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో లాలాచెర్వు జంక్షన్ నుండి దివన్ చెరువు గ్రామ పంచాయతీ లో ఆటో నగర్ వరకు హైవే పై , పుష్కర వనం పార్క్ దివన్ చెరువు (అటవీ శాఖ) శ్రమదానం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, డిపివో జేవి సత్యనారాయణ, ఎల్ డి ఎం డి వి ప్రసాద్, స్థానిక ప్రజా ప్రతినిధులు, శానిటేషన్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ డా కె. మాధవీలత మాట్లాడుతూ, దేశ ప్రధాని పిలుపు మేరకు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మునిసిపల్, గ్రామ పంచాయతీల పరిధిలో స్వచ్ఛత హీ సేవా - ఒకరోజు ఒక గంట కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం జరిగిందన్నారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, కొవ్వూరు, నిడదవోలు మునిసిపల్ ఏరియాలో, అన్ని గ్రామాల్లో పరిశుభ్రత పరిరక్షణ కార్యక్రమాలను నిర్వహించు కుంటున్నట్లు తెలిపారు. నిత్య జీవనంలో అభివృద్ధి తోపాటు పరిసరాల పరిశుభ్రత కి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అప్పుడే ప్రజలు ఎటువంటి అనారోగ్యానికి గురి కాకుండా ఆరోగ్యంగా జీవించడం సాధ్యం అవుతుందన్నారు. మనం ఎప్పుడైతే మన చుట్టూ ఉండే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకో గలుగుతామో, తద్వారా మన నగరం, గ్రామం జిల్లాలో కూడా పరిశుభ్రత పరిరక్షణ సాధ్యం అవుతుందని మాధవీలత పేర్కొన్నారు. నిన్నటి రోజున నగరంలో నిర్వహించుకున్న ఐ ఎస్ ఎల్ 2.0 కార్యక్రమం విజయవంతం కావడం జరిగిందని, అదే స్ఫూర్తి



కొనసాగించడం జరగాలన్నారు.

రాజానగరం శాసన సభ్యులు జక్కంపూడి రాజా మాట్లాడుతూ , స్వచ్ఛత పై ప్రజల్లో అవగాహన కోసం జిల్లాలో స్వచ్ఛత హీ సేవా - ఒకరోజు ఒక గంట కార్యక్రమం నిర్వహించుకున్నా మని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ఒక గంటకే పరిమితం కాకుండా నిత్య జీవితంలో ఒక భాగం కావాలన్నారు. సంక్షేమం, అభివృద్ధి తో పాటు పరిశుభ్రత కూడా ఎంతో కీలకం అన్నారు. ప్రధానమంత్రి పిలుపు మేరకు, రాష్ట్ర ముఖ్యమంత్రి దిశా నిర్దేశం లో జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు నిర్వహించ కుతున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రతిరోజూ ఒక గంట సమాజం లో పరిశుభ్రత పరిరక్షణ కోసం కార్యక్రమాలలో పాల్గొని, ఒక అలవాటుగా మార్చుకోవా లన్నారు.

# రమణయ్యపేట మార్కెట్ వద్ద స్వచ్ఛభారత్

## పాల్గొన్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రంబాల

**కాకినాడ రూరల్, అక్టోబర్ 1(ప్రభాతవార్త):**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఆదివారం రమణయ్యపేట మార్కెట్ వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమంలో యువ మోర్చా స్వచ్ఛభారత్ కన్వీనర్ గౌతు చెన్నారావు ,జిల్లా యువ మోర్చా అధ్యక్షులు అనపర్తి వెంకటేష్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రంబాల వెంకటేశ్వరరావు హాజరై కాయగూరలు మార్కెట్ లోని ప్రధాన వీధిని చీపురు చేతబట్టి శుభ్రం చేశారు .అనంతరం మీడియా తో రంబాల మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 2014లో భారతదేశంలో తలపెట్టిన స్వచ్ఛభారత్ మిషన్ ఇతర దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు . కాకినాడ స్మార్ట్ సిటీ నగరాలు ఉన్నత స్థాయిలో ఇంకా మెరుగుపడాలంటే కాకినాడ కార్పొరేషన్ అధికారులు పారిశుధ్య కార్మికులు చైతన్యవంతం కావాలని వారు చేసే పనిలో నీతి నిజాయితీ ఉండేవిధంగా తోడ్పడాలని అప్పుడే ప్రజలు కూడా సహకరిస్తారని అన్నారు. కాకినాడలో కొన్ని ప్రాంతాల్లో కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్య వైఖరి వీడి పారిశుద్ధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని రంబాల అన్నారు. స్వచ్ఛభారత్ కన్వీనర్ గౌతు చెన్నారావు మాట్లాడుతూ మోడీ ఆశయాలను యువత పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మరింత ముందుకు తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సలాది అనిల్ కుమార్, కొప్పిశెట్టి శ్రీనివాస్, పోలిశెట్టి అయ్యప్ప, తాళాల అబ్బాయ్ కాపు, తుమ్మలపల్లి బాబురావు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలలో ఆదిత్య విద్యార్థి ప్రతిభ

**గండేపల్లి అక్టోబర్ 1 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ విభాగానికి చెందిన ఫైనల్ ఇయర్ విద్యార్థి కె. దుర్గాప్రసాద్ ఇటీవల ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరు ఆధ్వర్యంలో ఐ.జి.ఎం.సి. స్టేడియం విజయవాడ లో నిర్వహించిన 36వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి అండర్-23 జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలలో 4%ః% 400 రన్నింగ్ రిలే లో ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ ను అభినందిస్తూ భవిష్యత్ లో మరిన్ని విజయాలు అందుకోవాలని శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫీజికల్ ఎడ్యుకేషన్ విభాగం అధిపతి జి. ప్రతాప్ రెడ్డి,కోచ్ వి.అఖిల్ తదితరులు విద్యార్థికి అభినందనలు తెలియజేశారు.



# పనిచేసే నాయకుడు జగన్ కు మరోసారి పట్టం కట్టండి..

## -రాష్ట్రాభివృద్ధికి తోడ్పాటు ఇవ్వండి

## -మాజీ మంత్రి తోట నరసింహం

**గండేపల్లి, అక్టోబర్ 1 (ప్రభాతవార్త):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలోనూ అభివృద్ధి చేస్తూ ప్రజా సంక్షేమం కోసం వినూత్న పథకాలను ప్రవేశపెడితూ పనిచేసే నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి మరొకసారి అవకాశం ఇచ్చి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని మాజీ మంత్రి తోట నరసింహం పేర్కొన్నారు. కాకినాడ జిల్లా గండేపల్లి లో తొండాపు రమణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నరసింహం ఆయన తనయుడు తోటరాంజీలో మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన జగ్గంపేట నియోజకవర్గం తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు దిగంగత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను అందించి వేలాది ఎకరాలను సస్యశ్యామలం చేయడం జరిగిందన్నారు. కోట్లాది రూపాయలతో త్రాగునీరు, ఫైర్ స్టేషన్, డిగ్రీ కళాశాల, గ్రామీణ ప్రాంత రోడ్లు అభివృద్ధి, ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణం పథకంలో ఇండ్లు, సంక్షేమ ఫలాలతో ప్రతీ ఒక్కరిని ఆదుకోవడం జరిగిందన్నారు. దీంతో తనను రెండుసార్లు ఎమ్మెల్యే గాను, మంత్రిగాను ఎంపీగాను ఆదరించిన ప్రజలకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానన్నారు. నేడు జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.త్వరలో జరగనున్న ఎన్నికలలో మరోసారి జగన్ కు పట్టం కట్టి రాష్ట్రాభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జోనల్ కోఆర్డినేటర్ గుల్లా ఏడుకొండలు, అత్తులూరి సాయిబాబు, రామకుర్తి మూర్తి, తోట అయ్యన్న, గఫూర్, తులా రాము, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నరసింహం అభిమానులు పాల్గొన్నారు.



# భావనారాయణ స్వామి ఆలయంలో కొనసాగుతున్న అన్నదానం

**కాకినాడ రూరల్, అక్టోబర్ 1(ప్రభాతవార్త):**

రూరల్ మండలం సర్పవరం గ్రామంలో అతి పురాతనమైన స్వయంభు శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ భావనారాయణ స్వామి ఆలయంలో ప్రతి ఆదివారం భక్తుల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్న అన్నదానంలో సుమారు 1200 మంది భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రభాకర్ రావు 500 కేజీ లు బియ్యం , మైలవరపు శ్రీనివాస్ పదివేల రూపాయలు నగదు, వసుమర్తి వెంకటలక్ష్మి పెరుగు అన్నదానం నిమిత్తం అందజేశారని ఆలయ చైర్మన్ పుల్ల నారాయణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు జోక సత్తిబాబు,పుల్ల వీర వెంకట సత్యనారాయణ, కంచి బద్రి,పుల్ల ధర్మరాజు, పుల్ల స్వాములు, శ్రీరామ్, చంద్రరావు, పారాయణం భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఆలయ రాజగోపురం ఎదురుగా ముక్తిక సరస్సు ఆధునీకరించేందుకు కొమర్తి శ్రీనివాస్ డబ్బై వేల రూపాయలు విలువగల ఆధునిక మోటర్లు ఆలయ చైర్మన్ కు అందజేశారు.



# ఘనంగా బాలయోగి జయంతి వేడుకలు..

**అంబాజీపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త..**

కోనసీమ అభివృద్ధి ప్రదాత, దివంగత లోక్ సభ స్పీకర్ గంటి మోహనచంద్ర బాలయోగి 72వ జయంతి వేడుకలను అంబాజీపేట మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో టిడిపి మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు దంతులూరి శ్రీనురాజు,గూడాల ఫణి ల ఆధ్వర్యంలో బాలయోగి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పుల్లేటికుర్రు టిడిపి గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు పబ్బినీడి రాంబాబు, దొమ్మేటి సురేష్ ల ఆధ్వర్యంలో జిఎంసి బాలయోగి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గోదావరి నదీ పరివాహక ప్రాంతాలలో చిన్న దీవిగా ఉన్న కోనసీమ ప్రాంతాన్ని ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన బాలయోగి ఎంతో మహోన్నతుడన్నారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకుడు వక్కలంక బుల్లియ్య సమకూర్చిన నూతన వస్త్రాలను పేదలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో సర్పంచి జల్లి బాలరాజు, నాయకులు బొంతు పెదబాబు, చిన్నం బాల విజయరావు, రవణం రాము, దువ్వూరు సురేష్, అయ్యగారి సూరిబాబు,అక్కల సత్తిబాబు, కొప్పినీడి ఈశ్వరరావు,దైవపు నందయ్య, పెదపూడి శ్రీనివాసరావు,పళ్ళ శ్రీను, గోడా వెంకట్రావు, కాసా నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# స్వర్గీయ బాలయోగి సేవలు మరువలేనివి.

**మామిడికుదురు. అక్టోబర్01 ప్రభాతవార్త.**

మాజీ లోకసభ స్పీకర్ స్వర్గీయ గంటి మోహన చంద్ర బాలయోగి సేవలు మరువలేనివని మామిడికుదురు మండల పార్టీ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్ పేర్కొన్నారు. బాలయోగి 72వ.జయంతి సందర్భంగా ఆదివారం పాశర్లపూడి సెంటర్లో ఉన్న బాలయోగి విగ్రహానికి పలువురు నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళలర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ బాలయోగి కోనసీమ ప్రాంతానికి, ప్రజలకు ఎనలేని సేవలు అందించారన్నారు.ఆయన హయాంలోనే కోనసీమ అభివృద్ధి చెందిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సూదా బాబ్జీ,బోనం బాబు, చుట్టుగుల్ల కిషోర్,మద్దాల పెదకాపు, చుట్టుగుల్ల దుర్గాదేవి,జాలెం సుబ్బారావు, కొల్లు ఏడుకొండలు,తోట పెద్దబ్బులు,కడలి నాగరాజు,కొండా జగదీష్,గంధం భాస్కరరావు,కోలా రాంబాబు,వర్ధినేని బాబ్జీ,కొల్లు నరసింహారావు, బొమ్మిడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం.

**మామిడికుదురు. అక్టోబర్01 ప్రభాతవార్త.**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఐదో విడత వాహన మిత్ర పథకం విడుదల చేసిన సందర్భంగా దీని ద్వారా లబ్ది పొందిన మామిడికుదురు మండలానికి చెందిన పలువురు ఆటో డ్రైవర్లు కృతజ్ఞతా భావంతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సెంటర్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ కశిరెడ్డి ఆంజనేయులు,సర్పంచ్ గౌస్ మొహిద్దీన్,ఎంపీటీసీ వర్ధినేని రాము,కొమ్ముల రాము,నెల్లి దుర్గాప్రసాద్, చిక్కం బుజ్జిబాబు, జక్కంపూడి వాసు, తులా గోపాలకృష్ణ,పితాని సురేంద్ర, ఆటో యూనియన్ అధ్యక్షుడు బళ్ళ మోహన్ కుమార్,కార్యదర్శి తోట సతీష్,ఇంగువ చిన వెంకన్న, జిన్నూరి రామకృష్ణ, పొన్నాడ తేజ తదితరులు పాల్గొన్నారు.



# యువత ఓటు హక్కు విలువ తెలుసుకోవాలి...కలెక్టర్

**చాగల్లు,అక్టోబర్01,ప్రభాత వార్త**

తూర్పు గోదావరి జిల్లా,ఆదివారం చాగల్లు పంచాయతీ కార్యాలయం వద్ద అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాధవీలత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, నియోజక వర్గంలో 103 సంవత్సరాలు నిండిన దాసరి పద్మావతి, మరో 85 సంవత్సరాలు నిండిన 14 మంది వృద్ధులను గుర్తించి సన్మానించుకోవడం జరిగిందన్నారు. ఎక్కువ సార్లు వారి ఓటు హక్కును వినియోగించు కొన్నందుకు గుర్తింపుగా 15 మంది వృద్ధులను సత్కరించు కోవడం జరిగిందన్నారు. ఇటువంటి సన్మాన కార్యక్రమం లో భాగస్వామ్యం అవ్వడం మంచి అనుభూతని ఇచ్చిందన్నారు. జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఇటువంటి వారి నుంచి తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలన్నారు. జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండే అర్హు లైన ఓటర్లందరినీ గుర్తించేందు కు ఎన్నికల సంఘం నియోజక వర్గంలో సర్వే నిర్వహించా మన్నారు . అర్హులైన ఓటర్లు ఓటు హక్కు పొందడమే కాకుండా తప్పని సరిగా వినియోగించు కొని ఓటు హక్కు శాతాన్ని పెంచే విధంగా కృషి చేయాలని హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీఓ ఎస్. మల్లిబాబు, తహిసిల్దార్ కే రాజ్యలక్ష్మి, ఎంపీడీవో బి రాంప్రసాద్, రెవిన్యూ సిబ్బంది, సీనియర్ సిటిజన్స్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# నిత్య జీవన విధానంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి.

**కడియం అక్టోబర్ 1 ప్రభాత వార్త:-**

ఏక్ తారీక్ ఏక్ ఘంటే స్ఫూర్తితో పరిశుభ్రత రహదారిగా తీర్చిదిద్దుదామని జాతీయ రహదారుల హైవే టెక్ మేనేజర్ సల్మాన్ అన్సారీ అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మోరంపూడి, బొమ్మూరు, వేమగిరి, కడియపులంక, జొన్నాడ 216(ఏ) జాతీయ రహదారికి ఇరువైపులా స్వచ్ఛత హి సేవా, శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దేశ ప్రధాని పిలుపు మేరకు స్వచ్ఛత హీ సేవా ఒకరోజు ఒక గంట కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం జరిగిందన్నారు. హైవేకు ఇరువైపులా ఉన్న గ్రామాల్లో పరిశుభ్రత పరిరక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిత్య జీవనంలో పరిసరాల పరిశుభ్రతకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అప్పుడే ప్రజలు ఎటువంటి అనారోగ్యానికి గురి కాకుండా ఆరోగ్యంగా జీవించడం సాధ్యం అవుతుందన్నారు. మనం ఎప్పుడైతే మన చుట్టూ ఉండే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకో గలుగుతామో తద్వారా మన నివసించే ప్రాంతం పరిశుభ్రత పరిరక్షణ సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఈ కృష్ణారావు, టెక్నికల్ ఇంజనీర్ శ్రీకాంత్, ఎచ్ ఓ యూ ఆఫీసర్ రవితేజ, ఓఎం మేనేజర్ ప్రమోద్ కుమార్, ఐఎంటి మేనేజర్ సురేష్ ఐయ్ అధికారి రమేష్, పెట్రోలింగ్ టీమ్, టోల్ టీమ్ పాల్గొన్నారు.



# చెత్త ఉడ్చారు...

## స్వచ్ఛతే హే సేవా కార్యక్రమాల్లో అధికారులు

**అమలాపురం రూరల్, అక్టోబర్ 1, (ప్రభాతవార్త):**

దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు అమలాపురం రూరల్ మండలంలో ఆదివారం జరిగిన స్వచ్ఛతే హే సేవా కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. వీరంతా గ్రామాల్లోని చెత్తాచెదారని ఉడ్చారు. చీపుర్లు, పార్లు చేత బూని డ్రైనేజీలను క్లీన్ చేశారు. కామనగురువు గ్రామ సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమాల్లో జిల్లా పంచాయితీ అధికారిణి వి కృష్ణకుమారి, జడ్పీటీసీ పందిరి శ్రీహరి రామ్ గోపాల్, ఎంపీపీ కుడిపూడి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజులపూడి భాస్కరరావు, ఎంపీటీసీ మెండు గంగాభవాని దుర్గాప్రసాద్, కార్యదర్శి రాజేశ్వరరావు, జేఏబీసీ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



# శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షులుగా "వీరబ్రహ్మం"..

**అంబాజీపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త..**

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా శాలివాహన సంఘం అధ్యక్షుడిగా మానేపల్లి వీరబ్రహ్మం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని మాచవరంలో కుమ్మరి, శాలివాహన సంక్షేమ సంఘ భవనంలో ఆదివారం జరిగిన సమావేశంలో 22 మండలాలకు చెందిన కుమ్మరి, శాలివాహనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా దాలిపర్తి భీమేశ్వరరావు, ట్రెజరర్ సఖినేటిపల్లి పెద్దిరాజు, లీగల్ అడ్వైజర్ ఎల్లా శేఖర్, ఉపాధ్యక్షులు పుల్లేటికుర్తి రత్నం, మంతెన శ్రీనివాసరావు, అంబటి వెంకట సుబ్రహ్మణ్యం, వీరవాసరపు సుబ్బారావు, గౌరవ అధ్యక్షులు వెల్ల పాండురంగారావు, అధికార ప్రతినిధి ఆదుర్తి నారాయణమూర్తి, ప్రచార కార్యదర్సులు ర్యాలీ శ్రీనివాస వడయార్, పాలకొల్లు వెంకటరమణ లు నియమితులయ్యారు. జిల్లా సంఘం నూతన సభ్యులను పలువురు అభినందించారు.



# వసతి గృహాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు... ఎమ్మెల్యే కొండేటి..

**అంబాజీపేట,అక్టోబర్ 1, ప్రభాతవార్త..**

ప్రభుత్వ వసతి గృహాల అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. మండలంలోని గంగలకుర్రుమెట్లకాలనీలో ఉన్న ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన దుప్పట్లను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దిఅన్ని వసతులను సమకూర్చారన్నారు. జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద, అమ్మఒడి తదితర పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని శ్రద్ధగాచదువకోవాలన్నారు. ప్రతీ ఒక్కరూ కష్టపడి.. ఇష్టంతో చదువుకుంటే మంచిఫలితాలు పొందవచ్చన్నారు. వసతి గృహంలో ఉన్న విద్యార్థులను హాస్టల్ వార్డెన్లు ప్రత్యేక పర్యవేక్షణతో ఉంటూ శ్రద్ధగా చదవించాలన్నారు. గ్రామ సర్పంచి కాండ్రేగుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ పేరి శ్రీనివాస్, ఎంపీటీసీనెల్లి పండు, దొమ్మేటి నాగన్న, వెన్నపు రాంబాబు, పితాని కాళీ, కుడుపూడి సత్తిబాబు,పలివెల సుబ్రహ్మణ్యం, నెల్లి సుబ్రహ్మణ్యం, యల్లమిల్లి నాగరాజు, నాగాబత్తుల శశి తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు అక్రమఅరెస్టుకు నిరసనగా రిలే నిరాహారదీక్షలు.

**కడియం అక్టోబర్ 1 ప్రభాతవార్త:-**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా ఆదివారం కడియం మండలం, మురమండ గ్రామంలో పెద్ద రామాలయం సెంటరులో రాజమహేంద్రవరం పార్లమెంటరీ కార్యదర్శి ప్రత్తిపాటి రామారావు చౌదరి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు గ్రామ ప్రజలతో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. కడియం ఎంపిపి వెలుగు బంటి వెంకట సత్యప్రసాద్, మాధవరాయుడు పాలెం సర్పంచ్ అన్నందేవుల చంటి తదితరులు దీక్షా శిబిరాన్ని సందర్శించి తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రత్తిపాటి సూర్యకుమారి, దేవళ్ళ రామ్మోహన్ రావు, గద్దే శ్రీధర్, ముత్యాల చినబాబు, పోతుల గిరి, పోతుల వీర్రాజు, గుణ్ణం శ్రీనివాస బ్రహ్మాజీ, వట్టికూటి రామారావు, ప్రత్తిపాటి వెంకట్రామయ్య చౌదరి, దేవళ్ల సత్తిబాబు, మేకా రామారావు, షేక్ వల్లీ, మిద్దే గోపీగౌడ్, వాసం శ్రీనివాస్, పల్లి సురేష్, తూలూరి వెంకట్రావు కోటిపల్లి రాము, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు



# జనసేన, టీడీపీలకు రాజ్యాధికారం తధ్యం -సువర్ణరాజు

**గోపాలపురం అక్టోబర్ 01, (ప్రభాతవార్త):**



గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసుకుంటే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీలకు రాజ్యాధికారం సాధించుకోవచ్చని గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజు అన్నారు. మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో 53 మందితో ఏర్పాటు చేసిన మండల కమిటిను ప్రకటించారు. గ్రామ కమిటీల ఏర్పాటుపై కార్యకర్తలతో చర్చించారు. మండల పార్టీ ఉపాధ్యక్షులు పోసిన గణపతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి జనసేనానీలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కార్యకర్తలను ఉద్దేశించి సువర్ణరాజు మాట్లాడుతూ.. కార్యకర్తలు బాధ్యతతో పని చేస్తే అధికారం రావడం ఖాయమని ధైర్యంగా ముందుకెళ్ళాలని హితవు పలికారు. రాజకీయ నేపధ్యం లేకపోయినప్పటికీ పార్టీ స్థాపించి రాష్ట్ర భవిష్యత్తు కోసం పవన్ కళ్యాన్ నిరంతరం శ్రమిస్తున్నారని, ఆయనను యువత ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. కేవలం పేద మధ్య తరగతి ప్రజలకు అధికారం ఇవ్వాలనే ఆశయంతోనే ఆయన పార్టీని నడిపిస్తున్నారని అన్నారు. టీడీపీ, జనసేన పార్టీలు రెండు దశబ్దాలు అధికారంలో ఉంటాయని, ఇది తధ్యమని సువర్ణరాజు ధీమా వ్యక్తం చేశారు. అప్పుల్లో ఉన్న ఈ రాష్ట్రాన్ని కాపాడలంటే ఈ రెండు పార్టీలు అధికారంలోకి రావాల్సిందేనన్నారు. ప్రతి పదవిలోను జనసేనాకు భాగస్వామ్యం ఉంటుందన్నారు. ఎన్నికల తరువాత వైసీపీ కార్యకర్తలు రోడ్లపై తిరిగే పరిస్థితి ఉండదన్నారు. గోపాలపురం నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ పై చాప కింద నీరుల ప్రజాభిమానం రోజురోజుకి విస్తరిస్తుందన్నారు. జనసేన కార్యకర్తలు ఎవరికి భయపడాల్సిన పని లేదని, పార్టీ ఎల్లవేళలా అండగ ఉంటుందని, తాను నిత్యం ప్రజాక్షేత్రంలో అందుబాటులోనే ఉంటానని సువర్ణరాజు ధైర్యం చెప్పారు. మండల పార్టీ అధ్యక్షులు పోల్నాటి రాజేంద్ర మాట్లాడుతూ.. గ్రామల్లో పార్టీని పటిష్టం చెసుకుంటే రాజ్యాంగబద్ధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పదవులు దక్కించుకోవచ్చని సూచించారు. టీడీపీ, జనసేన ఉమ్మడి పోటితో రాజ్యాధికారం తథ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలకా నాగేశ్వరరావు, డీ.సూర్యభగవాన్, పగడాల రాంబాబు, వడ్డి రాంలీలాధర్, ముప్పిడి రాజేష్, వీరమహిళ శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

**పిఠాపురం, అక్టోబర్ 1, ప్రభాతవార్త :**

ప్రభుత్వ ఆదేశాలు లో భాగంగా ఆదివారం పిఠాపురం శాసనసభ్యులు పెండం దొరబాబు ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్, సిబ్బంది స్వచ్ఛత హి సేవ కార్యక్రమం పిఠాపురంలో చేపట్టారు. ఉదయం 10 గం ల నుండి 11 గం ల వరకు "ఏక్ తారీఖు - ఏక్ ఘంట" కార్యక్రమం లో స్థానిక కోటగుమ్మం సెంటర్ వద్ద శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంకు పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు, మునిసిపల్ చైర్ పర్సన్ గండేపల్లి సూర్యవతి, కో ఆప్షన్ సభ్యులు గండేపల్లి వెంకట రామారావు (బాబి) లు ముఖ్య అతిధులుగా హాజరు అయ్యారు. దేశ వ్యాప్తంగా ఆయా ప్రాంతాలలో నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవ కార్యక్రమంను గంట పాటు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే దొరబాబు మాట్లాడుతూ నియోజకవర్గములో అంతా ఈ ఒక్క రోజు ప్రారంభించిన స్వచ్ఛత కార్యక్రమం ప్రతిరోజు అనుకూలమైన సమయాన్ని కేటాయించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ అభ్యున్నత ఆలోచనల ప్రకారం, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానూసారం క్రమం తప్పకుండా ప్రతిరోజు చేపట్టడం ప్రజలందరికీ ఆరోగ్యకరమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్లు కొత్తపల్లి పద్మ, పచ్చిమళ్ళ జ్యోతి, వార్డు కౌన్సిలర్లు, కో - ఆప్షన్ మెంబర్లు, మునిసిపల్ కమిషనర్ , మునిసిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, వార్డు సచివాలయం సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై భారీ వాహనాలు...

## విద్యుత్ వైర్లు ఉన్నాసరే రాకపోకలు...

**అమలాపురం రూరల్, అక్టోబర్ 1, (ప్రభాతవార్త):**

రోడ్లపై ఇష్టానుసారం భారీ వాహనాలు సంచరిస్తున్నాయి. ప్రమాదకర విద్యుత్ వైర్లు ఉన్నప్పటికీ లెక్కచేయకుండా రాకపోకలు సాగిస్తున్నారు. ఈ భారీ వాహనాల రాకపోకలు చూస్తుంటే 11 కెవి విద్యుత్ వైర్లకు తగిలేలా కనిపిస్తున్నాయి. ఇటువంటి వాహనాలు నడిపే ముందు విద్యుత్ శాఖ అధికారుల అనుమతులు పొందాల్సి ఉంది. కానీ అవేమి ఆవాహన చోధకులు పట్టించుకోకుండా భారీ వాహనాలను రోడ్లపై తిప్పేస్తున్నారు. కర్రలతో విద్యుత్ వైర్లను ఎత్తుతూ రోడ్లపై వాహనాలను నడుపుతూ ప్రమాదాలను కొనితెస్తున్నారు. ఆదివారం ఈ విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ ఏఈ హరిబాబు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని భారీ వాహనాలను నిలుపుదల చేశారు. విద్యుత్ వైర్లను కర్రలతో ఎత్తుతూ వాహనాలు నడపడం చట్టపరంగా నేరమన్నారు. విద్యుత్ పరంగా ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులంటూ వాహన చోదకులను ఏఈ ప్రశ్నించారు. విద్యుత్ శాఖ అనుమతులు తీసుకుంటే తమ సిబ్బంది సంఘటన స్థలానికి వచ్చి అక్కడ పరిస్థితులకు కనుగుణంగా విద్యుత్ ను నిలుపుదల చేసి భారీ వాహనాలు వెళ్లేలా సౌకర్యం కల్పిస్తారన్నారు. ఇలా అనుమతులు లేకుండా వాహనాలు నడిపితే ప్రజల ప్రాణాలకే ముప్పని హెచ్చరించారు. కానీ ఆ భారీ వాహన చోధకులు ఇవేమీ మాకు కొత్త కాదంటూ మొండిగా సమాధానం చెప్పడం చూస్తుంటే వారి బరితెగింపు అర్థమవుతోంది.



# కత్తిపూడిలో స్వచ్ఛత హి సేవ

## ఏక్ తారీఖ్ - ఏక్ ఘంటే

### అందరి భాగస్వామ్యంతో పరిసరాలు పరిశుభ్రత

**శంఖవరం అక్టోబర్ 1 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛత- హి -సేవ లో భాగంగా ఏక్ తారీఖ్ - ఏక్ ఘంటే కార్యక్రమాన్ని ఆదివారం కత్తిపూడిలో నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఆర్టీసీ కాంప్లెక్స్ కాకినాడ రోడ్డు లో సామూహిక పరిశుభ్రతా కార్యక్రమాలను చేపట్టారు. కత్తిపూడి గ్రామపంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శి వాడ్రేవు చక్రవర్తి పర్యవేక్షణలో స్వయంగా చీపురు పట్టి స్వచ్ఛతలో భాగస్వాములు అయ్యారు. ప్రజలను చైతన్య పరుస్తూ... స్వయంగా పరిసరాలను పరిశుభ్రం చేస్తూ..అందరికీ స్ఫూర్తినిచ్చారు.ఈ సందర్భంగా కార్యదర్శి చక్రవర్తి మాట్లాడుతూపరిసరాల పరిశుభ్రత ను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని సూచించారు.ప్రజల్లో కూడా చైతన్యం పెరిగినప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. పరిసరాల పరిశుభ్రత విషయంలో ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా తమ వంతు బాధ్యతను గుర్తించి సమన్వయంతో పని చేసినప్పుడే సమస్యలకు పరిష్కారం లభిస్తుంద న్నారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది వీరబాబు శివరామకృష్ణ స్థానిక ప్రజాప్రతినిధులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు



# భక్తిశ్రద్ధలతో వినాయక నిమర్జనం

## ఆకట్టుకున్న పువ్వుల అలంకరణ

**శంఖవరం అక్టోబర్1 ప్రభాతవార్త**

నవరాత్రుల పాటు పూజలు అందుకున్న వినాయకు ని ప్రతిమలు నిమర్జనోత్సవం ఘనంగా నిర్వహించారు శంకవరం మండలంలోని కత్తిపూడి నుక రత్నం వీధిలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాన్ని నవరాత్రుల పూజలు అనంతరం నిమర్జనం పురస్కరించుకొని

వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించిన వాహనాలపై స్వామివారి ప్రతిమ ను నుంచి మేళ తాళాలు తీన్మార్ , భజన కార్యక్రమం నిర్వహిస్తూ భారీ బాణసంచా కాల్చుతూ గ్రామ పురవీధుల్లో ఊరేగింపు గావించారు అనంతరం స్వామివారి నిమజ్జనం నిర్వహించారు




# ఘనంగా వయోవృద్ధుల దినోత్సవం

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 1 (ప్రభాతవార్త):**

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ డిసేబుల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో లాలాచెరువులోని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో నిర్వహించారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ . కె. ప్రత్యూష కుమారి మాట్లాడుతూతల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం, 2007 గురించి వివరించారు. మానసికంగా, శారీరకంగా వేధించిన వారిపై చట్ట పరమైన చర్యలు ఉంటాయని అలాంటి వారిపై ఫిర్యాదు చేయాలని తెలిపారు.వయోవృద్ధులు తమ ఆస్తిని పిల్లలు లేదా వారికి ప్రియమైన వారికి గిఫ్ట్ డీడ్ రూపంలో బదలీ చేసేటప్పుడు సదరు దస్తావేజులో (వారి పోషణ సంరక్షణ పట్టించుకోని పక్షంలో గిఫ్ట్ డీడ్ ను రద్దు చేసే అధికారాన్ని పెట్టుకునే విధంగా) ఉపసంహారణ షరతును జోడించడం మంచిదని న్యాయమూర్తి పేర్కొన్నారు. వయోవృద్ధులకు ఎలాంటి న్యాయ సమస్యలున్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలన్నారు.అనంతరం వృద్ధులకు రగ్గులు, దుస్తులు, చేతి కర్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసేబుల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ బి. రామ్ కుమార్, స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ స్థాపకులు జి. రాంబాబు లు పాల్గొన్నారు.



# ఆదిత్య అపూర్వ క్రీడాకారుల కలయిక

**గండేపల్లి అక్టోబర్ 1 (ప్రభాతవార్త):**

ఆదిత్య విద్యాసంస్థలలో గత 14 సంవత్సరాలలో వివిధ విభాగాలలో విద్యనభ్యసించి ఇంజనీరింగ్ పూర్తి చేసి వివిధ ప్రాంతాలలో ఉద్యోగాలు చేసుకుంటున్న ఆదిత్య అథ్లెటిక్స్ (పురుషులు మహిళలు) అందరూ కలిసి గత రెండు రోజులుగా సందడి చేశారు. గతంలో తాము ఆదిత్య తరపున వివిధ పోటీలలో పాల్గొని గెలుపొందిన విభాగాలలో మరలా ఒకసారి గుర్తుకు తెచ్చుకుంటూ ఆ మధుర స్మృతులను నెమరు వేసుకుంటున్న తరుణంలో ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ వారికి సరదాగా వారి వారి విభాగాలలో స్నేహపూర్వక పోటీలను నిర్వహించడం జరిగింది. క్రీడలంటేనే ఉత్సాహం క్రీడలంటేనే ఉల్లాసం మరలా పోటీ అనగానే పూర్వం వలె తన వయసును హోదాను మరిచి తమలోని క్రీడాకారుడు మెలుకున్నాడు . పోటీ రసవత్తరంగా సాగింది. 100,200,400 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్,షార్ట్ పుట్,డిస్కస్ త్రో,జావెలిన్ త్రో,4%శ% 400 రిలే పోటీలు (పురుషులు మహిళలు విడివిడిగా) నిర్వహించి విజేతలకు వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్.సతీష్ రెడ్డి చేతుల మీదుగా మెడల్స్ అందించి సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ రెండు రోజులపాటు ఎంతో ఉత్సాహంగా గడిపామని తాము చదివిన రోజులకు ఇప్పటికీ తమ ఆదిత్య కళాశాల ఎన్నో మార్పులు సంతరించుకుందని తమకు మంచి ఆతిథ్యం ఇచ్చిన కళాశాల యాజమాన్యానికి డా. సతీష్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డా. ఎం.శ్రీనివాసరెడ్డి, డా. డోలా సంజయ్,డా. ఆదిరెడ్డి రమేష్, డీన్ విద్యార్థి విభాగం జె.డి.వెంకటేష్,పి.డి. జి. ప్రతాప్ రెడ్డి, పాల్గొన్నారు. ఫీజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు విజయవంతంగా పోటీలు నిర్వహించారు.



# పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇద్దాం.. ఆరోగ్యకరమైన సమాజ నిర్మిద్దాం..

**గండేపల్లి అక్టోబర్ 1 (ప్రభాతవార్త):**

స్వచ్ఛ భారత్ నిర్మించాలనే "బాపు" కలలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు గండేపల్లి మండలం ఎన్.టి.రాజాపురంలో జెడ్.పి.టి.సి సభ్యురాలు పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు ఆధ్వర్యంలో స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇచ్చి ఆరోగ్య కరమైన సమాజం నిర్మాణానికి తోడ్పడాలని సూచించారు.రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను, చెత్తను తొలగించారు.స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా ప్రతి గ్రామం, వీధి, పట్టణం అంతటా స్వచ్ఛతను పాటించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. పరిసరాలను శుభ్రంగా చేసి, పిచ్చి మొక్కలను తొలగించి రోడ్లు పరిశుభ్రంగా తుడవడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.మురారి లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జాస్తి వసంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిపి చలగళ్ళ దొరబాబు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎన్.టి.రాజాపురం సర్పంచ్ బిక్కిన గంగాభవాని గంగాధర్, మురారి సర్పంచ్ కుక్కల ఆనందబాబు, ఈఒపిఆర్డీ మూర్తి, సెక్రటరీ తరంగిణి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, యువకులు, పంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 1 (ప్రభాతవార్త):**

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు కెనరా బ్యాంక్ రాజమండ్రి ప్రాంతీయ కార్యాలయం పరిధిలోని కెనడా బ్యాంక్ శాఖల సిబ్బంది రీజినల్ వ్యాప్తంగా స్వచ్ఛత హీ సేవ పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రాజమండ్రి వెంకటేశ్వర నగర్ వాకర్స్ పార్కులో జరిగిన కార్యక్రమంలో ఏజీఎం టి రవిచంద్ర మాట్లాడుతూ కెనరా బ్యాంక్ అనేక సామాజిక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించిందని మహాత్మా గాంధీ కి స్వచ్ఛాంజలి అయిన స్వచ్ఛత కార్యక్రమంలో తాను పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.అనంతరం రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందికి సేఫ్టీ ఫ్లోర్సంట్,అప్రాన్, గ్లౌజులను విరాళంగా అందించారు.



# ఆరిపోయే ముందు బాగా వెలుగుతుంది

## - మూడు నెలల్లో జగన్ ప్రభుత్వ కాలం చెల్లు

## - పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ...

**పిఠాపురం అక్టోబర్ 1 ప్రభాతవార్త :**

ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువన్నట్లు వైసిపి ప్రభుత్వం ఆగడాలు మితిమీరిపోతున్నాయని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ అన్నారు. జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా బాబుకు తోడుగా.. ఒక నియంత పై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహార దీక్షలు 19వ రోజు ఆదివారం కూడా చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వర్మ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసన తెలియజేస్తున్నామని అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా చంద్రబాబు నాయుడు చేపట్టబోయే నిరాహార దీక్షకు సంఘీభావంగా పెద్ద ఎత్తున పిఠాపురం నియోజకవర్గ వ్యాప్తంగా నిరాహార దీక్ష చేయనున్నట్లు చెప్పారు. జన సైనికులు వీర మహిళలు, వీవర్స్ నాయకులు దీక్షకు మద్దతు తెలిపారన్నారు. జగన్ ప్రభుత్వంలో ఎక్కడికక్కడ పోలీసులు హింసకాండా కూడిన దారుణమైన పరిస్థితులు ఉన్నాయన్నారు. ప్రజలందరూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పరిస్థితులను గమనిస్తున్నారని ఎక్కడికక్కడ కోపంతో రగిలిపోతున్నారని మరో మూడు నెలల్లో జగన్ ప్రభుత్వ కాలం చెల్లుతుందన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ జనసేన కలిసి అధికారం చేపడుతుందని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేయడం ఖాయమన్నారు. దీపం ఆరిపోయే ముందు వెలుగును ఎక్కువ ఇస్తుందన్న నానుడికి నిదర్శనంగా మరో మూడు నెలల్లో జగన్ కాలం చెల్లితుంది కాబట్టి జగన్ కార్యాచరణలున్నాయన్నారు. నారా లోకేష్ బాబును అరెస్ట్ చేయాలని ధ్యేయంతో పనిచేస్తున్నారని అది ఎట్టి పరిస్థితుల్లో సాధ్యపడదు అన్నారు. 19వ రోజు దీక్ష కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ వీవర్స్ సోదరులు, పొత్తులో భాగంగా జనసేన సైనికులు, వీర మహిళలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు సంఘీభావం తెలిపారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# బాల్యం నుంచే క్రాస్‌చెక్..



**వేగంగా సాగే** ప్రయాణంలో దారిలోని గతుకులేవీ పెద్దగా కనిపించవు. అదే దారిలో రెండోసారి వెళ్లినప్పుడు మాత్రం ఒక్కొక్కటిగా స్పష్టంగా తెలుస్తాయి. అందుకే 'కొన్ని విషయాల్లో వెనక్కి తిరిగి చూసుకోవడం చాలా అవసరం' అంటుంటారు. అదే విధంగా పరీక్షలు రాసే పిల్లలు రాసిన సమాధానాల్ని ఒకసారి క్రాస్‌చెక్ చూసుకుంటే మంచిది. లేదంటే, అక్కడో తప్పు ఇక్కడో తప్పు తొర్లిపోయి మార్కులు తగ్గే అవకాశం ఉంది. ఎంత బాగా చదివిన పిల్లలైనా, ప్రశ్నపత్రం చూడగానే వేగంగా జవాబులు రాసుకుపోయే క్రమంలో చాలా తప్పులే దొర్లుతాయి. భావమే ప్రధానంగా రాసే వేగంలో అక్షరదోషాలు దొర్లడం సహజం. జవాబుల్లో ఎంత విషయం ఉన్నా, అక్షర దోషాలు మూల్యాంకనం చేసేవాళ్లను ఇబ్బంది పెడ తాయి. ఫలితంగా ఎంత కష్టపడి రాశానని అనుకున్న మార్కులు మాత్రం పడవు. తప్పు లు అంటే మరీ అంత పెద్ద తప్పులే కానవసరం లేదు. చిన్న చిన్న అక్షర దోషాలు కూడా మొత్తం అర్థాన్నే మార్చేస్తాయి. కొన్నిసార్లయితే ఒక ప్రశ్నకు రాయాల్సి న విషయం మరో ఆన్సర్‌లోకి వచ్చి వాలిపోతుంది. కొంతమంది పిల్లలేమో నాలుగు ప్రశ్నలకు జవాబు రాయాల్సి ఉన్నా మూడిటికే రాసి 'అన్నీ రాసేశాం' అనుకుంటారు. ఇది మరీ నష్టదా యకం. అందువల్ల సమాధానాలన్నీ రాసిన తర్వాత మొత్తంగా ఒకసారి రీ చెక్ చేసుకోవడం మేలు. దానివల్ల తొలి విడతలో దొర్లిన తప్పులు మలివిడతలో దొరికిపోతాయి.

అయితే 'ఆన్సర్లన్నీ రాయడానికే టైమ్ సరిపోదు. ఇక క్రాస్ చెక్ చేసుకోవడం సాధ్యం? అన్న ప్రశ్నతలెత్తుతుంది. అలాంటప్పుడు పరీక్షల్లో 15 నిమిషాల ముందే ఆన్సర్స్ రాయడం పూర్తిచేసేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవలి. ఈ ప్రణాళికను అమలు చేసే తొలి ప్రయత్నం కొంత కష్టమే అనిపించవచ్చు. కానీ, ఆ తర్వాత అదే అలవాటవుతుంది. ఒక్కో ప్రశ్నకు 5 నిమిషాల చొప్పున సమయాన్ని మిగుల్చుకోగలిగితే 15 నిమిషాలు సులభంగా మిగులుతాయి. అయితే కొంత ముందు నుంచే సాధన చేస్తే, వార్షిక పరీక్షల నాటికి ఆ విద్య బాగానే అబ్బుతుంది. ఎంత కష్టపడి చదివారు. పరీక్షల్లో ఎంత వేగంగా రాసారన్నదే కాదుగా! తప్పులు లేకుండా ఎంత చక్కగా రాసారన్నది కూడా ముఖ్యం! నిజానికి ఈ క్రాస్ చెక్ చేసువడం వల్ల చదవడంలో పడ్డ కష్టానికి తగ్గ మార్కులు లభిస్తాయి. పైగా ఈ ధోరణితో మునుముందు జీవితంలో కూడా ఎక్కువ తప్పులు దొర్లకుండ జాగ్రత్త పడగలుగుతారు. అందుకే బాల్యం నుంచే క్రాస్‌చెక్‌ను పిల్లలకు నేర్పించడం తల్లిదండ్రులు ఒక పనిగా పెట్టుకోవాలి. ❑

# పరుగు వెనుక పర్యావరణహితం !



**పెద్ద చదువు, మంచి ఉద్యోగం! తనకు పేరు, ఇంట్లోవాళ్లకి సౌకర్యం.. మరి సమాజానికేంటి? ఇదే ఆలోచించారు గీతా బాలకృష్ణన్. యాభయ్యేళ్ల వయసులో వేల కిలోమీటర్లు పరుగుదీస్తున్నారు. ఆమె పరుగుతో ప్రజలకేం లాభమంటారా? అయితే ఆమె కథేంటో తెలుసుకుందాం...**

గీత... స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. ఈమెది కోల్‌కతా, మొదట్నుంచీ మంచి విద్యార్థి. దీంతో పెద్ద సంస్థల్లో ఉద్యోగ అవకాశాలొచ్చాయి. కానీ అవేమీ ఆవిడను ఆకర్షించలేక పోయాయి. దీంతో ఉద్యోగం కాదని 'ఆల్టర్నేటివ్ మెథడ్స్ ఆఫ్ కన్‌స్ట్రక్షన్' కోర్సులో చేరారు. ఇది గీతకు బాగా నచ్చింది. ఓ ఎన్‌జిఓతో కలిసి తక్కువ ఖర్చు, పర్యావరణహిత పద్ధతుల్లో నిర్మాణాలు చేపట్టడం మొదలుపెట్టారు.

అందరినీ ఈ బాటలో నడిపించాలని ఔత్సాహికులకు శిక్షణ ఇచ్చారు. ఈ క్రమంలో నేతకారుల కష్టాలను చూసినావిడ 'ద్వారక' పేరుతో వారికి వృత్తి నైపుణ్యాలతోపాటు మార్కెటింగ్ అవకాశాలూ కల్పించారు.

**విద్యార్థుల కోసం......** ఏటా పెద్ద సంఖ్యలో విద్యార్థులు జాబ్ మార్కెట్‌లోకి వస్తున్నారు. కానీ ఉద్యోగాల్లో చేరేది కొందరే. పుస్తక పరిజ్ఞానానికీ, పరిశ్రమ అవసరాలకీ మధ్య అంతరమే ఇందుకు కారణమని గ్రహించారు. గీత వాళ్లకోసం 2002లో 'ఎథోస్' ప్రారంభించారు. విద్యార్థులు ఆర్కిటెక్చరల్, ఇంజినీరింగ్ నిపుణులకు ఒకేచోటకి చేర్చే వేదిక ఇది. దీనిద్వారా విద్యార్థులకు వారి రంగాల్లో నూతన పోకడలు తెలుసుకోవడంతోపాటు, సందేహాలనూ తీర్చుకునే ఏర్పాటుచేశారు. తద్వారా చదువవ్వడంతోనే ఉద్యోగాల్లో కుదురుకునే వీలు కల్పించారు. స్టూడెంట్లకు పుస్తక పరిజ్ఞానం మాత్రమే సరిపోవడం లేదని భావించిన ఆమె కొన్నేళ్లక్రితం 'ఏస్‌ఎడ్జ్' ప్రారంభించి.. నామ మాత్రపు ఫీజుతో నిపుణుల ఆధ్వర్యంలో కోర్సులను అందిస్తున్నారు. ఆ కొద్ది మొత్తం కూడా డబ్బు కట్టామన్న బాధ్యత కోసమే అంటారామె.

**ఈ పరుగేంటి?** 2022.. 75వ స్వాతంత్ర్య వేడుకల రోజే ఎథోస్ 20వ వార్షికోత్సవాన్ని జరుపుకొంది. అప్పుడే కోల్‌కతా నుంచి ఢిల్లీకి పరుగు పెట్టాలని నిర్ణయించుకున్నారు గీత. 53 ఏళ్ల వయసులో సాహసాలు అవసరమా అన్నారంతా. 'సాహసం, రికార్డుల కోసం కాదు. పల్లెలకు వెళ్లండి. ఏ కాలమైనా హాయిగా, ప్రశాంతంగా అనిపిస్తుంది. ఇప్పటికీ సంప్రదాయ పద్ధతిలో కట్టే నిర్మాణాలూ అందుకు కొంత కారణమే. అభివృద్ధి పేరుతో సంబరం పడుతున్నాం కానీ సగం కాలుష్యానికి నిర్మాణ రంగమూ ఓ కారణం. అందుకే పర్యావరణ సమస్యలు, సామాజిక మార్పుతోపాటు డిజైనింగ్‌లో మార్పుల కారణంగా దేశంలో ఎలాంటి మార్పుల తేవచ్చో అవగాహన కల్పించాలనుకున్నా. అంటారామె. గత ఏడాది 1700 కి.మీ. పరుగుతీసిన ఆమె తాజాగా భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య 306 కి.మీ. పరుగుదీశారు. ఇరుదేశాల మధ్య సంప్రదాయ కట్టడాలు, వాటి ప్రత్యేకతలపై అవగాహన కల్పించడం దీని వెనుక ఉద్దేశమట. అవసరాలకు తగ్గ నిర్మాణాలు చేసే శక్తి ఇంజినీర్లు, ఆర్కిటెక్చర్లకు ఉంటుంది. సమానత్వం, ప్రజల అవసరాలతో పాటు సస్టెయినబిలిటీకీ ప్రాధాన్యమివ్వాలన్న సందేశాన్ని మోసుకెళుతున్నా నంటున్నారు గీత. ❑

## చెలి చిట్కా

ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి. ❑

# మీ గురించి మీకు శ్రద్ధ అవసరం

**కుటుంబ సభ్యుల నుంచి కొంచెం ప్రేమ, కాస్త గౌరవం.. మహిళలు ఆశించేవి ఇవే కదా! మరి మీ సంగతేంటి? మీపై మీకు ప్రేమ, గౌరవం ఉన్నాయా? ముందు మన గురించి మనం శ్రద్ధ తీసుకోవాలి.**



**అప్పుడే సంతోషంగా సాగగలమంటున్నారు మానసిక నిపుణులు.**

- మీకు మంచి అనిపించింది చేయండి. ప్రతిదీ ఇతరులు ఆమోదించాలని ఆశించొద్దు. అన్నీ అందరికీ నచ్చాలని లేదు. అంతమాత్రాన మీ ఇష్టాలను వదిలేసుకోవడం న్యాయం కాదు గదా! మీ కోసం మీరు కొంత సమయం కేటాయించు కోండి. అలాగే మీ ఆరోగ్యాన్ని మీరే చూసు కోవాలి. ఇంటి పనులతోనే అలుపొచ్చే సింది. ఇక వ్యాయామం ఏం చేస్తానులే అనుకోవద్దు. రోజులో కొంతసేపైనా వ్యాయామం చేయండి.
- పనుల ఒత్తిడితో అలసటగా అనిపిస్తే కాసేపు పక్కన పెట్టేసి నచ్చిన సినిమానో, కార్యక్రమమో చూడండి. సేదతీరినట్ల వుతుంది. ఎన్ని పనులున్నా కాసేపు ఏకాంతంగా గడపండి. మీ గురించి మీరు విశ్లేషించుకోండి. మీ వల్ల ఏదైనా పొరపాటు జరిగి వ్యధ చెందినా అవ తలి వారికి కారణం వివరించి, మరోసారి జాగ్రత్తగా ఉండండి, సరిపోతుంది.
- బంధువులను కలవడం, దూర ప్రాంతాలకు వెళ్లడం లాంటి కోరికలను సంవత్సరాల తరబడి వాయిదా వేయొద్దు. అలాంటివి జీవితంలో నిరాసక్తతని తప్పించి ఉత్తేజాన్ని నింపుతాయి. 4. వారానికోసారి అయినా మీకు తెలిసిన ఆటలు ఆడండి. నైపుణ్యాలు లేవని వెనకడుగు వేయొద్దు. ఒలింపిక్స్‌లో పోటీ ఏం పడట్లేదుగా! ప్రయత్నిం చండి. సరదాగా ఉంటుంది. అలాగే.. ఎప్పుడూ ఏ విషయం లోనూ ఇతరు లతో పోల్చుకోకండి. మీకు మీరే పోటీ, మీకు మీరే సాటి! అది గుర్తుంచుకోండి. సగం నిరాశ దూరమవు తుంది. ❑

# పండ్లా.. పళ్లాలా ?







**స్నాక్స్, చిరుతిళ్లతో అనేక ప్రయోగాలు చేస్తాం. మరి ఎప్పుడూ ఒకే రకం ప్లేట్ల లో ఎందుకు తినాలి? డిజైనర్ రకాలని ఎందుకు ప్రయత్నించకూడదు? ఓసారి వీటిని చూడండి. భలే ఉన్నాయి కదా? పిల్లలు కూడా ఇష్టంగా కాదనకుండా తినేస్తారు వీటిలో వడ్డిస్తే?ూా కదూ !**









# వంటగదే బ్యూటీపార్లర్



**మేని మెరుపును సొంతం చేసుకోవడానికి మీరు చేయని ప్రయత్నమంటూ లేదా? జిడ్డు చర్మాన్ని వదిలించుకోవడానికి రకరకాల సబ్బులు వాడుతున్నారా? మొటిమల్ని నివారించుకోవడానికి పలు రకాల క్రీమ్‌లు రాసుకుంటున్నారా? అయితే మీ వంట గదినే బ్యూటీపార్లర్‌లా మార్చుకుంటే ఈ సమస్యలన్నింటినీ ఇట్టే అధిగమించవచ్చు. అవును.. వంటగదిలో లభించే కొన్ని సహజ సిద్ధమైన పదార్థాలతో తయారు చేసిన ఫేస్‌ప్యాక్స్ వాడితే ఇలాంటి చర్మ సమస్యలు దూరమయ్యే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. ఇంతకీ అవేంటంటే..**

**గుమ్మడితో గుబాళించే అందం..**



**కావల్సినవి:** బాగా పండిన గుమ్మడి పండు గుజ్జు–2 చెంచాలు తేనె–అరచెచా, పాలు – అర చెంచా, దాల్చిన చెక్క పొడి– పావు చెంచా.

**తయారీ :** ముందుగా గుమ్మడి పండు గుజ్జును ఒక పాత్రలో తీసుకోవాలి. దీనిలో తేనె, పాలు దాల్చిన చెక్క, పొడి వేసి ముద్దగా కలుపుకోవాలి.

**షేషియల్ ఇలా...** ముందుగా ముఖాన్ని శుభ్రపరచుకొని కొద్దిసేపు ఆరనివ్వాలి. తర్వాత తయారు చేసుకున్న మిశ్రమాన్ని ముఖానికి రాసుకుని 15 నుంచి 20 నిమిషాలు అలాగే ఉంచాలి. తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకొని మెత్తటి గుడ్డతో తుడుచుకోవాలి. ఈ విధంగా 15 రోజుల పాటు క్రమం తప్పకుండా చేస్తే మీ ముఖం కాంతివంతమవుతుంది. గుమ్మడి పండులో విటమిన్'ఎ' ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల కంటికి ఎంతో మేలు జరుగుతుంది. ముఖంపై మొటిమలు పోయి చర్మం మృదువుగా మారుతుంది.

**ఈస్ట్ ఫౌడర్‌తో ఇలా...** కావాల్సినవి : కోడిగుడ్డు – ఒకటి, ఈస్ట్ పౌడర్– రెండు చెంచాలు, కలబంద గుజ్జు–ఒక చెంచా.

**తయారీ :** ముందుగా కోడిగుడ్డు తెల్లసొనను ఒక పాత్రలో తీసుకోవాలి. దానిలో ఈస్ట్ పౌడర్, కలబంద గుజ్జు వేసి ముద్దగా కలుపుకోవాలి.

**షేషియల్ ఇలా ...** ముందుగా తయారు చేసి పెట్టుకున్న మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని ఓ అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రంగా కడుక్కోవాలి. ఇలా చేయడం వల్ల ముఖం కాంతివంతమవుతుంది.

**ఓట్స్‌తో...** కావాల్సినవి : ఓట్స్ – ఒక చెంచా, మీగడ లేని పెరుగు–మూడు చెంచాలు, తేనె–ఒక చెంచా.



**తయారీ :** మెత్తగా పొడి చేసిన ఓట్స్‌లో పెరుగు, తేనె వేసి ముద్దగా అయ్యేంత వరకు బాగా కలుపుకోవాలి.

**ఫేషియల్ ఇలా!...** ఇలా తయారు చేసుకున్న మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని ఐదు నిమిషాల పాటు అలాగే ఉంచుకోవాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకుంటే సరిపోతుంది. ఈ ఫేషియల్ వల్ల చర్మానికి మృదుత్వం, తాజాదనం వస్తాయి.

**కోడిగుడ్డుతో కోమలంగా...** కావాల్సినవి : కోడి గుడ్డు–ఒకటి, నిమ్మరసం–ఒక చెంచా, పెరుగు–ఒక చెంచా,



**తయారీ :** ముందుగా కోడిగుడ్డులోని తెల్ల సొనను వేరు చేసి ఒక పాత్రలోకి తీసుకోవాలి. దీనిలో నిమ్మరసం, పెరుగు వేసి బాగా కలుపుకోవాలి.

**షేషియల్ ఇలా...** ముందుగా తయారు చేసి పెట్టుకున్న మిశ్రమాన్ని ముఖానికి పట్టించి దాదాపు 20 నిమిషాల పాటు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా కనీసం వారం రోజులపాటు క్రమం తప్పకుండా చేయడం వల్ల మీ చర్మంపై ఉండే జిడ్డు తొలగిపోయి కోమలంగా తయారవుతుంది. ❑

# కళ్లకి ఏ క్రీమ్?

**అందంలో కళ్లదీ ప్రధాన పాత్రే. అందుకే స్కిన్ కేర్ రొటీన్‌లో ఐ క్రీమ్ కూడా తప్పనిసరి అయ్యింది. మరి అది మీ అవసరాలకు తగినదేనా? సరిచూసుకోండి.**



- కళ్ల కింద నల్లని వలయాలు.. మనలో చాలామంది సమస్యే. లేత రంగు చర్మం ఉన్నవారికి ఇది మరీ ఎక్కువగా కనిపిస్తుం టుంది. నిద్రలేమి, కొన్ని రకాల అలర్జీలు ఇందుకు ప్రధాన కారణాలు. దీనికి కెఫిన్, విటమిన్ సి గుణాలున్న వాటిని ఎంచుకోవాలి. కెఫిన్ కళ్లకింది రక్తనాళాల వాపును తగ్గిస్తే.. విటమిన్ సి మెరుపును అందిస్తుంది.
- అలసిపోవడం, గంటల తరబడి నీరు తాగక పోవడం వంటివి కళ్లు ఉబ్బినట్లుగా చేస్తాయి. ఇలాంటివాళ్ల యాంటీ ఆక్సిడెంట్లు ఉండే వాటిని ఎంచుకోవడం మంచిది. గట్టి క్రీమ్ తరహావి కాకుండా జెల్ లేదా నీటి ఆధారిత మైన వాటిని ఎంచు కోవాలి. మసాజర్‌ను వాడితే ఇంకా మంచిది.
- కళ్లకింద ఎర్రబడటం, చిన్న దద్దుర్లు వంటివి అక్కడి చర్మం పొడిబారడం కారణంగా వస్తాయి. నూనె గ్రంథులు కుచించుకుపోవడం వల్ల ఇలా అవుతుంది. గ్లిజరిన్, హ్యాలురోనిక్ ఆసిడ్ ఉన్నవాటిని ఎంచుకోవాలి. ఇవి ఆ సున్నిత చర్మానికి కావాల్సిన తేమను అందిస్తాయి.
- ముఖంపై ముడతలు ముందు కనిపించేది కళ్ల దగ్గరే! మన ముఖకవళికలు, ఎండ ప్రభావం, కొల్లాజెన్ తగ్గడం.. ఇలా దీనికి బోలెడు కారణాలున్నాయి. పరిష్కారంగా రెటినాల్ ఉన్నవి ఎంచుకుంటే సరి. ఇది కొత్త చర్మ కణాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ❑

# గుమ్మానికి మామిడాకులెందుకు ?

**మామిడి, రావి, జువ్వి,** మర్రి, ఉత్తరేణి– ఆకులను పంచపల్లవాలంటారు. వీటిని శుభ కార్యాల్లో ఉపయోగిస్తారు. తోరణాలుగా మాత్రం మామిడాకులనే వినియోగిస్తారు. పండుగలు, వేడుకలు, వివాహాది సమయాల్లో గుమ్మానికి మామిడాకులను కట్టడం శుభ సూచకంగా వస్తున్న సంప్రదాయం. పూజా కలశంలోనూ మామిడాకులను ఉపయోగిస్తాం. రామాయణ, భారతాల్లో ప్రస్తావించిన దాన్ని బట్టి మామిడి ప్రేమ, సంపద, సంతానాభివృద్ధికి సంకేతం. మామిడాకుల్లోంచి విడుదలయ్యే ప్రాణ వాయువు వాతావరణాన్ని స్వచ్ఛంగా ఉంచుతుంది. ఎక్కువమంది గూమిగూడినప్పుడు ఎందురయ్యే మానిసక ఒత్తిడిని తగ్గిస్తుంది. గుమ్మాలకు మామిడాకులను తోరణాలుగా కట్టడం వలన పరిసరాల్లోని గాలి పరిశుభ్రమై ప్రాణవాయువు శాతం పెరుగు తుంది. మామిడాకుల్లో లక్ష్మీదేవి కొలువై ఉండటాన ఆర్థిక సమస్యలు తలెత్తవు. వాకిట్లో అలంకరించిన మామిడి తోరణం వల్ల దుష్టశక్తులు నశించి సానుకూల శక్తి పెరుగుతుంది. తద్వారా మనసు ప్రశాంతంగా ఉంటుందని పెద్దలు చెబుతారు. ❑



ఆధ్యాత్మికం

# ఉద్యోగాలతో భవిష్యత్‌ను ఇచ్చిన చంద్రబాబు - ఐటి ఉద్యోగులు

**నగరి, అక్టోబరు 1 ప్రభాతవార్త:** లక్షల మందికి ఐటీ ఉద్యోగాలతో భవిష్యత్‌ను ఇచ్చిన విజనరీ లీడర్ చంద్రబాబుని తప్పుడు కేసులు బనాయించి నిర్బందించి వేధించడం తగదని ఐటీ ఉద్యోగులు నిరాహారదీక్ష నగరిలో నిరాహారదీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరిలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుని అక్రమ అరెస్టును నగరిలో టీడీపీ నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్ష కార్యక్రమంలో ఐటీ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని లక్షలకుటుంబాలకు ఐటీ ఉద్యోగాలతో భవిష్యత్‌ని ఇచ్చిన విజనరీ లీడర్‌చంద్రబాబుని తప్పుడు కేసులు బనాయించి నిర్బందించి వేధించడం తగదని ఐటీ ఉద్యోగులు పేర్కొన్నారు. ఐటీ ఉద్యోగుల నిరాహారదీక్షలో పాల్గొన్న ఐ టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి గాలి గోపినాథ్ మాట్లాడుతూ ఏ ఆధారాలు లేని స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో



45 ఏళ్ళ రాజకీయ జీవితంలో ఎన్నో లక్షల మందికి జీవితాలను ఇచ్చారని, ఆయనను 73 ఏళ్ళ వయసులో 20 రోజులకుపైగా నిర్బంధించారని ప్రతిపక్ష నేతను జైలులోపెడితే ఓట్లు వస్తాయనే భ్రమలో జగన్ ఉన్నాడని, రానున్న రోజుల్లో ప్రజా కోర్టులో బుద్ధి చెబుతారని తెలిపారు. చెన్నై టీడీపీ ఫోరం అధ్యక్షుడు దాసిని చంద్రశేఖర్ మాట్లాడుతూ తన జీవితాన్ని ప్రజల కోసమే త్యాగంచేసిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు పెట్టి ఎందరికో ఉద్యోగాలు కల్పించారని తెలిపారు. బెంగళూరు ఐటీ ఉద్యోగి డి.జి.ధనపాల్ మాట్లాడుతూ చంద్రబాబుని రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటామని శపథం చేస్తున్నామన్నారు. ఇక్కడ మంత్రి పిచ్చికూతలు కూస్తున్నారని రానున్న రోజుల్లో వారికి చుక్కలు చూపిస్తామన్నారు. హైదరాబాద్‌లో పని చేస్తున్న సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్ట్ తాళ్లూరి ప్రసాద్‌బాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగున్నర ఏళ్లు అవుతున్నా రాష్ట్రంలోను నగరిలోను ఎలాంటి అభివృద్ధి చేపట్టలేదని, విజయపురం మండలం కోసలనగరంలోని పారిశ్రామిక పార్కులో ఎటువంటి కంపెనీలను తీసుకురాలేకపోయారని పేర్కొన్నారు. బెంగళూరులో పనిచేస్తున్న సాఫ్ట్‌వేర్ రావిళ్ళ ప్రత్యూష మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుకున్న విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకుని ఎన్నో వేల మంది ఉద్యోగాలు పొందారని, అలాంటి కేసులో చంద్రబాబుని ఇరికించడం అన్యాయమని, ఆయన త్వరలోనే బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఎం.రాజేష్, నర్రావుల లక్ష్మీపతి, డి.సునీల్‌కుమార్, చింతగుంపల నరేంద్ర, ఎం.దినకర్, కరవాటి రూప, పాదర్తి రాజేష్, బాబి చౌదరి, రావిళ్ళ ధనంజయలు, మోహన్, పి.హరి, వెంకటేష్ ప్రసాద్, ఐటీడీపీ సభ్యులు మాతయ్య, భాస్కర్‌రెడ్డి, సుధాకర్ యాదవ్, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రసాద్, కృష్ణన్, తులసిలింగం, బాలాజీ, బుజ్జిబాబు, మహేష్, మండల పార్టీ అధ్యక్షులు జి.జీవరత్నంనాయుడు(పుత్తూరు) డి.రవికుమార్(పుత్తూరు, రూరల్), జి.రమేష్‌బాబు(నగరి టౌన్), పి.వెంకటేశ్వరరావు(నింద్ర), జి.రమేష్‌రాజు(విజయపురం), ప్రధాన కార్యదర్శులు హేమావతి(వడమాలపేట), ఎన్.ఎన్.ధనపాల్(పుత్తూరు టౌన్), ఏ.బాలాజీ(పుత్తూరు రూరల్), పురుషోత్తంనాయుడు(నగరి రూరల్), తెలుగు మహిళలు లక్ష్మిప్రసన్న, గుణభూషణమ్మ రజని, మోహన్, తెలుగుదేశం నాయకులు నవత బాలాజీ, కె.బాలాజీ, సి.షణ్ముగరెడ్డి, ధనంజయ యాదవ్, నర్రా జయచంద్ర, గిరినాయుడు, డి.గంగాధరంనాయుడు, పురుషోత్తంనాయుడు, టి.నాగరాజు, గాలి రమేష్, టి.గిరిబాబు, అశోక్, మాణిక్యవాసన్, కపిల్ చౌదరి, నికేష్ కుమార్, కబిల్, శరత్, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.



# వాయులింగేశ్వరుని దర్శనానికి కదలివచ్చిన జనం

## రికార్డు స్థాయిలో పూజలు - ఇఓ స్వీయ పర్యవేక్షణ

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 1 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు., వరుస సెలవులతో ఆలయానికి భక్తులు తండోపతతండాలుగా వస్తున్నారు.ఈ నేపధ్యంలో ఆదివారం ఆలయం భక్తులతో కిక్కిరిసింది.ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీయే కనబడింది. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిట కిట లాడుతున్నాయి. ఓ వైపు ఎండ మాడు పగల గొడుతున్నా,మధ్యాహ్నం నుంచి వర్షం కురుస్తున్నా లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు. దాంతో వాయులింగేశ్వరుని దర్శనం కోసం భక్త జనులు సతమతమయ్యారు.ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలకు భక్తులు కదలి వచ్చారు.నెల రోజులుగా జనం లేక వెల వెల బోయిన ఆలయం మూడు రోజులుగా భక్తులతో కళ కళ లాడుతుంది, అయితే దళారుల పంట పండింది.ఆదివారం సుమారు 6వేల రాహుకేతుదోష నివారణ పూజలు జరిగాయి. అభిషేకాలు కకూడా 122 జరిగాయి. మహాన్యాసపూర్వక ఏకాధశ రుద్రాభిషేకాలు 41జరుగగా ప్రత్యేక దర్శన టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన భక్తులు పదివేల మంది.అధికారికంగా అందించిన సమాచారం మేరకు 30వేల మంది దర్శించుకున్నారు.ఆలయంలో డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, ఎఇఓ ధనపాల్,ప్రోటోకాల్ ఎఇఓ సతీష్‌మాలిక్‌లు ఎవ్వరైనా టిక్కెట్లు కొనుగోలు చేయాలని ఆదేశించటంతో ప్రత్యేక ప్రవేశ టిక్కెట్లు రికార్డు స్థాయిలో అమ్ముడు పోయాయి.

**బస సదుపాయం ఓ సమస్య:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని,ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు.గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఓ వికెసాగర్‌బాబు వచ్చిన భక్తులకు ప్రసాదాల అందుబాటుకు సంబంధించి పరిశీలించుకున్నారు. అయితే శనివారం రాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు. శివయ్యా! ఇదెక్కడి జనం అంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది. తిరుమలేశుని దర్శనం సులభతరం చేయటంతో ఇంకా రద్దీ పెరిగింది. ఓ వైపు బస్సులు, మరో రైళ్ళలో ఇంకొక వైపు కార్లలో తండోపతండాలుగా భక్తులు శివయ్య కరుణ కోసం పరుగులు తీస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపురేఖలుమార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది.

**సామన్య భక్తుల తిప్పలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది.ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది.దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి.వాటికి సంబంధించి కూడా సమాచారం లేదు. దాంతో ఆటోల డ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది.లాడ్జిల యజమానులతో కాంటాక్టు పెట్టుకొని నిలువునా దోచుకుంటున్నారు. భక్తుల నుంచి దోచుకకుంటున్న సొమ్మును లాడ్జిల యజమానులు సగం,ఆటోల డ్రైవర్లు సగం అంటూ పంచుకుంటూ నిలువు దోపిడి చేస్తున్నారు. భక్తుల ఆవేదనను పట్టించుకునే దిక్కు లేదు. శనివారం రాత్రి భక్తులు పోలో మని వచ్చారు. వచ్చిన వారికి తిండి కోసం ఉన్న కొన్ని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లులో కనీసం అల్పాహారం కూడా దొరక్క తిప్పలు పడ్డారు.కనీసం టీ కూడా దొరకని స్థితి.ఆలయానికి వచ్చే భక్తులకు కృష్ణారెడ్డి మండపంలో సమాచారం అందించి అక్కడే సెంట్రల్ రిసెప్షన్‌ను ఏర్పాటు చేస్తే కొంత వరకు ప్రైవేటు దోపిడి నుంచి భక్తుల్ని కాపాడిన వారౌతారు.

**పార్కింగ్ కోసం తిప్పలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహానాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కల్గించారు. కానీ ఎక్కడా నిలువ నీడ లేదు. ఎండలైతే తల మాడు పగలాల్సిందే. ఇలా భద్రత కరువై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దేవస్థానం ముక్కుపిండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప వారికి కనీస సదుపాయాలే కల్పించాలనే ధ్యాస లేకపోవటం శోచనీయం.



ఆశీర్వచన మండపంలో అలహాబాద్ హైకోర్టు జస్టిస్

# 15 నుండి 23 వరకు దసరా మహోత్సవాలు

**ఇంద్ర కీలాద్రి, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఆశీయూజ శుద్ధ పాడ్యమి నుండి శుద్ధ దశమి వరకు ది.15-10-2023 నుండి 23-10-2023 వరకు నిర్వహించుటకు దైవజ్ఞులు సూచించినందున దసరా మహోత్సవాల్లో 9 రోజుల్లో చేపట్టవలసిన ముఖ్య కార్యక్రమములు మరియు వైదిక కార్యముల వివరాల ప్రకారం అమ్మలగన్న అమ్మ శ్రీ కనకదుర్గమ్మ ది.15-10-2023, ఆశ్వీయూజ శుద్ధ పాడ్యమి ఆదివారం మొదటిరోజున శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి గాను, ది.16-10-2023, ఆశ్వీయూజ శుద్ధ విదియ సోమవారం రెండవరోజున శ్రీ గాయత్రీ దేవి గాను, ది.17-10-2023, ఆశ్వీయూజ శుద్ధ తదియ మంగళవారం మూడవరోజున శ్రీ అన్నపూర్ణదేవి గాను, ది.18-10-2023, ఆశ్వీయూజ శుద్ధ చవితి బుధవారం నాలుగవ రోజున శ్రీ మహాలక్ష్మి దేవి గాను, ది.19-10-2023, ఆశ్వీయూజ శుద్ధ పంచమి గురువారం అయిదవ రోజున శ్రీ మహా చండీదేవిగాను,

ది.20-10-2023, ఆశ్వీయూజ శుద్ధ షష్టి శుక్రవారం మూల నక్షత్రం ఆరవ రోజున శ్రీ సరస్వతి దేవి గాను, ది.21-10-2023, ఆశ్వీయూజ శుద్ధ సప్తమి శనివారం ఏడవ రోజున శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి గాను, ది.22-10-2023, ఆశ్వీయూజ శుద్ధ అష్టమి ఆదివారం ఎనిమిదవ రోజున శ్రీ దుర్గాదేవి గాను, ది.23-10-2023, సోమవారం తొమ్మిదవ రోజున తిదిద్వయం, ఆశ్వీయూజ శుద్ధ మహర్నమి సందర్భంగా ఉదయం 4 నుండి 12 గంటల వరకు శ్రీ మహిషాసురమర్దినీ దేవి, అదే రోజున మధ్యాహ్నం 2 నుండి 11 గంటల వరకు ఆశ్వీయూజ శుద్ధ విజయ దశమి సందర్భంగా శ్రీరాజరాజేశ్వరి దేవి గాను ఇంద్రకీలాద్రి మూలమూర్తి శ్రీ అమ్మవారు మరియు ఉపాలయం శ్రీ శివకామ సుందరీ దేవి అమ్మవార్లు దర్శనమివ్వనున్నారు.

- ప్రత్యేక ఖడ్గమాలార్చన ఉభయ రుసుము, సమయాలు :

మహామండప 6వ అంతస్థులో ఉదయం 5 నుండి 6 గంటల వరకు ఖడ్గమాలార్చనలో పాల్గొనుటకు ఉభయదాతలకు ఉభయ రుసుము రూ.5116/-లు నిర్ణయించడమైనది.

- ప్రత్యేక కుంకుమార్చన ఉభయ రుసుము, సమయాలు :

మహామండప 6వ అంతస్థులో మొదటి రోజు ఉదయం 10 నుండి 12 గంటల వరకు ది.16 నుండి 23-10-2023 వరకు ఎనిమిది రోజులు 2 షిఫ్టులుగా ఉదయం 7 నుండి 9 గంటల వరకు మరియు ఉదయం 10 నుండి 12 గంటల వరకు కుంకుమార్చనలో పాల్గొనుటకు ఉభయదాతలకు ఉభయ రుసుము రూ.3000/-లు, మూల నక్షత్రం రోజున రూ.5,000/-లు నిర్ణయించడమైనది.

- ప్రత్యేక శ్రీచక్రార్చన ఉభయ రుసుము, సమయాలు :

నిత్య లక్ష కుంకుమార్చన వేదికలో ఉదయం 9 నుండి 12 గంటల వరకు శ్రీచక్రార్చనలో పాల్గొనుటకు ఉభయదాతలకు ఉభయ రుసుము రూ.3000/-లు నిర్ణయించడమైనది.

- ప్రత్యేక చండీయాగం ఉభయ రుసుము, సమయాలు :

నిత్య చండీహోమ యాగశాలలో ఉదయం 9 నుండి 12 గంటల వరకు ఖడ్గమాలార్చనలో పాల్గొనుటకు ఉభయదాతలకు ఉభయ రుసుము రూ.4000/-లు నిర్ణయించడమైనది.

- పరోక్ష ప్రత్యేకపూజలు :

దసరా నవరాత్రి మహోత్సవాల్లో పరోక్ష పూజలు 9 రోజులు జరుపుకొనుటకు ఒక్కో పరోక్ష పూజకు రూ.20,000/-లు చెల్లించిన ఎడల పరోక్ష పూజ అనంతరం సేవదారునికి ప్రసాదం పోస్టుద్వారా పంపబడుతుంది.

- ప్రత్యేక పూజ టికెట్లు వివరం :

పరోక్ష మరియు ప్రత్యక్ష ప్రత్యేక పూజల్లో పాల్గొనువారు 7వ అంతస్థులో అమ్మవారి దర్శనానంతరం మల్లిఖార్జున మండపమునకు వెళ్లు దారిలో మొదటగా చీరల కౌంటరు ఎదురుగా గల ఆర్జిత సేవా కౌంటరు నందు గాని లేదా వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.కనకదుర్గమ్మ.వోఆర్‌జి' నందు గాని పొందవచ్చును.

- లోక సంక్షేమానికి సూర్యోపాసన:

దుర్గమ్మ ఆలయంలో ప్రతి ఆదివారం నిర్వహించే సూర్యోపాసన వేదోక్తంగా అర్చకస్వాములు నిర్వహించారు. సూర్యనమస్కారాలు, సౌర, అరుణ పారాయణ, ఆదిత్య హృదయం పఠించిన వేదపండితులు సూర్యునికి ప్రీతిపాత్రమైన ఎర్రని పూలు, గోదుమ నూక పాయసం, అన్నపాయసం నైవేద్యాలు సమర్పించి ధూప, దీప అర్చనలు నిర్వహించి, పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులకు ప్రసాదంగా అందచేశారు.

- శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ప్రముఖులు :

ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కొలువైయున్న శ్రీస్వామి అమ్మవార్ల దర్శనార్థం ఆదివారం అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.రమేష్'లు రాగా, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ వారిని ఆలయ మర్యాదలతో స్వాగతించి,

దర్శనానంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ప్రసాదము, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందచేయగా, వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. కార్యక్రమంలో పైవారితో పాటు ట్రస్ట్‌బోర్డు సభ్యులు బుద్దా రాంబాబు పాల్గొన్నారు.

# పనిచేసే నాయకుడు జగన్..మరోసారి పట్టం కట్టండి

## రాష్ట్రాభివృద్ధికి తోడ్పాటు ఇవ్వండి- మాజీ మంత్రి తోట నరసింహం

**కాకినాడ,అక్టోబర్ 1, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలోనూ అభివృద్ధి చేస్తూ ప్రజా సంక్షేమం కోసం వినూత్న పథకాలనున ప్రవేశపెడుతూ పనిచేసే నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి మరోసారి అవకాశం ఇచ్చి రాష్ట్రాభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని మాజీ మంత్రి తోట నరసింహం పేర్కొన్నారు. కాకినాడ జిల్లా గండేపల్లిలో తొండాపు రమణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా



మాజీ మంత్రి నరసింహం ఆయన తనయుడు తోటరాంజీలో మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన జగ్గంపేట నియోజకవర్గం తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నేతృత్వంలో తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను అందించి వేలాది ఎకరాలను సస్యశ్యామల ం చేయడం జరిగిందన్నారు. కోట్లాది రూపాయలతో త్రాగునీరు, ఫైర్ స్టేషన్, డిగ్రీ కళాశాల, గ్రామీణ ప్రాంత రోడ్లు అభివృద్ధి, ఇళ్ల స్థలాలు , గృహ నిర్మాణం పథకంలో ఇండ్లు, సంక్షేమ ఫలాలతో ప్రతీ ఒక్కరిని ఆదుకోవడం జరిగిందన్నారు. దీంతో తనను రెండు సార్లు ఎమ్మెల్యేగానూ, మంత్రిగానూ , ఎంపిగానూ ఆదరించిన ప్రజలకు ప్రతీ ఒక్కరికి రుణపడి ఉంటానన్నారు. నేడు జగన్మోహనరెడ్డి నేతృత్వంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు తనవంతుగా కృషిచేస్తానన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో మరోసారి జగన్‌కు పట్టం కట్టి రాష్ట్రాభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జోనల్ కోఆర్డినేటర్ గుల్లా ఏడుకొండలు, అత్తులూరి సాయిబాబు, రామకుర్తి మూర్తి, తోట అయ్యన్న, గపూర్, తులా రాము, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నరసింహం , అభిమానులు పాల్గొన్నారు.

# పెరిగిన భక్తుల రద్దీతో హుండీ ఆదాయం రూ.113.98కోట్లు

**తిరుమల,అక్టోబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** రోజు వారీగా కలియుగప్రత్యక్షదైవమ్ వేంకటేశ్వర స్వామి దర్శనానికి లక్షమంది వరకు భక్తులు తిరుమలకు చేరుకుంటున్నా....రోజుకు సరాసరి 80వేలమందికి దర్శనం చేయిస్తున్నారు. స్వామివారి దర్శనంలో సర్వదర్శనమ్ టైమ్‌స్లాట్ టోకెన్లు 25వేలు, దివ్యదర్శనం టోకెన్లు 15వేలు, ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు టిక్కెట్లు 25వేలు, ఆర్జితసేవలు మరో ఐదువేల వరకు ,విఐపి బ్రేక్ దర్శనాలు మరో ఐదువేలమంది వరకు ఉంటున్నారు. దేశవిదేశాల్లోని ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్యను గమనిస్తే గణాంకాలు మాత్రం భక్తుల సంఖ్యతోబాటు వెంకన్న హుండీ ఆదాయం కూడా పెరుగుతోంది. ఈ ఏడాది ప్రతినెలా 25లక్షలమంది వరకు భక్తులు దేవుడ్ని దర్శనం చేసుకున్నా గత నెలలో స్వామివారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు తొమ్మిదిరోజులు జరిగాయి. అయినా భక్తుల సంఖ్య మాత్రం నామ మాత్రంగానే ఉంది. సెప్టెంబర్ నెలలో మొత్తం 21,01,758మంది భక్తులు తమ ఇష్ట దైవాన్ని దర్శించుకోగా మొక్కుబడుల రూపంలో కానుకలుగా హుండీలో సమర్పించిన ఆదాయం సుమారుగా 113.98కోట్ల రూపా యలు చేకూ రింది. సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన తొమ్మిదిరోజులు రోజువారీగా హుండీ ఆదాయం 3కోట్లు దాటలేదంటే అతిశయోక్తి లేదు.





# కొండపై లక్షకుపైగా భక్తులు

## -వెంకన్న సర్వదర్శనానికి 36గంటలు

**తిరుమల,అక్టోబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన పెరటాసి మాసం....ఆపై వారాంతం వరుసగా శని,ఆదివారాలతో బాటు సోమవారం కూడా దేశవ్యాప్తంగా సెలవులు రావడంతో ఏడుకొండలు భక్తజన సంద్రంగా మారాయి. గత రెండురోజులుగా తిరుమలలో రెండులక్షలమందికి పైగా భక్తులు వెంకన్న దర్శనార్థం గంటలుగంటలు వేచిఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. టిటిడి అధికారుల పర్యవేక్షణ కొరవడి ...భక్తులు వెలుపల క్యూలైన్లలో కనీస సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారు. ఆదివారం మధ్యాహ్నానికి భక్తుల లైన్లు మూడుకిలోమీటర్లు దూరం వరకు విస్తరించి కల్యాణవేదిక వద్దకు చేరాయి. తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు వెలుపలకు చేరాయి. వెలుపల క్యూలైన్లులో భక్తులు వేలాదిమంది బారులుతీరి నిలబడ్డారు. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 40గంటలు సమయం పడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో 10గంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. తమతమ మొక్కుబడులు తీర్చుకునేందుకు సామాన్యభక్తులు పెద్ద సంఖ్యలో ఏడుకొండలకు చేరుకొంటున్నారు. ఆదివారం సాయంత్రం వరకు 52వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

**-నేడు ఎస్ఎస్‌డి టోకెన్లు రద్దు..** పెరటాసి నెల రద్దీ కారణంగా నేడు ఎస్ఎస్‌డి టోకెన్లను టిటిడి రద్దు చేసింది. భక్తులు ఈ విషయాన్ని గమనించి తమ తీర్థయాత్రను రూపొందించుకోవాల్సిందిగా టిటిడి విజ్ఞప్తి చేసింది.

# ఆధారాలు లేని అక్రమ కేసులు ఎత్తివేయాలి

## - చంద్రబాబు నాయుడి మాస్కులతో వికలాంగుల నిరసన



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,అక్టోబర్ 1, ప్రభాతవార్త :** ఆధారాలు లేని అక్రమ కేసులు ఎత్తివేయాలని మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడి మాస్కులతో వికలాంగులు వినూత్న నిరసన తెలిపారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రావులపాలెం పార్టీ కార్యాలయం వద్ద 19వ రోజు వికలాంగులు, క్లస్టర్-7 ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ చంద్రబాబు నాయుడిపై అక్రమ కేసులు పెట్టడం కాదని ఆధారాలు చూపించాలని వికలాంగులు కోరడాన్ని అభినందించారు. ఆధారాలు లేని కేసులు ఎత్తివేయాలని జగన్ ప్రభుత్వాన్ని

వికలాంగులు కోరుతున్నారంటే చంద్రబాబు నాయుడిపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని సత్యానందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్-7 వాడపాలెం, పలివెల, గంటి గ్రామాల నాయకులు, దివ్యాంగులతో పాటు రాష్ట్ర కార్యదర్శి కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు పాల్గొన్నారు.

# చంద్రబాబు విషయం పై కామెంట్ చేయను మళ్లీ అక్కడే స్పీకర్ తమ్మినేని ఘాటు వ్యాఖ్యలు

**తిరుమల, అక్టోబర్ 1 ప్రభాతవార్త ప్రతినిధి :** తిరుమల శ్రీ వారిని స్పీకర్ తమ్మినేని సీతారాం దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ టిడిపి సభ్యులు అసెంబ్లీలో ప్రవర్తించిన తీరుని ప్రజలందరూ చూశారని, టిడిపి సభ్యుల ప్రవర్తనను మీడియా సమర్ధిస్తుందా అని ప్రశ్నించారు. శృతి మించిన



వ్యవహారాన్ని ప్రజలు క్షమించరని సీతారాం అన్నారు. గతంలో ఎందరో ప్రతి పక్ష సభ్యులు అసెంబ్లీలో ఎంతో గౌరవప్రదంగా వ్యవహరించారని, ప్రతిపక్ష సభ్యులు వేసే ప్రశ్నలకు ప్రభుత్వానికి నరాలు తెగిపోయేవని అన్నారు. రాజకియ చౌకబారు అయ్యాయంటూ మాజీ రాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేసిన వ్యాఖ్యాలు నిజమేనని ఈ సందర్భంగా ప్రస్తావించారు.

స్కిల్ డెవలప్మెంట్ అక్రమ కేసులో మాజీ సిఎం, టిటిడి అధినేత చంద్రబాబు అరెస్టు పై స్పందించాల్సిన అవసరంలేదనంటూ స్పీకర్ తమ్మినేని సీతారాం బాధ్యతారాహిత్యంగా మాట్లాడారు.

# 29న చంద్రగ్రహణం - దర్శనాలు నిలుపుదల

# మూసివేయనున్న శ్రీవారి ఆలయం

**తిరుమల, అక్టోబర్ 1 ప్రభాతవార్త ప్రతినిధి :** పాక్షిక చంద్రగ్రహణం కారణంగా ఈనెల 29వ తేదీ తెల్లవారుజామున తిరుమల శ్రీ వారి ఆలయ అక్టోబర్ 28 రాత్రి మూసివేస్తారు. అక్టోబర్ 29న తిరిగి తెరవబడుతుంది. 29వ తేది తెల్లవారు జామున 1.05 నుండి తెల్లవారుజామున 2.22 గంటల మధ్య పాక్షిక చంద్రగ్రహణం గంటలకు పూర్తవుతుంది. కాబట్టి అక్టోబర్ 28న రాత్రి 7.05 గంటలకు ఆలయ తలుపులు మూసివేయనున్నారు. గ్రణ సమయానికి 6 గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ.ఈనెల 29వ తేది తెల్లవారుజామున 3.15 గంటలకు ఏకాంతంలో శుద్ధి, సుప్రభాత సేవ నిర్వహించి ఆలయ తలుపులు తెరుస్తారు. చంద్రగ్రహణం కారణంగా ఎనిమిది గంటల పాటు ఆలయ తలుపులుమూసి వుంటాయి. ఈ కారణంగా సహస్ర దీపాలంకార సేవ, వికలాంగులు, వయోవృద్ధుల దర్శనం అక్టోబర్ 28న రద్దు చేశారు.





తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం(అరసం) రాష్ట్ర తృతీయ మహాసభలో మాట్లాడుతున్న పెనుగొండ లక్ష్మీనారాయణ

# కవులు, రచయితల ఐక్య సంఘటన అవసరం

## 'అరసం' జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** దేశంలో నెలకొన్న దారుణమైన పరిస్థితుల్లో కవులు, రచయితల ఐక్య సంఘటన అవసరమని అఃల భారత అరసం అద్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు.పాలకులు ద్వారానే భారతదేశంలో ఫాసిజం,అడుగు పెడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం(అరసం) రాష్ట్ర మూడవమహాసభలు హైదరాబాద్ బొగ్గుల కుంట డాక్టర్ సి.నారాయణరెడ్డి నగర్ సారస్వత పరిషత్తు ఆదివారం ప్రారంభమయ్యాయి. తొలుత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పూర్వ అరసం ప్రధాన కార్యదర్శి ఏటుకూరి ప్రసాద్ నారాయణరెడ్డి నగర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అరసం పతాకాన్ని ఆవిష్కరించారు. అరసం వర్ధిల్లాల్లి నినాదించారు.అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన శాలను జాతీయ ఇష్టా ఉపాద్యక్షులు కందిమళ్ల ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. అరసం రాష్ట్ర అద్యక్షులు ఆర్.వి.రామారావు సభాధ్యక్షతన జరిగింది.ఈసందర్భంగా పెనుగొండ లక్ష్మినారాయణ మాట్లాడుతూ ఆర్దిక ప్రయోజనాల కోసం మణపూర్‌లో రెండు తెగాల మధ్య అల్లర్లను సృషించారని, మెజార్టీ తెగను ప్రభుత్వమే ప్రొత్సహిస్తోందని విమర్శించారు. అ రాష్ట్రంలో ఆటవీక కార్యకలాపాలు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ప్రజా సాంస్కృతిక పునర్నిర్మాణం అవసరమని కె.శ్రీనివాస్ అన్నారు.పాలకులు మారినా వారు వేసిన విష బీజాలను తొలగించేందుకు దశాబ్దాల కాలం పడుతుందని, వాటిని తొలగించడం సాంస్కృతిక ఉద్యమం ద్వారానే సాధ్యమన్నారు..గౌరీ లంకేష్ ఘటన ఇందులో భాగమన్నారు.అదివాసులు,దళితులపైన కూడా మతత్వం ప్రభావం పడుతుందని ఆవేధన వ్యక్తం చేశారు.ఔదేశ్ రాణి మాట్లాడుతూ మనుషులను చంపాలని ఏమతం చెప్పడం లేదన్నారు..ఎటుకూరి ప్రసాద్ మాట్లాడుతూ జాతీయ వాదం,మతోన్మాదం అనేరెండు కాళ్లపై కేంద్ర ప్రభుత్వం పయనిస్తుందన్నారు..ఆర్.వి.రామారావు మాట్లాడుతూ జాతీయ పేరుతో మతోన్మాదం వెయ్యి పడగలతో వచ్చిందన్నారు. ఈ సమావేశంలో అరసం ప్రధాన కార్యదర్శి రాపోలు సుదర్శన్ ఆహ్వానం పలుకగా,అరసం రాష్ట్ర కార్యదర్శి డి.కమలారెడ్డివందన సమర్పణ చేశారు. కమలారెడ్డి రచించిన నా జ్ఞాపకాలు,నాలేశ్వరం,శంకరం రచించి కవితా ప్రవంతి పుస్తకాలను కె.శ్రీనివాస్ పాటు అరసం నేతలు ఆవిష్కరించారు.



సిపిఐ సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

## చట్టసభల్లో వామపక్షాలు లేకపోతే పేదలకు అన్యాయం

### సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త :** పేద బడుగుబలహీనవర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతందని సిపిఐ జాతీయకార్యవర్గసభ్యులు చచాడ వెంకటరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.హుస్నాబాద్ డివిజన్‌లోని అక్కన్నపేట మండలం గౌరవెల్లిలో సిపిఐ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ నిరంతరం పేదలకోసం పోరాటాలు చేస్తూ ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తున్న కమ్యూనిష్టులను సభలకు పంపాల్సిన అవవసరం ఎంతైనా ఉందని ఉద్ఘాటించారు.పదవులు అనేవి ప్రజలకోసమేనని వారి కోపం ఎంత మాత్రం కదాని అన్నారు.ఈ కరువు ప్రాంతంలలో జలవనరుల కోసం శ్రమించి పోరు చేసిన కమ్యూనిష్టులను కాదని నేటి పాలకులు ఇవనీఈ్న తామే చేశామని గొప్పలు యెప్పుకుంటున్నారని మండిపడ్డారు. మతోన్మాద ముసుగులో దేశాన్ని పాలిస్తున్న బిజెపి తీరువల్ల దేశానికి ఎంతో ప్రమదకరమని దుయ్యబట్టారు.బిజెపిని నిలువరించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు.

## కోర్టు తీర్పు మేరకు అప్‌గ్రేడ్ పండిట్ పోస్టులకు పదోన్నతులు ఇవ్వాలి

### మిగిలిన వారిని స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేయాలి

### ప్రభుత్వానికి టిఎస్‌యుటిఎఫ్ డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** కోర్టుతీర్పుకు అనుగుణంగా అప్‌గ్రేడెడ్ పండిట్, పీఈటీ పోస్టులకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. పదోన్నతులు పొందగా మిగిలిన పండితులను, పీఈటీలను స్కూల్ అసిస్టెంట్స్‌గా అప్‌గ్రేడ్ చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. జీవో నంబర్ 15 ద్వారా స్కూల్ అసిస్టెంట్స్‌గా అప్‌గ్రేడ్ చేసిన 10479 భాషాపండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులకు హైకోర్టు తీర్పు పక్రారం ప్రస్తుత షెడ్యూల్‌లోనే ప్రమోషన్లు కల్పించాలని.. అప్‌గ్రేడ్ అయిన పోస్టుల్లో పదోన్నతి రాకుండా మిగిలిపోయిన భాషాపండితులకు, పీఈటీలకు సమాన సంఖ్యలో ఎస్‌జీటీ పోస్టులను స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజెస్, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌గా అప్‌గ్రేడ్ చేసి సవరించిన సర్వీసు నిబంధనల జీవోలు నంబర్ 2, 3 ల ప్రకారం భాషాపండితులకు, జీవో నంబర్ 9, 10 ల ప్రకారం పీఈటీలకు పదోన్నతులు కల్పించాలని యూటీఎఫ్ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



ధర్నాలో నినాదాలు చేస్తున్న డిఎస్సీ 2008 అభ్యర్థులు

## సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీని అమలు చేయాలి

### డిఎస్సీ 2008 బిఎడ్ మెరిట్ కాండిడేట్స్ అసోసియేషన్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 1, ప్రభాతవార్త:** డీఎస్సీ 2008 అభ్యర్థులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని తక్షణమే అమలుచేయాలని డీఎస్సీ 2008 బిఈడీ మెరిట్ కాండిడేట్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో డీఎస్సీ 2008 అభ్యర్థుల సత్యాగ్రహ దీక్ష పేరుతో ధర్నా చేపట్టారు. ఈ ధర్నానుద్దేసించి అసోసియేషన్ అధ్యక్షులు పి.ఉమామహేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డీఎస్సీ 2008 సెకండ్‌గ్రేడ్ టీచర్స్ నోటిఫికేషన్ ప్రకారం సెలక్ట్ అయ్యి ఉద్యోగం రాక ఎదురు చూస్తున్న అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మాకు అండగా ఉంటామని చెప్పిన అధికార పార్టీ నాయకులు రాష్ట్రం ఏర్పడిన తరువాత మా సమస్యను పట్టించు కోకపోవటం అన్యాయమని వాపోయారు. మన పక్క రాష్ట్రం అయిన ఏపీలో డీఎస్సీ 2008 అభ్యర్థులకు ఎంటీఎస్ విధానంలో 2021లో సెకండ గ్రేడ్ టీచర్ ఉద్యోగాలు కల్పించినప్పటికీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే డీఎస్సీ 2008 అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కేసీఆర్ మాత్రం నేటికీ హామీని అమలుచేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వయసు మీరిపోతూ, ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు వస్తాయని ఆశతో ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న మాకు న్యాయం ఎప్పుడు చేస్తారని ప్రశ్నించారు. డీఎస్సీ 2008 ఎస్‌జీటీలో నష్టపోయిన బిఈడీ మెరిట్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాలని హైకోర్టు, సుప్రీంకోర్టులు సైతం తీర్పులు ఇవ్వటం జరిగిందని గుర్తు చేశారు. దీక్షా కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు సంగ మేశ్వర్, నాయకులు విజయలక్ష్మి, కే.బాలస్వామి, మురళి, రమేష్, జయప్రకాష్, శ్రీనివాస్, నరేష్, చంద్రశేఖర్, బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చందర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి..

# రామగుండంను దత్తత తీసుకుంటా

### ● గోదావరిఖని బహిరంగ సభలో మంత్రి కెటిఆర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కోరుకంటి చందర్‌ను అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపిస్తే రామగుండం నియోజక వర్గంను దత్తత తీసుకొని మరింత అభివృద్ధి చేస్తానని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కెటిఆర్) ప్రకటించారు. తెలంగాణ ప్రాంతంలో సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియాకు చెందిన రామగుండం నియోజక వర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. గోదావరిఖని జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన దశాబ్ధి ప్రగతి సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో సంక్షేమ కార్యక్రమాలు జాతీయ స్థాయిలో ముందు వరుసలో ఉన్నాయని, ఈ విషయాన్ని అనేకమంది రాజనీతి తత్వవేత్తలు, ఆర్థిక వేత్తలు ఈ విషయాన్ని అంగీకరించినట్లు ఆయన గుర్తు చేశారు. రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి దశలో నడుస్తున్న క్రమంలో మరో రాజకీయపార్టీకి కానీ, మరో నాయకుని గురించి కానీ ఆలోచించాల్సిన అవసరం ప్రజలకు లేదని ఆయన తెలిపారు. గడిచిన పది సంవత్సరాల కాలంలో అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందిందని ఆయన ఉదహరించారు.

**కెసిఆర్ అంటే నమ్మకం-మోడీ అంటే అమ్మకం**

తెలంగాణ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అంటే నమ్మకమని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంటే అమ్మకమని, ప్రజలు ప్రముఖులు వ్యాఖ్యానిస్తున్నారని మంత్రి కెటిఆర్ అన్నారు. తెలంగాణ ఏర్పాటు జరిగిన తరువాత బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక సింగరేణి దశ తిరిగిందని ఆయన తెలిపారు. సింగరేణి సంస్థలో రాష్ట్రం వచ్చినరోజు 14వేల కోట్ల రూపాయలున్న టర్నోవర్ నేడు 38వేల కోట్లకు చేరిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు సింగరేణి కార్మికులకు లాభాల వాటా 18శాతం ఉంటే ఈ రోజు 32శాతానికి అత్యధికంగా పెంచిన కార్మిక పక్షపాతి ముఖ్యమంత్రి కెసిఆర్ గొప్పతనాన్ని వివరించారు. రామగుండం ఎరువుల కర్మాగారం జాతికి అంకితం చేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ఆనాడు సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ చేయని ఇచ్చిన మాటను తప్పాడని తెలిపారు. రామగుండం సభలో మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఇచ్చిన మాటను తప్పి, కేవలం రెండు, మూడు నెలల్లోనే సింగరేణి సంస్థకు 4 బొగ్గు బ్లాక్‌లను బహిరంగ వేళానికి ప్రైవేటీకరణకు బహిరంగ వేలం పెట్టారని నరేంద్ర మోడీ విధానాన్ని తెలిపారు. ప్రజల్లో కెసిఆర్ అంటే నమ్మకం, నరేంద్ర మోడీ అంటే అమ్మకమని వాస్తవికత కనబడుతుందని ప్రజలు విశ్వసించే విధంగా ఆయన ఉపన్యసించారు. ఆరు గ్యారెంటీలు ఏమో గానీ రెండైతే పక్కా వస్తాయి... రాష్ట్రంలో కోల్పోయిన అధికారం పొందడం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక అబద్ధాలతో కూడిన వాగ్ధానాలు, వారెంటీలు, గ్యారెంటీలు ప్రకటిస్తుందని, కాంగ్రెస్ గ్యారెంటీలను ఆయన ఎద్దేవ చేశారు. ఆరు గ్యారెంటీలని చెబుతున్న కాం గ్రెస్ పార్టీ ప్రస్తుతం ఉన్న 24గంటల ఉచిత కరెంట్ బంద్ చేసి, కేవలం మూడు గంటలు ఇచ్చేది గ్యారెంటీగా అమలు పరుస్తుందని, ఒకానొక దశలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడే ఒక సభలో స్పష్టం చేశారని ఆయన తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఐదు సంవత్సరాల కాలంలో ఐదారుగురు సిఎంలు కొత్త కొత్త వారు వస్తారని ఆయన కాంగ్రెస్ విధానాలను అపహాస్యం చేశారు. ప్రజలు ఇప్పటికైనా విజ్ఞతతో ఆలోచించి మరో రాజకీయ పార్టీ జోలికి పోకుండా, మరో నాయకున్ని ఆలోచించ కుండా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను, ఎంపీలను గెలిపించి, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని అందరూ కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు బి.వెంకటేష్ నేతకాని, చెన్నూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, మరో ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ భాను ప్రసాద్ రావు, ఎమ్మెల్సీలు నారదాసు లక్ష్మణ్, ఎల్.రమణ, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన దశాబ్ధి ప్రగతి సభలో ప్రసంగిస్తున్న మంత్రి కెటిఆర్

## దేశంలో ఒపిఎస్ అమలు చేయాల్సిందే!

### పెన్షన్ నిధి ఇవ్వకపోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం

### ఎన్ఎంఒపిఎస్ఇయు సెక్రటరీ జనరల్ స్థితప్రజ్ఞ

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** తెలంగాణ దేశంలో పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేయాలని నేషనల్ మూవ్‌మెంట్ ఫర్ ఓల్డ్‌పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్ చేసింది. దేశ వ్యాప్తంగా ఓపీఎస్‌నే అమలు చేయాలని డిమాండ్ యూనియన్ అధ్వర్యంలో ఆదివారం దేశ రాజధాని న్యఢిల్లీలోని రాంలీల మైదానంలో భారీ బహిరంగ సభను నిర్వహించింది. ఈ బహిరంగ సభలో యూనియన్ నేషనల్ సెక్రటరీ జనరల్ స్థితప్రజ్ఞ మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాలు కూడా ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సీపీఎస్‌ను రద్దు చేసిన రాష్ట్రాలకు పెన్షన్ నిధిని ఇవ్వకుండా నిలుపుదల చేయడం సమాఖ్యస్ఫూర్తికి విరుద్ధమని మండిపడ్డారు. కొత్త పెన్షన్ విధానం అనేది ఇటు ఉద్యోగ, ఉపాధ్యాయులకు, రాష్ట్ర, దేశ ప్రయోజనాలకు కాకుండా కేవలం కార్పొరేట్ల సొమ్ము నింపడానికి ఈ విధానం ఉందని, ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా ఉద్యోగుల సొమ్ము రూ. 9 లక్షల కోట్లు షేర్ మార్కెట్‌లో ఉందన్నారు. ఇటీవల సీపీఎస్ వల్ల పదవీ విరమణ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులు అజకారులు కేవలం నెలకు రూ. 1200, రూ. 1800 పెన్షన్ పొందుతున్నారన్నారు. వారికి దీనితో జీవనోపాధి లేక తమ సామాజిక భద్రతను కోల్పోతున్నారని స్థితప్రజ్ఞ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల దేశాన్ని రక్షించడానికి అత్యున్నత త్యాగం చేసిన పారామిలటరీ బలగాలకు కూడా పాత పెన్షన్ విధానాన్ని నిరాకరించడం దుర్భరనీయమని అన్నారు. కేంద్రప్రభుత్వం 30 నుంచి 40 సంవత్సరాలపాటు ప్రభు త్వానికి సేవలు అందించిన ఉద్యోగులకు పెన్షన్‌ను ఇవ్వడం మరచి దానిని ఉద్యోగులపై నెట్టివేసి వారి భద్రతను అనిశ్చితితో కూడిన షేర్ మార్కెట్‌లోని నెట్టివేయడం బాధాకరమన్నారు. ఏ రాష్ట్రం అయితే పీఎఫ్ఆర్‌డీఏ నుంచి ఎగ్జిట్ అవ్వాలనుకుంటుందో వాటికి ఆ అవకాశాన్ని ఇచ్చి రాష్ట్రాల స్వేచ్ఛను కాపాడుతూ సమాఖ్య స్ఫూర్తిని కొనసాగించాలని .. సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగించవద్దని స్థితప్రజ్ఞ కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

## కాకతీయ యూనివర్సిటీకి న్యాక్ అక్రెడిటేషన్

### ఎ-ప్లస్ గ్రేడ్ సాధించినందుకు

### విసికి అధ్యాపక సంఘం అభినందనలు

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం తరువాత పేరున్న యూనివర్సిటీ అంటే వెంటనే గుర్తొచ్చేది కాకతీయ యూనివర్సిటీ. అటువంటి కాకతీయ యూనివర్సిటీకి గతంలో ఉన్న న్యాక్ అక్రిడేషన్ ముగిసింది. న్యాక్ అక్రిడేషన్ కోసం యూనివర్సిటీ ఉపకులపతిగా ప్రొఫెసర్ టి రమేష్ బాధ్యతలు చేపట్టిన అనంతరం తీసుకున్న చర్యల మూలంగా న్యాక్ అక్రిడేషన్‌ను తిరిగి సంపాదించింది. యూనివర్సిటీకి న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ అక్రిడేషన్ వచ్చిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ కళాశాలల అధ్యాపక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ గోపి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె సురేందర్‌రెడ్డి అభినందించారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల కన్నా ఉన్నతమైన గ్రేడ్ సాధించడం పట్ల వీసీ ప్రొఫెసర్ రమేష్ సేవలను వారు కొనియాగారు. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో యూనివర్సిటీకి నిధులు తీసుకురావడం యూనివర్సిటీలో పనిచేస్తున్న సిబ్బందికి మొదటి రోజునే వేతనాలు ఇవ్వడంతోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో పనిచేస్తున్న అర్హులైన అధ్యాపకులకు అందరికీ పీహెచ్‌డీ గైడ్‌షిప్ ఇవ్వాలని వీసీని కోరారు. అర్హులైన విద్యార్థులకు పెద్దఎత్తున పీహెచ్‌డీ అడ్మిషన్లు ఇవ్వడం పట్ల అసోసియేషన్ నేతలు అభినందనలు తెలిపారు.

## రాజ్యాంగ పదవుల్లోని వారు పరిధి దాటుతున్నారు!

### ఇది సమాజ స్ఫూర్తికి విరుద్ధం

### సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 1, ప్రభాతవార్త:** నేడు దేశంలో రాజ్యాంగ పదవుల్లో ఉన్న వారంతా పరిధి దాటి వ్యవహరిస్తున్నారని, ఇది మంచి సంప్రదాయం కాదని, రాజ్యాంగానికి లోబడి ఎవరిపరిధిలో వారు పనిచేస్తే ప్రజాస్వామ్యం సురక్షితంగా ఉండే అవకాశం ఉంటుందని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. ఆల్ ఇండియా లాయన్స్ యూనియన్(ఎఐఎల్‌యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 'రాజ్యాంగ పరిరక్షణ-రాజ్యాంగంపై ప్రజల్లో అవగాహన' అంశంపై జాతీయ సెమినార్ కొల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ లావు నాగేశ్వరరావు రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణాలను పునః పరిశీలించే అంశంపై ఆయన మాట్లాడారు. అంతకుముందు ఐలు రూపొందించిన 'రాజ్యాంగం-ప్రజలు' పేరుతో రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం జస్టిస్ లావు నాగేశ్వరరావు ప్రసంగించారు. రాజ్యాంగ పదవుల్లో ఉండే ప్రధానమంత్రి, గవర్నర్, ముఖ్యమంత్రులు, స్పీకర్‌లను ఉద్దేశించిపై విధంగా స్పందించారు. పార్లమెంట్, జ్యుడీషరీ, ఎగ్జిక్యూటివ్ రంగాల్లో ఒకరిపై ఒకరి పెత్తనం నేటికి కొనసాగుతూనే ఉందని అన్నారు.

పార్లమెంట్, జ్యుడిషరీకి మద్య 1973 నుంచి వివాదం కొనసా గుతూనే ఉందని, ఈ సందర్భంగా ప్రధానమంత్రి ఇందిరాగాంధీకి అలహాబాద్ హైకోర్టు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పును ఆయన ఉదహరిస్తూ, కేశవనంద భారతి కేసులోని అంశాలను ఉటంకించారు. ప్రాథమిక హక్కులను ఉల్లంఘించే విధంగా ఎలాంటి రాజ్యాంగ సవరణను తీసుకువచ్చే హక్కు పార్ల మెంట్‌కు లేదనే అంశాన్ని ప్రస్తావించారు. ఇజ్రాయెల్ తరహాలో పార్లమెంట్‌కు, న్యాయ వ్యవస్థకు పనిలేదు అనే అంశాలపై కేంద్ర ప్రభుత్వం తీర్మానం చేసుకుంటే కనుక న్యాయవాదులకు న్యాయవ్యవస్థను, రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. రాజ్యాంగాన్ని విధ్వంసం చేసే హక్కు పార్లమెంట్‌కు లేదని, న్యాయవాదులందరు రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రాథమిక హక్కులు, నిర్దేశిక సూత్రాలు రెండు సమతుల్యంగా ఉన్నప్పుడే రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే అవకాశం బలంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఒడిశా హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎస్.మురళీధర్ మాట్లాడుతూ డెబ్బై సంవత్సరాల్లో లౌకిక వ్యవస్థ గురించి రాజ్యాంగం, న్యాయవ్యవస్థలకు సంబంధించిన అంశాలపై ప్రసంగించారు. ఏడు దశాబ్దాల సెక్యులరిజం-న్యాయపరమైన అంశాలపై ఒడిశా హైకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్.మురళీధర్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రిసెప్షెన్ కమిటీ కె.పార్థసారథి, గౌరవ అధ్యక్షుడు జి.విద్యాసాగర్, న్యాయవాది ఎం.వి.దుర్గాప్రసాద్, ఐలు మహిళా కమిటీ కన్వీనర్, న్యాయవాది సిహెచ్.శైలజ, ఎన్.వెంకటేశ్, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఎఐఎల్‌యు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 'రాజ్యాంగం-ప్రజలు' పేరుతో రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు, చిత్రంలో కొల్లి సత్యనారాయణ, కె.పార్థసారథి

## జిఓ 142ను రద్దు చేయాలి

### మంత్రి ఎర్రబెల్లికి వైద్యులు, సిబ్బంది విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వైద్య, ఆరోగ్య శాఖలోని జీవో 142ను రద్దు చేయాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావుకి వైద్యు లు, పారామెడికల్ సిబ్బంది జీవో 142 రద్దు కమిటీ అధ్వర్యంలో విజ్ఞప్తి చేశారు. జీవో 142 వైద్య, ఆరోగ్య శాఖలోని ఉద్యోగులకు, రాష్ట్ర ప్రజలకు మొతనంగా వైద్య, ఆరోగ్య రంగానికి గొడ్డలిపెట్టుగా ఉందని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. మానవ వనరుల హేతుబద్ధీకరణ అనేది జనాభా ప్రాతిపదికన ప్రజలకు మెరుగైన వైద్య, ఆరోగ్య సేవలు అందించడం కోసం చేయాలని కోరారు. జీవోలో 123 ఇన్‌స్టిట్యూట్లను శాశ్వతంగా మూసివేసి 4318 పోస్టులను రద్దు చేస్తున్నట్టు పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన పోస్టులు పెరగాలి తప్ప.. తగ్గించడం చాలా అన్యాయమని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కాబట్టి వెంటనే జీవో 142ను రద్దుచేసేలా చూడాలని కోరారు. వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న వారికి న్యాయం జరిగేలా చూస్తానని మంత్రి హామీ ఇచ్చినట్టు సంఘం నాయకులు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న చక్రహరి రామరాజు

## రేపు 1969 ఉద్యమకారుల 'మహా ధర్నా'

### ప్రతిపక్ష పార్టీలను ఆహ్వానించిన సంఘం నేతలు

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 1, ప్రభాతవార్త:** 1969 తెలంగాణ రాష్ట్ర ఉద్య మకారుల సంఘం రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రంగా అగ్రహం వ్యక్తం చేసింది. నాటి తెలంగాణ ఉద్యమంలో పోలీసుల కాల్పుల్లో మృతి చెందిన 369 మంది కుటుంబ సభ్యులనుగాని, ఉద్యమకారులు, లాఠీ దెబ్బలకు గురైనవారు, జైలు పాలై వారు, మలిదశ తెలంగాణ ఉద్యమంలో కూడా పాల్గొన్న వీరిని సిఎం కెసిఆర్, రాష్ట్రమంత్రి కెటిఆర్ పట్టించుకున్న పాపానా లేదని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో ఉద్యమ కారులతో కనీసం మాట్లాడకుండా, వారి డిమాండ్లను పట్టించుకోకుండా ఉన్నందుకు నిరసనగా ఈ నెల 3వ తేదీన ఇందిరాపార్కు వద్ద 'మహా ధర్నా' నిర్వహిస్తున్నామని సంఘం తెలిపింది. ఈ మేరకు ఆదివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చక్రహరి రామరాజు, సీనియర్ ఉపాధ్యక్షులు వనం చంద్రమౌళి, కె.మోహన్‌రావు, రచ్చా సుభద్రారెడ్డి తదితరులు మాట్లాడుతూ ఈ మహా ధర్నాలో పాల్గొనాలని ప్రతిపక్ష పార్టీలన్నింటిని ఆహ్వానించడం జరిగిందన్నారు. 1969 తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులను తెలంగాణ సమర యోధులుగా గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, గౌరవ ప్రదమైన పెన్షన్ సౌకర్యం కల్పించాలని, చాలా మంది ఉద్యమకారులు చనిపోయినారని, 70 సంవత్సరాలు పైబడిన వారు వివిధ అనార్యోగాలతో బాధపడుతున్నందున వారికి ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలని, ఉచితంగా బస్ సౌకర్యం, గృహ వసతి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. పై డిమాండ్లపై ఏ రాజకీయ పార్టీ అయితే స్పందించి తమ, తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో రూపొందించిన పార్టీకే మద్దతు ఇస్తామని వారు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు 250 గజాల స్థలం కేటాయిస్తామన్నందుకు వారు హర్షం వ్యక్తం చేశారు. తమ డిమాండ్లపై బిఆర్ఎస్ పార్టీ స్పందించ లేనందున వచ్చే ఎన్నికల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం చేసి ఓడిస్తామని వారు హెచ్చరించారు.

# సూర్యాపేటలో 'విప్రహిత' ప్రారంభం



### బ్రాహ్మణ సంక్షేమంలో దేశానికే తెలంగాణ ఆదర్శం

### మంత్రులు ఇంద్రకరణ్, జగదీశ్వర్‌రెడ్డి

**ప్రభాతవార్త, సూర్యాపేట :** బ్రాహ్మణులు, రైతుల కష్టాలను గుర్తించిన నేత ముఖ్యమంత్రి కేసిఆర్ అని, ఆధ్యాత్మికను నిలబెట్టిన ఘనత బ్రాహ్మణ సమాజానిదేనని ఆకలిని, దారిద్ర్యాలను పారద్రోలిన విధానమే కేసిఆర్ పరిపాలన దక్షతకు నిదర్శనమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. సూర్యాపేటలోని దురాజ్‌పల్లి వద్ద రూ.2.50కోట్లుతో నిర్మించిన విప్రహిత బ్రాహ్మణ సదన్‌ను ఆదివారం ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడారు. బ్రాహ్మణ సమాజ సంక్షేమాన్ని కాంక్షిస్తూ వారి కోసం ఒక కేంద్రం ఏర్పాటు చేసుకోవడం దేశంలోనే గోపనపల్లి తరువాత సూర్యాపేటకు దక్కిందన్నారు. బ్రాహ్మణ సంక్షేమంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. కులానికి పెద్దవారైనా బ్రాహ్మణుల్లో ఎంతో మంది పేదలున్నారని అన్నారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఏర్పాటు చేసి రూ.100కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఈ నిధులతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేద, బ్రాహ్మణ కళ్యాణాలకు ఉచితంగా ఇచ్చే వేదికగా ఈ భవనం ఉపయోగపడుతుందన్నారు. అధ్యాత్మికతను నిలబెట్టిన ఘనత బ్రాహ్మణ సమాజానిదేనని అన్నారు. సమాజమే మంచి పద్దతుల్లో నడవాలంటే ఆధ్యాత్మికత అవసరమన్నారు. తలసరి ఆదాయం విద్యుత్ వినియోగాలలో దేశంలో తెలంగాణ నెంబర్ 1 అన్నారు. ఈ భవన నిర్మాణానికి ఎకరం భూమిని డా.రామయ్య కుటుంబసభ్యులు విరాళంగా అందజేసి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన కుటుంబసభ్యులకు నియోజకవర్గ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో ఆలయాలకు పూర్వవైభవం వచ్చిందని వారన్నారు. అర్చక ఉద్యోగులకు అత్యుత్తమమైన వేతనం ఇస్తున్నట్లు తెలిపారు. రూ.1400 కోట్లు వెచ్చించి యాదాద్రా దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దేనని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి బ్రాహ్మణులు అండగా నిలబడాలని అన్నారు. ఈ కార్య క్రమంలో రాజ్యసభ సభ్యుడు పదవుల లింగయ్యయాదవ్, బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ కే.వీ.రమణాచారి, సభ్యులు సముద్రాల వేణుగోపాలాచారి, బ్రాహ్మణపరిషత్ వైస్ చైర్మన్ జ్వాలా నర్సింహారావు, కలెక్టర్ ఎస్.వెంకటరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**వెంకటేశ్వరస్వామి ఆలయానికి మహర్దశ**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో అత్యంత ప్రాశస్త్యం కలిగిన శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయానికి మహర్దశ కలగనుంది. రూ.12కోట్లు అంచనా వ్యయంతో ఆలయ అభివృద్ధి విస్తరణ పనులకు విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అంకురార్పణ చేసిన సంగతి తెలిసిందే. అభివృద్ధి విస్తరణ పనులకు 2021 ఆగష్టు 23న త్రిదండి చిన్నజీయర్‌స్వామితో భూమి పూజ చేయించారు. ఆదివారం మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డిలు వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి ఆధునీకికరణ పనులన పరిశీలించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ విస్తరణకు అభివృద్ధి పనులకు రూ.5కోట్ల నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ రమణాచారి ప్రకటించారు. ఆలయ అభివృద్ధికి తన వంతుగా రూ.40లక్షలు అందజేస్తున్నట్లు మంత్రి జగదీశ్వర్‌రెడ్డి ప్రకటించారు. బ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేశారు.



## ఎంతో బాధగా ఉంది.. అయినా 15మందికే ఛాన్స్

### మణికట్టు స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్

**న్యూఢిల్లీ:** ప్రపంచకప్‌లో స్థానం ఆశించిన యుజ్వేంద్రచాహల్‌కు నిరాశే ఎదురయింది. మణికట్టు మాంత్రికుడిగా చాహల్‌ను తీసుకుంటారని అంతా భావించినా కుల్‌దీప్ యాదవ్‌ను ప్రధాన స్పిన్నర్‌గా ఎంపికచేసింద. ఇపుడీ వరల్డ్‌కప్‌తోపాటు అంతకుముందు టి20 ప్రపంచకప్, 2021, టి20 ప్రపంచకప్ 2022లో కూడా చాహల్ ఆడలేకపోయాడు. ఇలామూడు ప్రపంచకప్‌ల్లో ఆడలేకపోవడం ఎంతో బాధగా ఉన్నా ఇదంతా సెలక్టర్ల నిర్ణయమేనని చాహల్ అన్నాడు. ప్రపంచకప్ కోసం బరిలోకి దిగాలంటే జట్టులో 15 మందికే ఛాన్స్ ఉంటుంది. ఎందుకంటే 17 లేదా 18 మందిని తీసుకోవడం ఉండదు. అయితే జట్టులో అవకాశం రానందుకు బాధగానే ఉంది. కానీ ఇలాంటి వాటితో బాధపడుతూ ఉండను. ఇది నేను లేని మూడో వరల్డ్‌కప్ అనిచెప్పాడు. జట్టులోస్థానంకోసం ఇతర స్పిన్నర్లతో పోటీపడను. నా బౌలింగ్‌ను అత్యుత్తమంగా సంధించేందుకే ప్రయత్నిస్తా. బాగా ఆడితే తప్పకుండా జట్టులోకి తీసుకుంటారని, తప్పకుండా ప్రతి ఒక్కరికీ సమయం వస్తుందని భవిష్యత్తులో వారిస్థానాన్ని భర్తీచేసే అవకాశం ఉంటుందన్నాడు. ప్రతిసారి సవాళ్లను ఎదుర్కోడం నాకిష్టమేనని ఇపుడు ప్రపంచకప్ జట్టులోని ఆటగాళ్ల అద్భుతంగా ఆడేవారేనని అన్నాడు. భారత్ విజయం సాధిస్తేచాలు. ఇదేమీ వ్యక్తిగతగేమ్‌కాదని, తాను జట్టులో ఉన్నా లేకపోయినా వారంతా నా సహోదరులేనన్నాడు. భారత్‌కే నేనే మద్దతు ఇస్తా. మళ్లీ తీవ్రంగా శ్రమించి జట్టులోకి వచ్చేందుకు కృషిచేస్తానని చాహల్ అన్నాడు. మాజీలు కూడా అనేకమంది చాహల్‌ను తీసుకుంటే బాగుండేదని వ్యాఖ్యలుచేసారు.

# ఒకేరోజు 2సార్లు పాక్ ఓటమి

## ఆసియాడ్‌లో చెలరేగుతున్న భారత ప్లేయర్లు




**హ్యాంగ్జౌ:** చైనా వేదికగాజరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత్‌కు షూటింగ్‌లో మరో పతకం వచ్చింది. పురుషుల వ్యక్తిగత ట్రాప్ ఈవెంట్‌లో 32 ఏళ్ల షూటర్ కైనన్ చెనాయ్ కాంస్యపతకం సాధించాడు. ఈ ఈవెంట్ ఫైనల్‌లో 40కి 32 పాయింట్లుసాధించి కైనన్ మూడోప్లేస్‌లో నిలిచాడు. ఆతడికి కాంస్యం వచ్చింది. ఇదే ఈవెంట్‌లో మరో షూటర్ జొరావార్ సింగ్ సంధూ ఐదోస్థానంలో నిలిచాడు. ఫైనల్‌లో జొరావర్ కేవలం 23/30 స్కోరు మాత్రమే సాధించాడు. ఇక మరో మ్యాచ్‌లో భారత స్క్వాష్ మిక్సెడ్ డబుల్స్‌జోడీ మరో విజయం సాధించింది. పాకిస్థాన్ జోడీతోజరిగిన మ్యాచ్‌ను కేవలం 11 నిమిషాల్లోనే భారత్ జోడీ విజయం సాధించింది. దీపికా పల్లికల్, హారీందర్‌పాల్ సంధూ ఇద్దరూ మంచి ఆటతీరును ప్రదర్శించారు. పాక్‌జోడీ మెహ్‌విష్ ఆలీ, నూర్‌జమాన్ ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. కేవలం 11 నిమిషాలుమాత్రమే సాగిన ఈమ్యాచ్‌లో పల్లికల్, హారీందర్‌పాల్ ఇద్దరూ కూడా 11-4, 11-1 తేడాతో చిత్తుగా పాక్‌ను ఓడించారు. తర్వాతకాసేపటికే మరో మ్యాచ్‌లోకూడా పాక్‌ను ఓడించారు. స్క్వాష్‌లోనే జరిగిన మిక్సెడ్ డబుల్స్ విభాగంలో జరిగిన పూల్ డీమ్యాచ్‌లో భారత్‌కు చెందిన అనాహత్‌సింగ్, అభయ్‌సింగ్ చెలరేగారు. పాక్‌కు చెందిన సదియాగుల్, ఫర్హాన్ జమాన్‌పై భారత్‌జోడీ11-3, 11-2 తేడాతో విజయంసాధించింది. దీనితో స్క్వాష్‌లో భారత్ ఒకేరోజు రెండుసార్లు పాక్‌ను ఓడించినట్లయింది. ఇక బాక్సింగ్‌లో 2022 వరల్డ్‌ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం గెలిచిన జాస్మిన్‌లంబోరియా తడబడింది. 60 కిలోల విభాగంలో పోటీపడిన ఆమె ఉత్తరకొరియా బాక్సర్‌చేతిలో పరాజయం పాలయింది. దీనితో ఆమె ఆసియా క్రీడలనుంచి నిష్క్రమించింది. మరో మహిళా బాక్సర్‌ప్రవీణ్ ఈ పోటీల్లో రాణించింది. 57 కిలోల విభాగంలో ఉజ్బెకిస్తాన్ బాక్సర్‌నోడించి సెమీఫైనల్స్‌లో అడుగుపెట్టింది. దీనితో బాక్సింగ్‌లో భారత్‌కు మరో మెడల్ ఖాయమైంది.



## హాకీలో పాక్‌పై భారత్ గెలుపు

**హ్యాంగ్జౌ:** చైనాలోజరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత హాకీజట్టు చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో పోటీపడి గెలిచింది. భారత్ జట్టు 10-2 తేడాతో ఘనవిజయం సాధించింది. ఇదే పోటీల్లో పాల్గొనేందుకు భారత క్రికెట్‌జట్టుకూడా హ్యాంగ్‌జౌ చేరుకుంది. భారత హాకీ టీమ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ ఏకంగా నాలుగు గోల్స్‌చేసి జట్టును నడిపించాడు.

ఆతనితోపాటు మన్‌దీప్‌సింగ్, సుమిత్ వరుణ్‌కుమార్, షంషేర్‌సింగ్, లలిత్‌కుమార్ ఉపాధ్యాయ కూడా గోల్స్‌చేసారు. బదులుగా పాకిస్తాన్ కేవలం రెండుగోల్స్ మాత్రమే చేయగలిగింది. దీనితో భారత హాకీ టీమ్ మ్యాచ్ ఆడుతుండగా క్రికెట్‌టీమ్ మొత్తం స్టాండ్స్‌లో కూర్చుని హాకీ టీమ్‌ను చీర్‌చేసింది., ఈ మ్యాచ్‌కోసం భారత క్రికెట్‌జట్టుసభ్యులు ప్రేక్షకులుగా కూర్చుని హాకీటీమ్‌ను ప్రోత్సహించారు.



## ఆసియాడ్‌లో మరో రెండు స్వర్ణాలు

**హ్యాంగ్జౌ:** ఆసియా క్రీడల్లో భారత్‌మరో రెండు స్వర్ణాలను కైవసంచేసుకుంది. మూడువేలమీటర్ల స్టీపుల్‌ఛేజ్, షాట్‌పుట్ విభాగాల్లో రెండు బంగారుపతకాలు వచ్చాయి. స్టీపుల్‌ఛేజ్ 3వేలమీటర్ల రేసులో అవినాశ్ సాబ్లే విజయం సాధించాడబు. ఇక షాట్‌పుట్‌లో భారతబాహుబలి తేజిందర్ పాల్‌సింగ్ తూర్ స్వర్ణం నెగ్గాడు. అందరికంటే ఎక్కువగా 20.36 మీటర్లు విసిరి విజేతగా నిలతిచాడు. అంతకుముందు హైదరాబాదీ బాక్సర్ నిఖత్‌జరీన్ 50 కిలోల విభాగంలో కాంస్యంతో నిలిచింది. పురుషుల 50 మీటర్లట్రాప్ ఈవెంట్‌లో భారత్ కాంస్యం నెగ్గింది. మహిళల 1500 మీటర్ల ఫైనల్‌లోహర్మిలన్ రజతంతో నిలిచింది. పురుషుల 1500 మీటర్ల ఫైనల్‌లో అజయ్‌రజతం, జిన్సన్ జాన్సన్ కాంస్యంతో సత్తాచాటారు. ఇప్పటివరకూ మొత్తం 48 పతకాలను భారత క్రీడాకాలరు సాధించిన సంగతి తెలిసిందే.

## వన్డే వరల్డ్‌కప్‌లో వికెట్ల వీరులు ఎక్కువే!



**న్యూఢిల్లీ:** వన్డేప్రపంచకప్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లు కూడా ఎక్కువ మందే ఉన్నారు. ఈలిస్ట్‌లో ఆసీస్ పేస్ దిగ్గజం గ్లెన్ మెక్‌గ్రాట్ మొదటిస్థానంలోఉన్నాడు. మెక్‌గ్రాట్ పదేళ్లకాలంలో 39 వరల్డ్‌కప్ మ్యాచ్‌లు ఆడి 71 వికెట్లు తీసాడు. ఇందులో రెండు ఐదు వికెట్లు రికార్డుకూడా ఉంది. వరల్డ్‌కప్‌లో మెక్‌గ్రాత్ అత్యుత్తమ గణాంకాలు 15/7గా ఉన్నాయి. ఇక స్పిన్ లెజెండ్, శ్రీలంక మాజీ బౌలర్ ముత్తయ్య మురళీధరన్ రెండోస్థానంలో ఉన్నాడు. 1996నుంచి 2011 మధ్యలో 40 మ్యాచ్‌ల్లో 68 వికెట్లుతీసాడు. వీటిలో నాలుగు వికెట్ల రికార్డుకూడా ఉంది. మురళి మంచి రికార్డు ఇ/19గా ఉంది. మూడోస్థానంలో శ్రీలంకమాజీ పేసర్ లసిత్‌మలింగ్ నిలిచాడు. 2007-2019మధ్యలో 29 మ్యాచ్‌ల్లో 56 వికెట్లుతీసాడు. వీటిలో నాలుగు వికెట్లు రికార్డుకూడా ఉంది. మరోసారి ఐదు వికెట్లుసాధించాడు. మలింగ రికార్డు 38/6గా ఉంది. మలింగ తర్వాత పాక్ పేస్ లెజెండ్ వసీమ్ అక్రమ్: నిలిచాడు. 1987-2003 మధ్యలో 38 మ్యాచ్‌ల్లో 55 వికెట్లు తీసారు. ఇందులో రెండు నాలుగు వికెట్లు ఘనతలు ఓ ఐదు వికెట్ల ఘనత ఉన్నాయి. ప్రపంచకప్‌లో అక్రమ్ మంచి గణాంకాలు 5/28గా ఉన్నాయి. ఇక భారత బౌలర్ జహీర్‌ఖాన్ ఏడోస్థానంలోఉన్నాడు. జహీర్ 2003-2011మధ్యలో 23 మ్యాచ్‌ల్లో 44 వికెట్లుతీసాడు. వాటిలో ఒకేసారి నాలుగువికెట్లు రికార్డుకూడా ఉంది. జహీర్ సగటు 4/42గా ఉంది. ప్రస్తుతం క్రికెట్‌లో కొనసాగుతున్న ఆసీస్ పేసర్‌మెచెల్‌స్టార్క్ 18 మ్యాచ్‌ల్లో 49 వికెట్లుతీసాడు. ఐదోస్థానంలో కివీస్ స్పీడ్‌గన్ ట్రెంట్ డబౌల్ట్ 19 మ్యాచ్‌ల్లో 39 వికెట్లు తీసాడు. పదోస్థానంలో నిలిచాడు. ఇదిలా ఉంటే ఈనెల ఐదవ తేదీనుంచి ప్రపంచకప్ స్టార్ట్ అవుతోంది.



## గోల్ఫ్‌లో అదితికి రజతం

**హ్యాంగ్జౌ:** ఆసియా క్రీడల్లో భారత్ ఖాతాలోకి మరో మూడు పతకాలుచేరాయి. షూటింగ్‌లోరెండు, గోల్ఫ్‌లో ఒక పతకం టీమిండియా సొంతం అయింది. భారత గోల్ఫ్ క్రీడలో తొలిసారి ఒక మహిళ పతకం సాధించింది. మహిళల వ్యక్తిగత విభాగంలో అదితి అశోక్‌రజతపతకం సాధించింది. ఆసియాక్రీడల్లో గోల్ఫ్‌లో పతకం గెలిచిన తొలి భారతీయ వమిళగా ఆమె చరిత్రసృష్టించింది. పురుషులట్రాప్ టీమ్ ఈవెంట్‌లో చెనాయ్, జొరావర్‌సింగ్; పృథ్వీరాజ్‌బృందం పసిడిని గెలుచుకుంది. మహిళల ట్రాప్‌టీమ్ విభాగంలో మనీషా ప్రీతి, రాజేశ్వరిజట్టు రజతం సాధించింది. ఇప్పటివరకూ భారత్ పతకాలు 41కి పెరిగాయి. 11 స్వర్ణపతకాలు, 16 రజతాలు, 14 కాంస్యపతకాలున్నాయి. వీటిలో ఒక్క షూటింగ్‌లోనే 21 పతకాలు లభించాయి. ఇకపై స్టార్ బాక్సర్ నిఖత్‌జరీన్ 50 కిలోల విభాగంలో సెమీస్‌లో తలపడుతోంది. బ్యాడ్మింటన్‌టీమ్ విభాగంలో భారత్‌ఫైనల్‌కు చేరింది. చైనాతో గోల్డ్ కోసం తలపడుతోంది. లాంగ్‌జంప్‌లోమురళీ శ్రీశంకర్ ఫైనల్ చేరాడు

# పుంజుకుంటున్న రిటైల్ రంగం

**ముంబై, అక్టోబరు 1:** కరోనా మహమ్మారి ప్రభావం రిటైల్ రంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపించింది. దీంతో షాపింగ్ మాల్స్ విలవిల్లాడిపోయాయి. ఆన్‌లైన్ కొనుగోళ్ల వృద్ధి చూశాక ఇక ఆఫ్‌లైన్‌లోని రిటైల్ రంగం కోలుకోవడం కష్టమేమో అనిపించింది. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. కరోనా ప్రభావం నుంచి షాపింగ్ మాల్స్ శరవేగంగా కోలుకున్నాయి. మాల్స్‌లోని రిటైల్ దుకాణాలలో కొనుగోలుదారుల సందడి, మల్టీప్లెక్స్‌లలో వీక్షకుల తాకిడి పెరగడంతో మాల్స్ నిర్వాహకులలో కొత్త ఉత్సాహం నెలకొంది. మరోవైపు దేశవ్యాప్తంగా కొత్త షాపింగ్ మాల్స్ వస్తున్నాయి. షాపింగ్ మాల్స్, హైస్ట్రీట్‌లలో వాణిజ్య కార్యకలాపాలు పెరిగాయి. ఈ యేడాది ప్రథమార్థంలో హైదరాబాద్‌లో రిటైల్ లీజులు 137శాతం పెరిగాయని నివేదిక వెల్లడించింది. అయితే రిటైల్ మార్కెట్ పరిమాణం ఇంకా పెరగాల్సి ఉందని, ఇతర నగరాలతో పోలిస్తే హైదరాబాద్ రిటైల్ రంగం చాలా వెనకబడి ఉంది. ఫ్యాషన్, హోమ్‌వేర్, డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ వంటి రిటైలర్ల డిమాండ్‌ను బట్టి షాపింగ్ మాల్స్‌లో లీజు లావాదేవాలు జరుగుతుంటాయి. ఈ యేడాది ముగింపు నాటికి దేశంలోని ఎనిమిది ప్రధాన నగరాలలో రిటైల్ లీజులు 17-28 శాతం



మేర పెరిగి 55-60 లక్షల చదరపు అడుగులకు చేరుతుందని అంచనా వేసింది. 2019లో అత్యధికంగా 68 లక్షల చదరపు అడుగుల లీజు లావాదేవీలు జరిగాయి. 2021లో 39 లక్షలు, 2022లో 47 లక్షల చదరపు అడుగుల రిటైల్ లీజు కార్యకలాపాలు పూర్తయ్యాయి. డిమాండ్ ఉన్న ప్రాంతాలలో నిర్మాణం పూర్తికాక ముందే లీజులు జరుగుతున్నాయి. గత యేడాది డిమాండ్ అంతంత మాత్రంగానే ఉండడంతో పూర్తయ్యే దశకు చేరినా లీజు లావాదేవీలు ఆశించిన స్థాయిలో జరగలేదు. అయితే ఈయేడాది కొంత సానుకూల వాతావరణం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ యేడాది జనవరి నుంచి జూన్ వరకు నగరంలో 2.5 లక్షల చదరపు అడుగుల రిటైల్ స్థల లీజు లావాదేవీలు జరిగాయి.

## ఫండ్స్ నామినీ ఎంపికపై సెబి కొత్త రూల్స్

**ముంబై, అక్టోబరు 1:** ఈ మధ్య కాలంలో మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టే వారి సంఖ్య అంతకంతకు పెరుగుతూ వస్తోంది. అయితే ఇన్వెస్టర్ల సంపద వారి తదనంతరం ఎవరికి చెందాలో నిర్ణయించుకునేందుకు నామినీని ఎంచుకోవడాన్ని సెబి తప్పనిసరి చేసింది. ఈ గడువు సెప్టెంబరు నెలాఖరుతో ముగియనుండగా, తాజాగా మరో ప్రకటన చేసింది. పెట్టుబడిదారుల ప్రయోజనాలను రక్షించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నర మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి, నామినీ ఎడిషన్‌పై మరోసారి స్పందించింది. గడువు తేదీ లోగా నామినీని ఎంచుకోలేని వారికి మరో అవకాశం కల్పించింది. ఈ యేడాది చివరిలోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. ఈ నిర్ణయం వల్ల మరింత మంది లబ్ధి పొందుతారని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. తమ కుటుంబీకులు పెట్టుబడి పెట్టిన మొత్తాన్ని వారి అనంతరం చట్టబద్ధ వారసులకు ఆ మొత్తం అందే విధంగా సెబి గతంలోనే చర్యలు మొదలుపెట్టింది.



ఇందుకుగాను నామినీని యాడ్ చేయడం తప్పనిసరి చేసింది. ఇదే సమయంలో నామినీ ఎంపిక నుంచి వైదొలగడానికీ అవకాశం కల్పించింది. అయితే గడువు తేదీలోగా ఈ ప్రక్రియను పూర్తి చేయకపోతే ఫోలియోలను స్తంభింప చేస్తామని కూడా హెచ్చరించింది. అంతటితో ఆగని సెబి, పెట్టుబడిదారులను అప్రమత్తం చేసేందుకు 15 రోజులకు ఒకసారి రిమైండర్ మెయిల్స్, మెసేజ్‌లు పంపించాలని అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలను కోరింది. తద్వారా ఈ నామినేషన్ ఎంపిక ప్రక్రియను పూర్తిగా విజయవంతం చేయాలని భావిస్తోంది. అందుకే తమపరిధిలోని ఇన్వెస్టర్స్, నామినీ ఎంపిక పూర్తి చేయడం లేదా వైదొలగడం తప్పనిసరి చేసేలా ఎఎంసిల పై ఒత్తిడి తీసుకొస్తోంది.

## ఐపిఒకు జునిపర్ హోటల్స్

**ముంబై, అక్టోబరు 1:** లగ్జరీ హోటల్స్ డెవలప్‌మెంట్ కంపెనీ జునిపర్ హోటల్స్ స్టాక్ మార్కెట్లో లిస్టింగ్‌కు సిద్ధమవుతోంది. ఐపిఒను ప్రారంభించేందుకు కంపెనీ స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి డ్రాఫ్ట్ పేపర్‌ను దాఖలు చేసింది. జునిపర్ హోటల్స్ సరాఫ్ హోటల్స్, జునిపర్ ఇన్వెస్ట్‌మెంట్స్, హయత్ హోటల్స్ కార్పొరేషన్ యాజమాన్యంలో ఉంది. జునిపర్ హోటల్స్ రూ.10 ముఖ విలువతో తాజా ఈక్విటీని జారీ చేయనుంది. ఈ కంపెనీ ఐపిఒ ద్వారా రూ.1800కోట్లు సమీకరించనుంది. ఈ ఐపిఒలో ఆఫర్ ఫర్ సేల్ ఉండదు. అంటే ప్రమోటర్లు లేదా పెట్టుబడిదారులు తమ వాటాను విక్రయించరు. ఐపిఒలో సంస్థాగత పెట్టుబడిదారులకు 75శాతం, సంస్థాగత పెట్టుబడిదారులకు 15శాతం, రిటైల్ పెట్టుబడిదారులకు 15 శాతం ఈక్విటీ జారీ చేయనున్నారు.

డ్రాఫ్ట్ పేపర్ ప్రకారం, ఐపిఒ ద్వారా సేకరించిన మొత్తంలో, కంపెనీ 1500 కోట్ల రూపాయలతో రుణాన్ని తిరిగి చెల్లించనున్నారు. మిగిలిన మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఉపయోగి



స్తుంది. కంపెనీ వ్యవస్థాపకులు అరుణ్ కుమార్ సరాఫ్ జునిపెర్ హోటల్స్ చైర్మన్, ఎండి, వరుణ్ సరాఫ్ ఉన్నారు. భారత దేశంలో హయత్ వ్యూహాత్మక పెట్టుబడులు పెట్టిన ఏకైక హోటల్ డెవలప్‌మెంట్ కంపెనీ జునిపర్ హోటల్స్ ఉంది. సరాఫ్ గ్రూప్, హయత్ నాలుగు దశాబ్దాల భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి. 1982లో రాజధాని న్యూఢిల్లీలో తొలి హయత్ హోటల్ ప్రారంభమైంది. కంపెనీ భారత్, నేపాల్‌లో 12 హోటళ్లను అభివృద్ధి చేసింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం రూ.827.8 కోట్లు కాగా, 2021-22లో రూ.188 కోట్లతో పోలిస్తే కంపెనీ నష్టం రూ.1.2 కోట్లకు తగ్గింది. జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, సిఎల్ఎస్ఎ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్ లిమిటెడ్ ఐపిఒ యొక్క బుక్ రన్నింగ్ లీడర్ మేనేజర్లుగా ఉన్నాయి.

## అదానీలో అబుదాబి కంపెనీ ఐహెచ్‌సి వాటా విక్రయం

**ముంబై, అక్టోబరు 1:** అదానీ గ్రూప్ కంపెనీల్లో భారీగా పెట్టు బడులు పెట్టిన 18 నెలల్లోనే అబుదాబికి చెందిన ఇంటర్నేష నల్ హోల్డింగ్ కంపెనీ పిజెఎస్‌సి (ఐహెచ్‌సి) భారీ నష్టాలకు విక్రయించనుంది. ఈ సంస్థ 18 నెలల క్రితం మూడు అదానీ గ్రూప్ కంపెనీల్లో 15,400 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టింది. ఇందులో అదానీ గ్రీన్ ఎనర్జీలో 3,850 కోట్ల రూపాయలు, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్‌లో 3,850 కోట్ల రూపాయలు, అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లో 7,700 కోట్ల రూపాయలు చొప్పున ఇన్వెస్ట్ చేసింది. ఇప్పుడు అదానీ గ్రీన్‌లో తనకున్న 1.26 శాతం వాటా, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 1.41 శాతం వాటాను విక్రయించనున్నట్లు అబుదాబి సెక్యూరిటీస్ ఎక్చేంజ్‌కు సమాచారం ఇచ్చింది. ఈ రెండు కంపెనీల్లో తనకున్న పెట్టుబడులను విక్రయించేందుకు వ్యూహాత్మక కొనుగోలుదారుతో ఒప్పందానికి వచ్చినట్లు తెలిపింది. ఎంత విలువకు విక్రయించేదీ వెల్లడించలేదు. కాకపోతే ఐహెచ్‌సి ఇన్వెస్ట్ చేసిన దానితో పోలిస్తే, ఈ రెండు కంపెనీలు చాలా తక్కువలో ట్రేడ్ అవుతున్నాయి. దీంతో భారీ నష్టాలకే విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది.


# వాణిజ్యం

## చైనా పారిశ్రామిక కార్యకలాపాలు భేష

**బీజింగ్, అక్టోబరు 1:** ఇటీవల కాలంలో చైనా ఆర్థిక వ్యవస్థ ఆటుపోట్లను ఎదుర్కొంటోంది. కరోనా ఆంక్షలు, రియల్ ఎస్టేట్ రంగం పడిపోవడం వంటి కారణాల వల్ల ఆ దేశ పారిశ్రామిక ఉత్పత్తి భారీగా పడిపోయింది. దేశ ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టడానికి అక్కడి ప్రభుత్వం కీలక చర్యలు కూడా మొదలు పెట్టింది. గత కొద్ది నెలలుగా తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా చైనా పారిశ్రామిక కార్యకలాపాలు కొంత మేరకు పుంజుకున్నాయి. గత ఆరు నెలల నుంచి సెప్టెంబరు నాటికి చైనా పారిశ్రామిక కార్యకలాపాలు మొదటిసారిగా పెరిగినట్లు నేషనల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ నివేదిక పేర్కొంది. ఆ దేశ ఉత్పత్తుల కొనుగోలు సూచిక (పిఎంఐ) సెప్టెంబరులో 49.7 నుంచి 50.2కి పెరిగింది. సేవా రంగ కార్యకలాపాలు, నాన్-మాన్యుఫ్యాక్చరింగ్ పిఎంఐ ఆగస్టులో 51.0 ఉండగా, అది ఇప్పుడు 51.7కు చేరుకుంది. తయారీ, తయారీయేతర కార్యకలాపాల మిశ్రమ పిఎంఐ 51.3 నుంచి సెప్టెంబరు 52.0 పెరిగినట్లు నివేదిక పేర్కొంది. రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించి ప్రభుత్వం సడలింపులు ఇవ్వడం ద్వారా చైనా ఆర్థిక వ్యవస్థ కొంతవరకు గాడినపడ్డట్టు కనిపిస్తుంది. రుణ రేట్లను తగ్గించడంతో సహా వృద్ధిని పెంచడానికి తీసుకుంటున్న చర్యలు క్రమంగా ఫలిస్తున్నాయి. అయితే చైనా ఆర్థిక వ్యవస్థ ఈ యేడాది ప్రభుత్వ వార్షిక వృద్ధి లక్ష్యమైన 5 శాతానికి చేరుకోవడానికి మరింత విధాన మద్దతు అవసరమని విశ్లేషకులు అంటున్నారు.

## అధిక పెన్షన్‌కు గడువు పెంపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** భవిష్యత్ ఆర్థిక అవసరాల గురించి ఆలోచించే ధోరణి ఈ మధ్య ఉద్యోగుల్లో విపరీతంగా పెరుగుతోంది. వచ్చిన జీతాన్ని వెంటనే ఖర్చు చేసే అలవాటు నుంచి క్రమంగా పొదుపు, పెట్టుబడి వంటి పలు మార్గాల అన్వేషణకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రభుత్వం కూడా వారిని ప్రోత్సహించేందుకు పలు పథకాలను అమలు చేస్తోంది. నిబంధనలు ప్రకారం ప్రావిడెంట్ ఫండ్ కింద నమోదైన ఉద్యోగుల వేతనాల్లో కొంత మొత్తం ఇపిఎఫ్ కింద కోత విధించబడుతుంది. ఇందుకు అదనంగా అంతే మొత్తాన్ని యజమాని సైతం పే చేయాల్సి ఉంది. ఈ టోటల్ అమౌంట్‌లో కొంత భాగం సేవింగ్స్ కాగా మరికొంత పెన్షన్ కింద నెల నెలా జమ అవుతుంది. ఉద్యోగికి 60 యేళ్లు వచ్చినప్పటి నుంచి వారికి ఈ పింఛను బెనిఫిట్ లభిస్తుంది. కావాలంటే ఈ పింఛను అమౌంట్ మొత్తాన్ని పెంచుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. అధిక పెన్షన్ కోసం యజమానులు తమ ఉద్యోగుల వివరాలను అప్ లోడ్ చేయడానికి గడువును ఇపిఎఫ్ఒ తాజాగా పెంచింది. డిసెంబరు 31 వరకు మరో అవకాశం ఇస్తూ నిర్ణయం తీసుకుంది. ఎంప్లాయర్స్, ఎంప్లాయర్స్ అసోసియేషన్ల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు గడువు పొడిగించినట్లు కార్మిక శాఖ తెలిపింది. సెప్టెంబరు 29 నాటికి అధిక పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న 5.52 లక్షల అప్లికేషన్స్ యజమానుల వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు లేబర్ మినిస్ట్రీ వెల్లడించింది. అందుకే మరో 3 నెలల సమయం ఇచ్చినట్లు చెప్పింది. ఇలా గడువు తేదీని పొడిగించడం ఇప్పటి వరకు మూడోసారి కావడం విశేషం.




## 64% పెరిగిన ఆఫీస్ స్పేస్ లీజింగ్!

**బెంగళూరు, అక్టోబరు 1:** ఈ యేడాది మొదటి తొమ్మిది నెలల కాలంలో దేశంలోని ప్రధాన ఆరు నగరాల్లో ఆఫీస్ స్పేస్ గిరాకీ క్షీణించింది. జనవరి-సెప్టెంబరు మధ్య కాలంలో ఆఫీస్ స్పేస్ డిమాండ్ 3.8 కోట్ల చదరపు అడుగులుగా నమోదైంది. ఇది గతేడాది తొమ్మిది నెలల్లో ఉన్న 3.98 కోట్ల చదరపు అడుగుల కంటే 4.5శాతం తక్కువని రియల్ ఎస్టేట్‌కన్సల్టెన్సీ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. మొత్తం ఆఫీస్‌స్పేస్ విభాగంలో దాదాపు సగం వాటాతో బెంగళూరు, ఢిల్లీ-ఎన్‌సిఆర్ అధిక వాటాను కలిగి ఉన్నాయి. త్రైమాసిక పరంగా జులై-సెప్టెంబరు మధ్య ఆరునగరాల్లో ఆఫీస్ స్పేస్ కార్యకలాపాలు 1.32 కోట్ల చదరపు అడుగులుగా నమోదయ్యాయి. ఇది గతేడాది కంటే 2శాతం ఎక్కువ. టెక్ ఆధారిత దక్షిణాది నగరాలు హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలలో సెప్టెంబరు వరకు 57 శాతం ఆఫీస్ స్పేస్ డిమాండ్ ఉంది. వాటిలో చెన్నై స్థిరంగా ఉన్నప్పటికీ, హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్ లీజింగ్ 64శాతం పుంజుకోవడం విశేషం.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.